ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 198, పేజీలు : 12 వెల : 6.50


హిమాచల్, ఉత్తరాఖండ్‌లో వరదలకు 66 మంది మృతి 5లో

కృష్ణ జన్మభూమిలో కూల్చివేతలపై సుప్రీంకోర్టు ఆంక్షలు

## గుండెపోటు మరణాలకు

# 'స్టెమి'తో చెక్



### ● ఇప్పటికే రూయా ఆస్పత్రిలో అమలు ● వచ్చే జనవరి నాటికి రాష్ట్రమంతా విస్తరణ ● సెప్టెంబర్ 29 నుంచి కర్నూలు, గుంటూరు, విశాఖలో అమలు: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు16, ప్రభాతవార్త ప్రతినిధి:** గుండె పోటు సమస్యలు, మరణాలు పెరుగుతున్న క్రమంలో వాటి నివారణకు సిఎం వైఎస్. జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను చేపట్టింది. ఎస్‌టి ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్(స్టెమి) పేరుతో ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా అమలులోకి తీసుకుని వస్తారు.గ్రామీణ ప్రజలకు గోల్డెన్‌అవర్ (గుండెపోటు లక్షణాలుకన్పించే మొదటి 40 నిమిషాల్లో)లోపు చికిత్సనుఅందిస్తారు. ప్రస్తుతం తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు అమలవున్న స్టెమి వచ్చేఏడాది జనవరి నాటికి రాష్ట్రమంతటి విస్తరిస్తారు. ఈ కార్యక్రమాన్ని విలేజీ క్లినిక్ స్థాయి నుంచి జిజిహెచ్‌లు, బోధనాస్పత్రి స్థాయి అమలు చేసేందుకు అన్ని చర్యలు వేగవంతంగా చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యారోగ్యశాఖ కీలక యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు.

ఎపి సమాచార, పౌరసంబంధాలశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరణ సహా అనేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలో పెరుగుతున్న గుండె జబ్బులు, క్యాన్సర్‌పై ప్రత్యేక దృష్టిని పెట్టి కార్డియాలజీ, కార్డియో వాస్కులర్ సేవలను మరింత విస్తృతం చేయాలని ≫2

## 169 నగరాల్లో
# 10వేల ఇ-బస్సులు

### రూ. 57,613 కోట్లు కేటాయింపు
### రెండు విడతల్లో 'విశ్వకర్మ' సాయం
### 5% వడ్డీకే గ్రామీణ వృత్తులకు రుణాలు
### కేబినెట్ ఆమోదం: కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 16:** దేశవ్యాప్తంగా పదివేలకుపైగా ఇ-బస్‌ల కొనుగోలుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకోసం 57,613 కోట్లరూపాయలు ఖర్చవుతుంది. ఈ మొత్తంలో 20 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. మిగిలిన మొత్తాలు రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలు భరించాల్సి ఉంటుంది. ఇ-బస్‌ల రాకపోకలు పదేళ్లపాటు కొనసాగే విధంగా కేంద్ర కేబినెట్ ఈప్రతిపాదనను ఆమోదించింది. అయితే పిఎం ఇ-బస్‌సేవ కింద ఈపథకం ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతోనడుస్తుంది. ఈపథకం వల్ల 45 వేలనుంచి 55 వేల ప్రత్యక్ష ఉపాధిలభిస్తుంది. పదివేల బస్సులను సిటిబస్ ఆపరేషన్స్‌కోసం నడిపించేందుకు ఈపథకం కింద కొనుగోళ్లు జరుగుతాయి. రెండు విభాగాల్లో ఈస్కీంను అమలు చేస్తారు. మొదట సిటీబస్ సర్వీసులు నడపడం, గ్రీన్ అర్బన్ మొబిలిటీకింద మౌలికవసరులు అభివృద్ధిచేయడం రెండు విభాగాలుగా ఈపథకం అమలవుతుంది. గ్రీన్ మొబిలిటీ కార్యాచరణ కింద బస్‌ల ప్రాధాన్యతలు, మౌలికవసరులు, మల్టి మోడల్ ఇంటర్‌ఛార్జ్ సౌకర్యాలు ఇతర అంశాలన్నీ ఈ స్కీం కిందకు వస్తాయి.

ఈస్కీం కింద రాష్ట్రాలు, నగరాలు అంటే స్థానిక సంస్థలు ఈ బస్సుల నిర్వహణకు బాధ్యత వహిస్తాయి. బస్ ఆపరేటర్లకు కూడా ప్రభుత్వాలనుంచే చెల్లింపులు జరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో మద్దతిచ్చి ఈ బస్ ఆపరేషన్లను ప్రోత్సహిస్తుంది. కేబినెట్ వివరాలను సమాచార మంత్రి అనురాగ్‌ఠాకూర్, కేంద్రఐటిమంత్రి అశ్విని వైష్ణవ్‌లు వివరించారు. మొత్తం 169 ≫2


### ఏడు రైల్వే ప్రాజెక్టులకు రూ. 32,500 కోట్లు 2లో

# రైతును రాజు చేసే బాధ్యత నాదే

### 'రివర్స్'కు బలైపోయిన పోలవరం
### టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు16, ప్రభాతవార్త:** రైతును రాజు చేసే బాధ్యత నాదేనని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం ఏడిద గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా రైతులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. రైతు లేనిదే దేశం లేదన్నారు. రైతు ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సెలవులు తీసుకోడని అన్నారు. రైతు కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ దేశమంతా లాక్‌డౌన్ విధించి ఫ్యాక్టరీలు, ఆఫీసులు, షాపులు అన్నింటిని మూసివేస్తే రైతు మాత్రం పంటలు పండించి దేశంలో ఆహార కొరత లేకుండా చేసినఘనత రైతులదేనన్నారు. గోదావరి జిల్లాలలో జాతీయ రహ ≫2


బుధవారం ఏడిద గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు




### జాబిల్లికి చేరువగా చంద్రయాన్-3
అందరి దృష్టి '23' పైనే! 2లో

### ఎమ్మెల్యే అనంతబాబు కేసు: 2లో
## తీర్పు రిజర్వుచేసిన హైకోర్టు






బుధవారం భువనేశ్వర్‌లో టీచర్ల మహాప్రదర్శనను అడ్డుకుంటున్న పోలీసులు

# గుండెపోటు మరణాలకు 'స్టెమి'తో చెక్

≫ సిఎం జగన్ ఆదేశించారు.ప్రజలు గుండెపోటుకు గురైన పరిస్థితుల్లో తక్షణ సేవలు ఇంటికి సమీపంలోనే అందుబాటులో ఉండాలి.వారికి సత్వరవైద్య సేవలు అందాలి.వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడేందుకు వీలుగా మన ప్రభుత్వ ప్రణాళిక ఉండాలి.రాష్ట్రంలో సంభవిస్తున్న మరణాల్లో 32.4శాతం గుండె సంబంధిత వ్యాధుల కారణంగాన ఉంటున్నాయి. రాష్ట్రంలో వైద్యాధికారుల అంచనాలను అనుసరించి 38లక్షల మందికిపైగా హృద్రోగ బాధితులున్నారు.నాన్ కమ్యూనికబులహ్ డీసీజెస్(ఎన్‌సిడి)లో గుండె జబ్బులదే అగ్రస్థానంగా ఉంది.ఈ క్రమంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో పక్కా ప్రణాళిక ఎన్‌సిడి అమలు చేయాలి.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా బీపీ, షుగర్,ఇతర ఎన్‌సిడి వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై నిరంతర ఫాలోఅప్ ఉంచుతున్నారు. ముఖ్యంగా గుండెజబ్బులు, క్యాన్సర్ వ్యాధులపై దృష్టిపెడతారు.సత్వరమే నాణ్యమైన చికిత్సను అందించడం ద్వారా మరణాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.ఇక రాష్ట్రంలో ఇప్పటికే ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్‌క్షన్ (స్టెమి) తిరుపతి రుయా ఆస్పత్రిలో దీనిని పైలెట్ ప్రాజెక్ట్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో అమలులో పెట్టింది. రెండో దశ పైలెట్ ప్రాజెక్టు వచ్చే నెల 29 నుంచి కర్నూలు,గుంటూరు,విశాఖపట్టణం కేంద్రంగా ప్రాజెక్టును అమలు చేస్తారు. వచ్చే ఏడాది జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తారు.ఈ లోగా 11 పాత బోధనాస్పత్రుల్లో కార్డియాలజీ, కార్డియో వాసుక్యులర్ (సిటివిఎస్) విభాగాలను బలోపేతం చేస్తారు.ఈ విభాగాల్లో పనిచేసేందుకు 94 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.కార్డియాలజీ,క్యాథ్‌ల్యాబ్ సీటీవీఎస్ విభాగాల్లో వీరు పనిచేస్తారు,వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లను సమకూర్చింది.విద్య,వైద్య వ్యవస్థల్లో ప్రజా ప్రయోజిత సంస్కరణలు తీసుకుని రావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్య ఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.చరిత్రలో ఎన్నడులేని రీతిలో రూ.వేలకోట్లు వ్యయం చేసి వైద్యరంగంలో అనుహ్యామార్పులు తీసుకుని వచ్చామన్నారు.

వైద్యఆరోగ్యశాఖ వైద్యులనుంచి అన్ని స్థాయిల ఉద్యోగుల పోస్టులను దాదాపు 53వేల వరకు భర్తీ చేసామన్నారు. నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంతక్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పుడు గుండె జబ్బులకు ప్రాథమిక చికిత్సను అందించనున్నామని సిఎం జగన్ స్పష్టం చేసారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు (పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సలసంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జిఎంపి, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా, డయాలసిస్ రోగులు,హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు.



'ఆడి' అమావాస్య సందర్భంగా బుధవారం రామేశ్వరంలో సముద్రస్నానం చేస్తున్న భక్తులు

# జాబిల్లికి చేరువగా చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న చంద్రయాన్-3 ప్రయోగం పూర్తిగా విజయవంతం కావడానికి కేవలం వారంరోజుల వ్యవధి మాత్రమే ఉంది. ప్రస్తుతం చంద్రుని కక్ష్యలో తిరుగుతున్న చంద్రయాన్-3 చంద్రుడికి అత్యంత సమీపంలోకి చేరింది. బుధవారం ఈ ఉపగ్రహం చంద్రుని చుట్టూ 153 కిలోమీటర్ల దగ్గర దూరం, 163 కిలోమీటర్ల ఎక్కువదూరంలో పరిభ్రమిస్తోంది. ఇది చంద్రునికి అన్ని వైపులా 100 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గురువారం కీలకమైన ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరు కానుంది. అంటే గతంలోలాగా విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్ నుంచి వేరుపడి చంద్రుని వైపు దిగడానికి ఇది అత్యంత కీలకదశ. ల్యాండర్ సాఫ్ట్‌గా చంద్రుని దక్షిణ ధ్రువం వైపు ఈ నెల 23న దిగితే అందులో నుంచి బుల్లి రోవర్ బయటకు వచ్చి 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు చేస్తుంది. ఈ సాఫ్ట్ ల్యాండింగ్‌కు ముందు జరిగే కీలక విన్యాసాలను ఇస్రో శాస్త్రవేత్తలు సహజంగానే బెంగళూరుకు సమీపంలోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి వరుసగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు చంద్రయాన్ వేగాన్ని తగ్గిస్తూ, అవసరమైనప్పుడు ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ వివిధ విన్యాసాల తర్వాత చంద్రుడికి దగ్గరగా చేర్చారు. జులై 14న మన దేశం నుంచి శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎం3 ఎం4 బాహుబలి రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశించిన చంద్రయాన్-3 నెలరోజులకు పైగా లక్షల కిలోమీటర్లు ప్రయాణించి చంద్రుని వద్దకు చేరుకుంది. దీనితో దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాలలో ఉన్న శాస్త్రవేత్తలు, ప్రత్యేకించి శ్రీహరికోట శాస్త్రజ్ఞులు కూడా బుధవారం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చంద్రయాన్-3 పరిశోధన భారత శాస్త్రవేత్తల నిర్విరామ కృషికి నిదర్శనంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబు కేసు:
# తీర్పు రిజర్వుచేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనమండలి సభ్యుడు అనంతబాబు కేసులో ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. కేసును సిబిఐకి అప్పగించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఈ కేసులో హైకోర్టులో ఇరువర్గాల వాదనలు జరిగాయి. ఎమ్మెల్సీ అనంతబాబు తరపున ప్రభుత్వ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వ తరపు న్యాయవాదికి పలు ప్రశ్నలను ఏపీ హైకోర్టు సంధించింది. ఈ కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు భార్యను ఎందుకు నిందితురాలిగా చేర్చలేదని ప్రశ్నించింది. సిసి పుటేజీలో ఉన్న వారిని ఎందుకు కేసులో చేర్చలేదు. కేవలం అనంతబాబును మాత్రమే చేర్చడం ఏంటని ప్రశ్నించింది. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయలేదంటూ పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు. కేసును నీరుగార్చే విధంగా పోలీసులు వ్యవహరించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ అనంతబాబు తరపున సీనియర్ న్యాయవాది రఘు వాదనలు వినిపించేందుకు ప్రయత్నించారు. అయితే ఆయన వాదనలు వినేందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. ఇప్పటికే ఈ కేసు వివరాలను ప్రభుత్వం సీల్డ్ కవర్‌లో న్యాయస్థానానికి ప్రభుత్వం సమర్పించింది.

ఈ పరిణామాల నడుమ అనంతబాబు కేసులో హైకోర్టుతీర్పును రిజర్వు చేసింది. అనంత్ బాబు తన కారు డ్రైవరును దారుణంగా హత్య చేసి,ఆ తరువాత తానే తిరిగి ఆ శవాన్ని స్వయంగా కారులో తీసుకుని వచ్చి అతని ఇంటి వద్ద వదిలేసినట్లు అభియోగం. ఈ ఆరోపణపై హతుని కుటుంబసభ్యులపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.అయితే పోలీసులు కేసు నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, సిబిఐతో దర్యాప్తు చేయించాలని అనంత్‌బాబుపై నేరాభియోగదారులు హైకోర్టును ఆశ్రయించారు.

# 'తిరుమల కాలినడకదారిలో ఇరువైపులా కంచె ఏర్పాటుచేయాలి'

**తిరుపతి,ఆగస్టు16 ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందా గోవింద అంటూ కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులపై గత కొంతకాలంగా చిరుతపులులు దాడులు చేయడం,మరణాలు సంభవించడం చాలా ఆవేదన కలిగించే విషయమని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం తెలిపారు. కాలినడక మార్గాల్లో మొన్న బాలుడిపైన నిన్న బాలికపైన చిరుతలు విరుచుకుపడుతున్నాయని వీటిభారినుంచి బయటపడాలంటే టిటిడి తక్షణమే కాలినడక మార్గంలోబలమైన కంచే ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశాడు. ఇటీవల టిటిడి చైర్మన్‌గా రెండవసారి నియమితులైన భూమన కరుణాకర్ రెడ్డి కాలిబాటన వెళ్లే భక్తులకు క్రూరమృగాలనుంచి రక్షణకు కర్రలు ఇచ్చి పంపుతామని చెప్పడం ఆచరణకు సాధ్యంకానీ అంశమని పేర్కొన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా టిటిడి తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. నడకమార్గంలో ఆహారవ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి శుభ్రంచేసేవిధంగా అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలిపిరి నుంచి మోకాళ్లపర్వతం వరకు భక్తులకు రక్షణకవచంగా ఇనుపకంచెను ఏర్పాటు చేయడం పెద్ద సమస్యకాదని చెప్పారు.టిటిడి ఆత్మవిమర్శచేసుకుని శ్రీవారి దర్శనానికి వచ్చే పేదభక్తుల ప్రాణాల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దపులుల సంతతి పెరగడానికి శ్రీశైలం నుంచి శేషాచలం అటవీ ప్రాంతం వరకు పెద్ద పులుల కారిడార్ ఏర్పాటు చేయాలనుకుంటున్న రాష్ట్రప్రభుత్వ అటవీశాఖ నిర్ణయాన్ని పున:సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శేషాచలం అటవీ ప్రాంతంలోకి పెద్దపులులు కూడా ప్రవేశిస్తే పరిస్థితి మరింత ప్రమాదంగా మారే అవకాశాలు అధికంగా ఉన్నాయని, దీనిపై సంపూర్ణ అధ్యయనంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు.

# లింగమార్పిడి శస్త్రచికిత్సకోసం మహిళా కానిస్టేబుల్‌కు అనుమతి

**భోపాల్, ఆగస్టు 16:** మధ్యప్రదేశ్‌లో పోలీస్ శాఖలోపనిచేస్తున్న ఒక మహిళా కానిస్టేబుల్ దీపికా కొఠారి లింగమార్పిడి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. రత్లాం జిల్లాలో ఆమె మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. ఆమెచేసిన దరఖాస్తుకు స్పందించిన హోంశాఖ పరిశీలనచేసి అనుమతించింది. కొఠారికి లింగ గుర్తింపు డిజార్డర్ ఉందని అందువల్లనే లింగమార్పిడి చేసుకుంటానని గత ఏడాది దరఖాస్తుచేసినట్లు హోంశాఖ తెలిపింది. వైద్యఆరోగ్యశాఖ నివేదికలను పరిశీలించిన తర్వాత అమెకు అనుమతించింది. అయితే అప్పటికే కొఠారి సర్జరీచేయించుకున్నట్లు తేలింది. డా.రాజీవ్‌శర్మ ఈ శస్త్రచికిత్సను నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు లింగమార్పిడి చేసుకునేందుకు నిర్దిష్టమైన నియమనిబంధనలేవీ లేవని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లోపేర్కొంది. ఈ ఉత్తర్వుల తర్వాత కొఠారి మహిళా ఉద్యోగులకుఇచ్చే సదుపాయాలన్నీ వదులుకోవాల్సి ఉంటుంది. అయినా కూడా కొఠారి తన న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపింది. 2021లో ఆర్తి యాదవ్ అనే మహిళా కానిస్టేబుల్‌కు కూడా ఇదేవిధమైన అనుమతులు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:16/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 784639
2nd Prize Rs.7000/- 45338
3rd Prize Rs.3500/-
06852 07577 53093 63385 64590
65156 68002 95632 96642 98946
4th Prize Rs.200/-
0264 1703 4516 4716 6473 6610 6793
7167 8247 9773
5th Prize Rs.100/-
4085 4790 5213 5960 7342 7393 7636
8976 9260 9325
6th Prize Rs.50/-
0056 1689 3477 4655 5861 7461 8826
0231 1717 3559 4671 5930 7511 8869
0260 1794 3598 4682 6360 7530 9330
0352 2049 3617 4692 6365 7536 9367
0426 2069 3621 4843 6676 7537 9425
0433 2130 3668 4853 6693 7564 9720
0607 2757 3813 4860 6696 7585 9777
0627 2823 3903 4979 6752 7779 9778
0726 2847 3961 5167 7074 7859 9796
0923 2985 4277 5249 7154 7942 9884
1051 3068 4319 5281 7174 7968
1156 3080 4374 5343 7208 8165
1188 3230 4556 5518 7314 8374
1312 3265 4584 5584 7406 8396
1464 3318 4623 5604 7429 8629

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 247696
2nd Prize Rs.7000/- 67153
3rd Prize Rs.3500/-
19581 21086 31579 55602 55824
68418 76717 78784 79285 81065
4th Prize Rs.200/-
0006 2153 5031 5279 8378 9022 9117
9333 9635 9723
5th Prize Rs.100/-
0431 0724 1078 2790 4232 4557 5355
7421 8510 9971
6th Prize Rs.50/-
0177 2535 4508 5321 6236 7782 9189
0305 2590 4540 5374 6272 8169 9296
0307 2638 4544 5492 6288 8227 9353
0560 2685 4587 5538 6420 8350 9369
0730 3078 4637 5541 6478 8396 9384
0739 3442 4713 5554 6663 8457 9547
0768 3468 4958 5656 6747 8568 9621
0893 3514 4987 5716 7002 8569 9677
1011 3657 4992 5764 7016 8666 9869
1422 4007 5044 5872 7039 8686 9965
1503 4122 5088 5884 7136 8782
1929 4127 5114 5932 7312 8786
2351 4245 5147 6049 7447 8973
2445 4317 5171 6103 7668 9017
2508 4377 5293 6203 7753 9126

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:16/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 697921
2nd Prize Rs.7000/- 03640
3rd Prize Rs.3500/-
17748 36361 39360 40546 52427
55673 61188 68028 85945 88313
4th Prize Rs.200/-
0617 0908 1897 3129 3373 6490 9193
9311 9346 9809
5th Prize Rs.100/-
0912 1260 2922 3454 4006 4093 4632
5031 5919 9101
6th Prize Rs.50/-
0086 1999 3889 5302 6247 7623 9001
0259 2062 3993 5303 6320 7915 9013
0311 2106 3999 5339 6333 8089 9359
0437 2233 4103 5393 6392 8235 9381
0496 2323 4151 5652 6497 8278 9391
0524 2492 4276 5711 6611 8321 9702
0841 2585 4467 5812 6905 8357 9750
0936 2624 4486 5822 6964 8454 9767
0975 2670 4532 5892 7172 8520 9801
1047 2958 4829 5931 7191 8626 9983
1286 3427 4907 5951 7199 8736
1409 3540 5059 5962 7323 8747
1500 3590 5127 6025 7384 8775
1509 3744 5169 6100 7548 8833
1886 3873 5273 6212 7613 8898

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 479158
2nd Prize Rs.7000/- 99570
3rd Prize Rs.3500/-
01523 07490 09206 24946 24964
41767 53255 77679 83861 83970
4th Prize Rs.200/-
0008 0175 0608 0880 1625 1958 2962
3638 5544 7050
5th Prize Rs.100/-
1375 3997 4330 4958 4997 5217 7495
7870 8770 9473
6th Prize Rs.50/-
0013 1097 2175 3299 4984 6385 8543
0055 1278 2229 3521 5017 6537 8579
0061 1413 2385 3534 5051 6542 8855
0355 1440 2487 3598 5060 7004 8893
0371 1530 2525 3702 5281 7020 9087
0434 1544 2581 3775 5363 7194 9211
0453 1553 2601 3782 5442 7307 9407
0532 1687 2610 3848 5501 7854 9468
0645 1784 2672 3867 5658 7866 9586
0674 1799 2751 3884 5845 8051 9673
0738 1910 2927 4040 5895 8359
0817 1989 2967 4162 5917 8365
0857 2010 3039 4165 6089 8401
0972 2047 3067 4205 6115 8445
1023 2161 3149 4649 6216 8476

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:16/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 165872
2nd Prize Rs.7000/- 39942
3rd Prize Rs.3500/-
02950 13825 22294 43959 48126
66877 78404 84120 84908 88111
4th Prize Rs.200/-
0034 0722 0766 1072 3638 3737 6187
6310 8581 8610
5th Prize Rs.100/-
0379 1222 2059 3197 4366 5904 6744
7417 7705 9077
6th Prize Rs.50/-
0014 1429 3116 4799 5855 7073 9113
0109 1449 3351 4978 5902 7143 9306
0137 1606 3424 5030 5968 7190 9316
0148 1714 3560 5094 5971 7255 9320
0339 1890 3636 5203 6070 7277 9389
0534 1956 3663 5219 6162 7362 9510
0539 1966 3808 5232 6226 7363 9530
0559 1986 4028 5236 6230 7376 9631
0624 2058 4044 5316 6477 7779 9639
0644 2210 4108 5376 6560 7955 9804
0649 2344 4178 5499 6792 8692
0760 2355 4295 5521 6849 8849
0940 2384 4428 5566 6914 8879
0948 2719 4512 5568 6996 8951
1316 3051 4607 5785 7053 9039

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 824742
2nd Prize Rs.7000/- 97606
3rd Prize Rs.3500/-
02757 18381 35080 43573 53559
53659 62086 78876 79858 98356
4th Prize Rs.200/-
0142 1599 1846 3738 5223 5438 7712
8210 8439 9553
5th Prize Rs.100/-
0766 2529 3428 3962 4683 5000 5049
6185 7072 8498
6th Prize Rs.50/-
0033 1648 2698 3850 5178 7165 8914
0255 1996 2708 4115 5267 7321 8944
0388 2021 2746 4136 5328 7451 9034
0433 2088 2838 4310 5357 7705 9036
0437 2142 2849 4349 5577 7908 9080
0476 2219 2865 4361 5739 7976 9361
0524 2304 2919 4382 5868 7981 9461
0855 2311 2920 4399 5945 8005 9810
0862 2321 3156 4532 6099 8194 9923
0982 2329 3274 4717 6386 8299 9956
1219 2561 3461 4888 6665 8494
1240 2631 3467 5005 6992 8637
1374 2637 3517 5022 7069 8719
1378 2676 3525 5113 7091 8723
1379 2696 3848 5119 7112 8820

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:16/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 344425
2nd Prize Rs.7000/- 74002
3rd Prize Rs.3500/-
26408 34710 34796 44689 46711
56892 60283 62629 67459 75437
4th Prize Rs.200/-
0032 0647 1167 1822 2130 4288 7646
8039 9479 9635
5th Prize Rs.100/-
0099 0469 1471 2294 3708 4245 4454
6311 9739 9937
6th Prize Rs.50/-
0030 1649 2541 3518 5597 6764 9191
0050 1711 2598 3723 5659 7284 9297
0074 1745 2628 3888 5721 7356 9308
0307 1781 2685 3918 5869 7537 9341
0316 1789 2699 4011 5913 7607 9565
0659 1862 2800 4113 6074 7822 9583
0788 1901 2926 4160 6106 7827 9589
0939 1988 2982 4249 6121 7831 9628
1028 2023 3021 4326 6154 7935 9829
1260 2118 3044 4525 6204 8133 9924
1309 2164 3119 4805 6236 8356
1350 2279 3218 5089 6307 8695
1363 2375 3294 5170 6313 8700
1534 2429 3346 5288 6460 8754
1592 2501 3455 5389 6707 8941

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 965471
2nd Prize Rs.7000/- 07251
3rd Prize Rs.3500/-
01595 30171 32413 53797 58074
58842 61737 78326 84090 98616
4th Prize Rs.200/-
0396 1713 2753 3529 3862 6391 6587
6768 8260 8537
5th Prize Rs.100/-
0398 0800 1116 2512 3020 3299 3609
4189 6169 8214
6th Prize Rs.50/-
0000 1647 2949 4017 6575 8313 9104
0143 1651 3023 4183 6724 8321 9336
0304 1875 3029 4249 6839 8387 9355
0507 1937 3058 4414 6931 8404 9561
0589 1950 3313 4427 7278 8411 9619
0633 1975 3398 4524 7318 8595 9649
0711 2017 3471 4556 7508 8598 9664
0751 2086 3514 4683 7527 8760 9731
0864 2339 3571 4800 7920 8790 9789
0942 2555 3667 5015 8025 8816 9897
1303 2653 3838 5026 8072 8923
1326 2693 3876 5030 8130 9005
1343 2737 3960 5785 8151 9020
1409 2798 4004 6129 8273 9025
1607 2919 4010 6358 8281 9038

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:16/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 184938
2nd Prize Rs.7000/- 62211
3rd Prize Rs.3500/-
08240 24771 25064 39319 44821
61364 73669 73839 73891 83042
4th Prize Rs.200/-
1590 3171 3750 4315 6523 7610 7868
8487 8562 9728
5th Prize Rs.100/-
0065 1525 3797 3915 4222 5062 5656
7056 8119 8184
6th Prize Rs.50/-
0031 1476 2541 4430 5879 7378 8773
0086 1478 2710 4739 5923 7393 8868
0118 1535 2766 5068 6247 7543 9177
0156 1627 2846 5141 6281 7545 9493
0230 1651 2953 5224 6441 7643 9646
0521 1659 3114 5244 6511 7662 9762
0683 1817 3163 5317 6605 7822 9888
0799 2046 3348 5424 6830 7832 9911
0849 2052 3495 5468 6841 7836 9975
0953 2210 3504 5499 6924 7871 9999
1087 2239 3557 5738 6967 7876
1126 2343 3566 5814 6975 8057
1143 2396 3724 5823 7134 8336
1199 2453 3935 5828 7201 8375
1260 2532 4263 5861 7243 8542

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 772838
2nd Prize Rs.7000/- 46902
3rd Prize Rs.3500/-
14820 19643 19769 63265 66216
68470 75843 80541 95701 97905
4th Prize Rs.200/-
1729 1990 2794 2800 2842 2932 4043
5880 9474 9999
5th Prize Rs.100/-
0967 1955 3645 5536 6667 6852 7099
7266 7591 8861
6th Prize Rs.50/-
0137 2100 3779 5156 6042 7780 9119
0150 2126 3890 5158 6339 7814 9243
0440 2190 4076 5287 6694 7904 9254
0614 2304 4166 5296 6760 7975 9334
0628 2351 4216 5413 6873 7978 9648
0669 2421 4278 5541 6918 8131 9686
0844 2739 4314 5560 7083 8196 9843
0925 2764 4386 5710 7243 8249 9879
1170 2905 4425 5745 7457 8354 9880
1279 3028 4539 5849 7503 8369 9921
1413 3168 4542 5905 7515 8374
1567 3221 4558 5907 7521 8536
1783 3347 4778 5995 7564 8582
2047 3379 4832 6003 7626 8654
2084 3706 5067 6018 7701 8817

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:16/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 258569
2nd Prize Rs.7000/- 93103
3rd Prize Rs.3500/-
14648 25503 36703 47518 58226
69232 71102 71818 82316 93503
4th Prize Rs.200/-
1329 2063 2257 3395 3504 5498 5830
6704 7858 8818
5th Prize Rs.100/-
1148 4714 4741 5190 7883 8212 8483
8675 8975 9814
6th Prize Rs.50/-
0055 1266 3022 4826 5929 7730 9161
0068 1486 3112 4893 6075 7856 9234
0279 1639 3306 4913 6300 7958 9283
0323 1671 3380 4921 6462 8117 9284
0368 1712 3434 5083 6496 8128 9446
0379 1986 3462 5118 6638 8178 9471
0571 2031 3468 5125 6787 8298 9515
0720 2079 3656 5291 7021 8333 9616
0746 2250 3720 5306 7289 8381 9653
0797 2338 3766 5336 7425 8422 9966
0869 2355 4026 5387 7487 8610
1013 2490 4095 5409 7558 8798
1098 2530 4210 5418 7589 8870
1158 2777 4551 5595 7673 9018
1256 2919 4695 5682 7675 9020

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 513190
2nd Prize Rs.7000/- 68706
3rd Prize Rs.3500/-
13644 24520 35172 46278 57303
68223 79314 81313 81722 92667
4th Prize Rs.200/-
0519 0871 2235 3311 4073 6345 7479
7800 8509 9238
5th Prize Rs.100/-
1635 2270 3323 4645 4974 5100 5438
7741 9525 9715
6th Prize Rs.50/-
0158 1815 3307 5153 6709 8224 8921
0645 1823 3381 5187 6850 8268 8961
0736 1944 3495 5255 6991 8361 8979
0949 1995 3525 5406 7210 8367 9355
0952 2132 3587 5608 7218 8414 9387
1025 2190 3652 5638 7254 8500 9626
1149 2362 3832 5783 7307 8588 9656
1165 2382 4058 5900 7368 8621 9759
1411 2728 4172 6045 7374 8660 9760
1463 2735 4378 6179 7575 8696 9989
1568 2751 4409 6201 7577 8723
1576 2753 4537 6442 7621 8751
1640 3187 4777 6497 7689 8840
1676 3226 4849 6553 7788 8865
1713 3266 4862 6556 8116 8904

## ఏడు రైల్వే ప్రాజెక్టులకు
# రూ. 32,500 కోట్లు
## కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 32,500 కోట్ల రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో రైల్వేశాఖలోని ఏడు కీలక ప్రాజెక్టులకు అనుమతినిచ్చింది. నూరుశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఈప్రాజెక్టులు అమలవుతాయి. రైళ్ల రాకపోకల రద్దీని క్రమబద్ధీకరించి మల్టీ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదనలున్నాయి. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లోని 35 జిల్లాలపరిధిలో ఈ కొత్తప్రాజెక్టులుంటాయి. ఉత్తరప్రదేశ్ బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలపరిదిలో మొత్తం 2339 కిలో మీటర్లమేర ఈప్రాజెక్టులు అమలవుతాయి. ఈ ప్రాజెక్టులవల్ల 7.06 కోట్ల పనిదినాలు కార్మికులకు కల్పించవచ్చని కేబినెట్ తెలిపింది. గోరఖ్‌పూర్ కంటోన్మెంట్ వాల్మీకినగర్ ట్రాక్ డబ్లింగ్, సోన్‌నగర్; అండల్ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టు, నెర్గుండి బారంగ్ ఖుర్దారోడ్ విజయనగరం, ముధ్కేడ్, మేడ్చల్, మహబూబ్‌నగర్ ధోన్ డబ్లింగ్‌పనులు, గుంటూరు బీబీనగర్ డబ్లింగ్, చోపాన్ చునార్ డబ్లింగ్, సమాఖియాలి, గాంధీ ధామ్ వద్ద లైన్ల ట్రిప్లింగ్ వంటి వాటికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టువల్ల ఆహార ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, సిమెంట్; ప్లైయాష్, ఇనుము, శుద్ధిచేసిన ఉక్కు, క్లింకర్లు, ముడిచమురు, లైమ్ స్టోన్, వంటనూనెలు వంటి వాటి రవాణా సులభతరం అవుతుంది. ఈప్రాజెక్టులు పూర్తి అయితే సాలీనా 200 మెట్రిక్ టన్నులు రవాణాచేసేందుకు కూడా అదనంగా వెసులుబాటు కల్పించినట్లవుతుందని రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు. మల్టీ మోడల్‌కనెక్టివిటీని ఏర్పాటుచేసేందుకు ఈప్రాజెక్టులుదోహదంచేస్తాయని కేంద్రమంత్రి వివరించారు.

# 10వేల ఇ-బస్సులు

≫ నగరాల్లో ఇందుకు సంబంధించిన మౌలిక వనరులు కూడా అప్‌గ్రేడ్‌చేసారు. 181 నగరాల్లో గ్రీన్ అర్బన్ మొబిలిటీ కార్యాచరణను అమలుకు తస్తామని కేంద్ర మంత్రి ఠాకూర్ తెలిపారు. పంద్రాగస్టురోజున ప్రధానిమోడీ ప్రకటించినట్లు పిఎం విశ్వకర్మ స్కీం కింద 13వేల కోట్లు కేటాయింపును కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఐదేళ్లపాటు అంటే 2028వరకూ ఈస్కీం అమలవుతుంది. మొత్తం 18 సాంప్రదాయక వృత్తులకు సంబంధించి మొదటి విడతలో సాయం అందిస్తారు. ఈ పథకం వల్ల మొత్తం 30 లక్షలమంది చేతివృత్తుల కుటుంబాలు సాంప్రదాయ వృత్తుల కుటుంబాలకు సెక్యూరిటీలేని రుణాలను వడ్డీ రాయితీతో అందిస్తారని కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. గ్రామీణప్రాంత చేతివృత్తుల కార్మికులకు ఈపథకంసర్టిఫికేట్‌ద్వారా గుర్తింపు లభిస్తుంది. ఐడి కార్డులు, రుణపరపతి లక్షరూపాయలవరకూ మొదటి విడత లభిస్తుంది. రెండోవిడత రెండు లక్షలు ఐదుశాతం వడ్డీకి అందుతుంది. ఈ స్కీంనుంచి వృత్తినైపుణ్యంపై తర్ఫీదునివ్వడం, టూల్‌కిట్‌ప్రోత్సాహకం, డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్ మద్దతు వంటివి ఉంటాయి. పిఎం విశ్వకర్మ కింద మొదటి విడత ఈ పథకం పరిధిలోనికి వచ్చేవారిలో వడ్రంగిపనివారు, పడవ తయారీ కార్మికులు, కమ్మరి, తాళాలు తయారీ కార్మికులు, స్వర్ణకారులు, కుమ్మరివృత్తివారు, శిల్పులు, తాపీ మేస్త్రీలు, చెప్పులు కుట్టేవారు అందరూ ఈపథకం పరిధిలోనికవస్తారని కేంద్ర మంత్రి వివరించారు. పిఎం ఇబస్ సేవా వల్ల ఇ-మొబి లిటీపెరుగుతుందని కేంద్రం విశ్వసిస్తోంది.

# రైతును రాజు చేసే బాధ్యత నాదే

≫ దారి వెంబడి కాటన్ దొర విగ్రహాలు ఉన్నాయంటే నాడు వృథాగా పోతున్న నీటి వనరులను ధవళేశ్వరం బ్యారేజీ నిర్మించి బీడు భూములను పంట భూములుగా మార్చిన ఘనత కాటన్ దొరదేనన్నారు. అదేవిధంగా నాడు పోలవరం ప్రాజెక్టును నిర్మించి ఉంటే తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచేయన్నారు. నేడు సైకో ముఖ్యమంత్రి జగన్ పాలనలో రివర్స్ టెండరింగ్ రివర్స్ గేర్ పాలనతో పోలవరం బలైపోయిందని దుయ్యబట్టారు. కాలువలలో పూడికలు తీయడం లేదని విమర్శించారు. తన పాలనలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకువచ్చి మూడంచెల విధానంతో రైతులకు అప్పగించి చివరి ఎకరాకు సాగునీరు అందించే విధంగా బాధ్యతలు రైతులకే ఇచ్చామన్నారు. ఈ జగన్ అసమర్థ, దద్దమ్మ పాలనతో రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించకపోవడం వల్ల వృథాగా నీరు సముద్రంలోకి కలిసి పోతుందని, పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయకుండా పోయిందని, చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాల మెయింటెనెన్స్ డబ్బులు ఇవ్వకపోవడంతో వాటిని ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. ఐదేళ్ల పాలనలో ఏ రైతన్న ఆనందంగా ఉన్నారా అంటూ ప్రశ్నించారు.పండించిన ధాన్యానికి సరైన ధర ఇవ్వకుండా తీసుకున్న ధాన్యానికి కూడా డబ్బులు చెల్లించటం లేదంటూ విమర్శించారు. ఆర్బీకే కేంద్రాలు రైతులు పాలిట శాపంగా మారాయన్నారు. దేశానికే అన్నపూర్ణగా ఉభయ గోదావరి జిల్లాలు పేరొందాయన్నారు. మీరు ఓటు వేస్తేనే ఐదేళ్లు పాలన చేస్తాం.. ఆలోచించి ఓటు వేయండి.. పట్టం.. కట్టండి పనిచేసి చూపిస్తా.. భవిష్యత్తుకు నేనే గ్యారంటీ అంటూ చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

**17-8-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
పాడ్యమి మ.03-23; మఖ రా.07-07
శే.వర్జ్యం ఉ.07-34
వర్జ్యం తె.03-57 ల 05-43
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారం లభిస్తుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. వాహన యోగం.

**మిథునం:** అనారోగ్య సమస్యలుంటాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఇతరులకు యథాతథం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** పనుల్లో ఆటంకాలుంటాయి. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**వృశ్చికం:** చిరకాల కోరిక తీరుతుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**ధనుస్సు:** కుటుంబంలో మనస్పర్థలు. వాహన యోగం. శుభ వార్తలు వింటారు.

**మకరం:** ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**మీనం:** కుటుంబంలో కలతలు. వృథా ఖర్చులు చేస్తారు. పనివత్తిడి ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జగనన్నకు దేవుని ఆశీస్సులు మెండు

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

## హిందూత్వాన్ని వదలి 'మతాన్ని పట్టుకొని' రాజకీయం: దేవాదాయశాఖ మంత్రి కొట్టు



శ్రీకాళహస్తిలో ప్రచారానికి ఏర్పాటుచేసిన రథం మాసోత్సవం సభలో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** జగనన్నకు దేవుని ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ఒక్క జగనన్నతోనే సాధ్యమని, కొన్ని రాజకీయ పార్టీలు హిందూత్వాన్ని వదలి మతాన్ని పట్టుకొని రాజకీయ లబ్ది కోసం ప్రయత్నించటం శోచనీయమని దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మప్రచార మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పరిపాలనా భవనం ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఎవ్వరూ ఊహించని రీతిలో నవరత్నాలతో అభివృద్ధి సాధిస్తుంటే ప్రతిపక్షాలు పని గట్టుకొని విమర్శలు ఆరోపణలతో ప్రజల దృష్టిని మరల్చుటకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వారి ఆరోపణలకు తెర పడే రోజులు దగ్గరున్నాయన్నారు. తాను దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డితో పని చేసానని కానీ జగనన్నలా జవాబుదారితనంతో పనిచేసే నాయకుని చూడలేదన్నారు. నాడు పాదయాత్ర చేసినపుడు ఆయన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తూ ప్రజారంజకంగా పరిపాలనా చేస్తూ రాష్ట్రాభివృద్ధిని సాధిస్తున్నారన్నారు.

**సనాతన ధర్మాన్ని కాపాడటమే లక్ష్యంగా:**
ఆంధ్రప్రదేశ్‌లో సనాతన హిందూ ధర్మాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుంటే కొన్ని రాజకీయ పక్షాలు ధర్మాన్ని గాలికి వదలిపెట్టి హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ది పొందుటకు ప్రయత్నించటం శోచనీయం అన్నారు. అయితే ప్రజలు అమాయకులు కాదన్నారు. మతం ముసుగులో నేడు గిరిజన తండాల్లో కూడా మత మార్పిడులు చోటు చేసుకుంటున్నాయని మంత్రి సత్యనారాయణ వివరిస్తూ ఈ ప్రమాదం నుంచా కాపాడటానికి ధర్మాన్ని కాపాడటానికి జగనన్న ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందుకే ఆలయాల తరఫున ప్రతి నెల ఒక్కొక్క దేవాలయానికి సంబంధించిన సమాచారంలో ప్రచార రథాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయం నుంచి ప్రచార రథాలను రాష్ట్ర నలుమూలలకు పంపుతున్నాయని ఈ నేపథ్యంలో 'శ్రీకాళహస్తీశ్వరుని ఆలయం' నుంచి శ్రీకారం చుట్టామన్నారు. దీని ద్వారా భావి తరాలకు మన హిందూత్వం ప్రాధాన్యతను గుర్తించుటకు చైతన్యం కల్గిస్తున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ వివరించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో 750 మంది రుత్వికులను ఏర్పాటు చేసి విజయవాడలో యాగాలు నిర్వహించామన్నారు. ఇలా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పట్టుదలగా కృషి చేస్తున్నారని మంత్రి వివరించారు.

**రాబోవు రోజుల్లో తిరుమల కన్నా భక్తులు పెరుగుతారు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాబోవు రోజుల్లో తిరుమలేశుని కన్నా రద్దీ పెరుగుతుందని కాబట్టి ఇందుకు అనుగుణంగా అభివృద్ధి చేపట్టామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. కనీసం 50వేల మంది రోజూ వస్తారని ఇందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాల్సి అవసరం ఉందన్నారు. ధర్మప్రచారానికి శ్రీకాళహస్తీశ్వరాలయానికి మరో ప్రచార రథాన్నిమంజూరు చేయాలని ఎంఎల్‌ఏ మంత్రి కొట్టు సత్యనారాయణ దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గుడిమల్లాం, బొక్కసంపాళెం, తొండమనాడు, వేయిలింగాల కోనలను పర్యాటక కేంద్రాలుగా ఉచిత బస్సులను కల్పించుటకు అనుమతించాలని ఎంఎల్‌ఏ కోరారు. ఇప్పటికే స్వర్ణముఖి ఆధునీకరణను రూ. 7కోట్లు వెచ్చించామని మిగిలిన పనులకు ప్రభుత్వం ప్రత్యేక నిధి మంజూరు చేయాలని కోరారు.

**33 సంవత్సరాల్లో చేపట్టని రీతిలో అభిషేకాలు జరిపాం:**
శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దీర్ఘకాలం పరిపాలించిన పాలకులు చేపట్టని విధంగా తాము అధికారం చేపట్టిన తరువాత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారంతో 9 దేవాలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకాలు జరిపించామన్నారు. మరో ఆరు దేవాలయాల కుంభాభిషేకానికి సిద్ధం చేసామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. అయితే తాము ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా కొన్ని సమస్యలు మీకు బహిరంగ సభలో చెప్పలేనని చైర్మెన్ మంత్రి దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృతి చెందిన నాగేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రికి విన్నవించారు.

**నభూతో అన్నట్లు స్వాగత ఏర్పాట్లు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాక సందర్భంగా గతంలో ఏ మంత్రికి ముఖ్యమంత్రికి లభించని స్వాగతంను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసారు. సుమారు కిలో మీటర్ దూరంలో వేల బ్యానర్లు రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేసారు. గతంలో ఎవ్వరికి లభించని స్వాగతం కొట్టు సత్యనారాయణకు ఏర్పాటు చేసారు. అయితే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్థానికులు కానీ, భక్తులు కాని లేదు.
కేవలం కళాకారులతోనే సభ జరగటం గమనించదగ్గ విషయం. మంత్రి రాక సందర్భంగా ఎప్పుడూ రద్దీగా ఉండే నాల్గవ గేటు గుండా ప్రవేశాలు నిషేధించారు. ఇక్కడున్న సుమారు వంద దుకాణాలను మూయించారు. దాంతో ఇంత హంగామా చేసి ఏం ప్రయోజనం అనే చర్చ చోటు చేసుకుంది. సభలో తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి, దేవా దాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్ బాబు, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ కెవి సాగర్‌బాబు, ఆర్‌డిఓ కెయస్ రామారావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ముఖ్యమంత్రి జగన్‌ను సన్మానిస్తున్న స్వామినారాయణ్ ట్రస్టు సభ్యులు

## స్వామినారాయణ్ ట్రస్టు సభ్యులు సిఎం జగన్‌తో భేటీ

**విజయవాడ, ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రతినిధులు బుధవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన కార్యాలయంలో స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు సుఖ్‌వల్లభ్ స్వామి, ధర్మసాగర్ స్వామి, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు కలుసుకుని తిరుపతిలో వచ్చే నెలలో నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ శంకుస్థాపనకు ఆహ్వానించారు. స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ ఏపిలో విశాఖపట్టణం, పులివెందుల, తిరుపతిల్లో అంతర్జాతీయ స్థాయిలో సంప్రదాయక విధానంలో పాఠశాలల ఏర్పాటుకు సిద్ధమైంది. వీటి గురించి ట్రస్టు సభ్యులు సిఎం జగన్‌తో కొద్ది సేపు మాట్లాడారు. తిరుపతి పాఠశాల శంకుస్థాపనకు తప్పని సరిగా రావాలని కోరారు.
సిఎం జగన్‌ను కలిసిన అనంతరం గురుకుల్ ట్రస్ట్ సభ్యులు సుఖ్‌వల్లభ్ స్వామి, ధర్మసాగర్ స్వామి మీడియితో మాట్లాడుతూ తమ గురుకుల్ గ్రూప్‌కి ఎపి, తెలం గాణ, మహారాష్ట్ర, గుజరాత్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, న్యూఢిల్లీ, యూఎస్‌ఎ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా లలో 53కుపైగా విద్యా సంస్థలు, 40 వేలమందికి పైగా విద్యార్థులు ఈ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తమ పాఠశాలల్లో ఆధునీక విద్యతో పాటు, విలువలతో కూడిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి బోధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## సిపిఎస్ ఉద్యోగులకు 50 శాతం పెన్షన్

**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ (కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త ఉందని తెలిపింది. ప్రభుత్వం అమలు చేసే గ్యారంటీ పెన్షన్ స్కీం(జీపీఎస్)లో మరిన్ని ప్రయోజనాలు కలగనున్నాయి. రిటైర్‌మెంట్ నాటి బేసిక్ పేలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగి వార్షిక చెల్లింపుల్లో లోటు ఉంటే ప్రభుత్వమే భర్తీ చేయాలని నిర్ణయించింది. జిపిఎస్ ఉద్యోగులు జీవిత భాగస్వామికి 60 శాతం పెన్షన్, యాన్యుటిలో లోటు ఉంటే ప్రభుత్వమే భర్తీ చేయాలని నిర్ణయిం చింది. ద్రవ్యోల్బణం, అప్పటి ధరల ఆధారంగా బేసిక్ పే నిర్ధారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిపిఎస్ (కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులు తమకు గతంలో మాదిరిగా ఓటిఎస్‌ను వర్తింపచేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో వారు ఓటిఎస్‌ను తిరిగి అమలు చేయాలని వారికి సిఎం జగన్ పాదయాత్ర సందర్భంలో విజ్ఞప్తి చేసారు. ఈ విషయంలో వారికి సిపిఎస్ రద్దు చేస్తామని సిఎం జగన్ వాగ్దానం చేసారు.
దీనికి సంబంధించి గతంలో ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాలు జరిపిన సమావేశంలో ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తామని వెల్లడించింది. జిపిఎస్ ప్రతిపాదన తెచ్చింది. దీనిపై ఉద్యోగ సంఘాలుతో చర్చలు జరిపింది. స్వయంగా ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగులతో సిపిఎస్ స్థానే జిపిఎస్ అమలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటీఎస్‌తో సమాంతరం జిపిఎస్ ద్వారా ప్రయోజనం లభిస్తుంది.



## 22నుండి తిరుమలలో కారీరిష్టి, వరుణ యాగం

**తిరుమల,ఆగస్టు 16 ప్రభాతవార్తప్రతినిధి:** దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... సకాలంలో మంచి వర్షాలు కురవాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమలేశుని ప్రార్థిస్తూ ఈనెల 22వతేదీ మంగళవారం నుండి 26 వతేదీ శనివారం వరకు కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలు టిటిడి నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈనెల 26న మహాపూర్ణాహుతి జరగనుంది. ధర్మగిరి వేద విజ్ఞానపీఠం ప్రిన్సిల్ కెఎస్ఎస్ అవధాని ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## విద్యుత్తు శాఖలో జౌట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం పెంపు

**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం విద్యుత్తు శాఖలో జౌట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారి ఉద్యోగుల జీతాలను భారీగా పెంచుతూ ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎపిలో విద్యుత్తు శాఖ జౌట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు 37శాతం ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు విద్యుత్తు శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నేపథ్యంలో 27వేల మంది విద్యుత్తు శాఖ జౌట్ సోర్సింగ్ ఉద్యోగులకు లబ్ది చేకూరునుంది. సిఎం జగన్ సూచనలతో విద్యుత్తు శాఖ జౌట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో జౌట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం రూ. 21వేలు దాటింది. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించింది.
సుదీర్ఘకాలం నుంచి విద్యుత్తు జౌట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తమ జీతం పెంచాలని ఆందోళన చేస్తున్నారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి వారికి వేతనాలను పెంచుతామని ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్తు శాఖలో జౌట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనం పెంచుతామని వాగ్దానం చేసారు. ఆ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## వరలక్ష్మీవ్రతం పూజకు స్వయంగా, వర్చువల్‌లో రేపు ఆన్‌లైన్ టికెట్లు



### 25న తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వేడుకలు

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసంలో వచ్చేతొలిశుక్రవారం "వరలక్ష్మీవ్రతం"ఘనంగా నిర్వహించనున్నారు. 25వతేదీ ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం 6 గంటలకు పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడవీధులలో ఊరేగి భక్తులకు దర్శన మిస్తారు. ఈ వ్రతంలో పాల్గొనేందుకు 18న రేపు (శుక్రవారం)ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తారు. అలాగే తిరుచానూరు ఆలయం వద్ద ఉన్న కుంకుమార్చన కౌంటర్‌లో ఈనెల 24 వ తేదీ ఉదయం 9గంటలకు కరెంట్ బుకింగ్‌లో 150 టికెట్లు విక్రయిస్తారు. భక్తులు 1000రూపాయలు చెల్లించి టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఒక టికెట్‌పై ఇద్దరు గృహస్తులను అనుమతిస్తారు. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వర్చువల్ విధానంలో భక్తులు పాల్గొనేందుకు వీలుగా ఆగస్టు 18న ఉదయం 9 గంటలకు టిటిడి ఆన్‌లైన్ టికెట్లను విడుదల చేయనుంది. వర్చువల్ టికెట్లు పొందిన భక్తులకు ఈ నెల 26 నుంచి 90 రోజులలోపు అమ్మవారి దర్శనానికిఅనుమతిస్తారు.

## గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో అభివృద్ధి పనులు..

### భారీ స్థాయిలో రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షికం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త:** దక్షిణాది నుంచి తూర్పు వెళ్లే గ్రాండ్ ట్రంక్‌ప్రధాన రైలు మార్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టినందున, దక్షిణాది ప్రాంతాల నుంచి తూర్పు వైపు వెళ్లే అనేక రైళ్ల రాకపోకలను రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తూర్పు తీర రైల్వే జోన్, ఖుర్ధా రోడ్డు డివిజన్ పరిధిలోని.. భువనేశ్వర్-మాంచేశ్వర్, హరిదాస్ పూర్-ధన్ మండల్ రైల్వే స్టేషన్‌ల మధ్య తాజా నిర్మాణం పూర్తి చేసిన మూడవ (ట్రిప్లింగ్) రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే ప్రీ-ఇంటర్ లాకింగ్/ ఇంటర్ లాకింగ్ పనుల వల్ల రైళ్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22 నుంచి 28 వరకు ముంబై నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 11019 కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17015/16 విశాఖ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23 నుంచి 29 వరకు విశాఖపట్నం నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 22820 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 22810 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను భువనేశ్వర్-ఖుర్ధారోడ్ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే ఈ నెల 16 నుంచి 29 వరకు సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12704 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి 30 వరకు హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12703 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బరంపురం-హౌరాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.
ఈ నెల 16, 19, 20, 23, 26 తేదీల్లో అమృతసర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20808 హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 19, 22, 25, 26, 29 తేదీల్లో విశాఖపట్నం నుంచి అమృతసర్ వెళ్లే నెంబర్ 20807 హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను సంభల్పూర్, తిత్లాఘర్, రాయగడ, విజయనగరంల మీదుగా మళ్లించారు.

## పెళ్లికొడుకు కాబోతున్న వంగవీటి రాధాకృష్ణ



**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంఎల్ఏ వంగవీటి రాధాకృష్ణ ఇంట పెళ్లి భజాలు మ్రోగబోతున్నాయి. దివంగత కాంగ్రెస్ నేత, విజయవాడ తూర్పు దివంగత శాసన సభ్యుడు వంగవీటి మోహనరంగా కుమారుడు రాధాకృష్ణ. ఇన్నాళ్లకు రంగా పెళ్లికి సిద్ధమయ్యారంటున్నారు. సెప్టెంబరు 6న ఆయన నర్సాపురం పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కం అమ్మాణి, బాబ్జీల చిన్నకుమార్తె జక్కం పుష్పవల్లిని ఆయన వివాహం చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఆమె రాధా కుటుంబానికి సన్నిహిత బంధువురాలంటున్నారు. కుటుంబ పెద్దల ప్రమేయంతోనే రాధా ఈ పెళ్లికి అంగీకరించారంటున్నారు. వాస్తవానికి రాధా పెళ్లి నిశ్చితార్థం ఈ నెల 19వ తేదిన జరుగవలసివుంది. అయితే కారణాంతరాల వలన నేరుగా వివాహ కార్యక్రమం జరుగుతుందంటున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే వంగవీటి రాధా అభిమానులు భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు. రంగా అభిమానులు వివిధ పార్టీల్లోఉన్నారు. వారంతా రాధా వివా హానికి హాజరు అయ్యే అవకాశం ఉన్నందున ఆయనపెళ్లిని ఘనంగా నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు సన్నద్ధమవుతున్నారు. రాధా పెళ్లి కోసం సుదీర్ఘకాలం నుంచి అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో ఆయన పెళ్లి వార్తలు ప్రచారంలోకి వచ్చిన, అవన్నీ పుకార్లుగా మిగిలిపోయాయి. ఇప్పుడు రాధా పెళ్లి వార్తలు నిజమేనని అభిమానులు స్పష్టం చేస్తున్నారు.

## స్నానానికి దిగి చిన్నారులు మృతి

### పెద్దరెల్లివీధిలో విషాదం

**శ్రీకాకుళం, ఆగస్టు 16 ప్రభాతవార్త:** పుట్టిన రోజు వేడుక ఆ ఇంట విషాదాన్ని నింపింది. నదిలో స్నానానికి దిగి చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఒక్కసారిగా నది ఉధృతి పెరగడంతో నీటిలో కొట్టుకుపోయారు. స్థానికులు వారిని ఒడ్డుకు తీసుకువచ్చినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రెల్లివీధిలోని బంధువుల ఇంటిలో పుట్టినరోజు వేడుకల కోసం విశాఖ ఎన్ఏడికి చెందిన కోన ఆనందరావు కుటుంబం ఇటీవల వచ్చింది. బుధవారం ఉదయం తన ఇద్దరు కుమారులు కార్తికేయ (11), గణేష్ గౌతమ్ (7)తో మరికొందరు బంధువులను వెంట పెట్టుకుని నాగావళి నదిలో స్నానానికి ఆనందరావు వెళ్లారు. ఒక్కసారిగా నది ఉధృతి పెరగడంతో ఆయన కుమారులు కార్తికేయ, గణేష్‌గౌతమ్‌లు ఆ ప్రవాహంలో కొట్టుకుపోయారు. పెద్దరెల్లివీధి యువకులు స్పందించి నదిలో దిగి కార్తికేయ, గణేష్ గౌతమ్‌లను ఒడ్డుకు చేర్చారు. స్థానికులు వెంటనే టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు.
కొనఊపిరితోఉన్న ఆ ఇద్దరినీ హుటా హుటిన రిమ్స్‌కు తరలించినా ఫలితం లేకపోయింది. అప్పటికే చిన్నారులు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనా స్థలాన్ని టూటౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఎస్. లక్ష్మణ రావులు పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేశారు. మృతదేహాలకు రిమ్స్ వైద్యులు పోస్టు మార్టం నిర్వహించారు. వేడుకకు వచ్చిన ఆనందరావు ఇంట విషాదం నెలకొంది.

## విజన్ పేరిట చంద్రబాబు ప్రజలను వెర్రివాళ్లుగా మార్చాలనుకుంటున్నారు: మాజీమంత్రి పేర్ని నాని



**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** విజన్‌లు పేరిట ప్రజలను వెర్రివాళ్ళుగా మార్చేందుకు అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు చేసే ప్రయత్నాలు ఫలించవని మాజీ మంత్రి,.ఎంఎల్ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. వైఎస్సాఆర్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా మాట్లాడుతూ చంద్రబాబు 2047 విజన్ డాక్యుమెంట్ అని హడావిడి చేస్తున్నాడన్నారు. ఇండియా, ఇండియన్స్, తెలుగియన్ అని చంద్రబాబు అన్నారన్నారు. తాను అధికారంలోకి వస్తే విద్యుత్తు చార్జీలు తగ్గిసా_నన్నారు. మరి తన హయంలో విద్యుత్తు చార్జీలు తగ్గించమని ఆందోళనలు చేస్తే కాల్పులు చేయించిన వ్యక్తి చంద్రబాబు కాదా?అన్నారు. 22వేల విద్యుత్తు కొనుగోలు బకాయిలను ప్రజలపై పెట్టి వెళ్ళిన వ్యక్తి చంద్రబాబేనని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తానంటే బట్టలు ఆరేసుకోవడానికి తీగలు పనికి వస్తాయన్నారు. ప్రజలు ఈ విషయం ఎప్పటికి మరిచిపోలునన్నారు. విజన్ 2020లో వ్యవసాయాన్ని తగ్గిస్తానన్నారు. మరి ఇవాళ 63 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారన్నారు. మరి చంద్రబాబు విజన్ ఏమైందన్నారు. ఎన్టీఆర్ గొప్ప నాయకుడని చంద్రబాబు పొగుడుతున్నారు. అలా అయితే ఎందుకు వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబు తంతు ఉట్టికి ఎగరలేనమ్మ, ఆకాశానికి ఎగిరిందన్నట్లుగా ఉందని ఏద్దేవా చేసారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తాను పూర్తి చేసిన ఒక్క ప్రాజెక్టు పేరు అయినా చెప్పగలడా? చంద్రబాబు పథకం అని చెప్పటానికి ఒకటైనా ఉందా?, సొంత ఊరు నారావారి పల్లెలో అయినా ప్రభుత్వ స్కూల్‌ను బాగు చేసాడా?, ఒక్క కొత్త స్కూల్ అయినా తెరిచాడా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రభుత్వ స్కూళ్ళు మూసివేయడటమే చంద్రబాబు విజన్ అని ఆరోపించారు. విద్యన వ్యాపారం చేసి, ప్రభుత్వ పాఠశాలలను నారాయణ విద్యాసంస్థకు అప్పగించిన ఘనత చంద్రబాబుదన్నారు. తన విజన్‌తో గతంలో చంద్రబాబు రాష్ట్రాన్ని లిటరసీ (అక్షరాశ్యత)లో లాస్ట్, స్కూల్ డ్రాపవుట్స్‌లో టాఫ్‌గా రాష్ట్రాన్ని మార్చారన్నారు. చంద్రబాబు ఎన్ని తిప్పలు పడ్డా అధికారంలోకి రాలేరన్నారు.

## త్యాగధనుల ఆశయ సాధనకై పునరంకితం కావాలి

### డిఆర్ఎం మనీష్ అగర్వాల్



స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త:** దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన త్యాగధనులు, మహానీయులు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అన్నారు. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఆనందోత్సాహాలతో మధ్య ఆడంబరంగా జరిగాయి. నిర్ణీత కార్యాక్రమం ప్రకారం డిఆర్ఎం మనీష్ ఆగర్వాల్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఆర్‌పిఎఫ్, రైల్వే పాఠశాల విద్యార్థులు, భారత స్కౌట్, గైడ్స్‌లు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ రైల్వేసిబ్బందికి పంపిన సందేశాన్ని, డివిజన్ సాధిస్తున్న ప్రగతి ఫలాలను వివరించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సిఎంఎస్ డాక్టర్, ప్రభావతి గజలక్ష్మి, రైల్వేఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, మురళీకృష్ణ, మనోజ్, శ్రావణ్ కుమార్, అక్కిరెడ్డి, మంగా చార్యులు, గంగరాజు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, రైల్వేపాఠశాల ప్రిన్సిపాల్ బి. మధుసూధన్‌రావు, రైల్వేసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. డివిజనల్‌ప్రధాన కేంద్రంలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో రైల్వే ఎస్పీ చౌడేశ్వరి పతాకా విష్కరణ గావించి ప్రతిభాసామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను సమర్పించారు. అలాగే డిఆర్‌ఎంకార్యాలయం, రైల్వే ఆసుపత్రి, డీజిల్ షెడ్, రైల్వేక ఓరుట, రైల్వే స్టేషన్, రైల్వే కార్యాలయాలు తోపాటు రైల్వేకార్మిక సంఘాల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

వార్త

నాలుకకు అతిగా స్వాతంత్య్రం ఇస్తే అది నిన్నే ఖైదీగా చేయవచ్చు.

- ఫ్రాన్సిస్ క్వార్లెస్

# వన్యప్రాణులను కాపాడలేమా?

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా యేడాదియేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం,వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలుగుతుంది. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితిప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరక్క వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి.మొన్నతిరుమల నడకదారిలో ఆరేళ్ల బాలిక చిరుత దాడిలో మరణించడంతో చర్చకు తెరలేచింది. అంతకుముందు జూన్‌లో నాలుగేళ్ల బాలునిపై చిరుత దాడిచేసింది. కానీ అదృష్టవశాత్తు ఆ దాడి నుండి గాయాలతో ఆ బాలుడు బయటపడ్డాడు. మంగళవారం మళ్లీ ఒక చిరుత శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణంలో తిరుగాడుతుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అంతకుముందు తెలంగాణలో కొమురం భీం జిల్లా దహేగామ్ మండలం దిగడ గ్రామంలో 22 యేళ్ల యువకుడిపై పెద్దపులి దాడిచేసింది. ముగ్గురు స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు సమీపంలో ఉన్న వాగు వద్దకు వెళ్లగా ఆ యువకుడిపై దాడికి యత్నించింది. చెట్టు ఎక్కేందుకు ఆ యువకుడు ప్రయత్నిస్తున్న సమయంలో వేగంగా వచ్చిన పులి విసిరిన పంజాకు తీవ్రగాయమై కిందపడ్డాడు. అతని మెడను నోట కరుచుకొని అడవుల్లోకి తీసుకువెళ్లింది. మిత్రులు గ్రామానికి వెళ్లి జనాన్ని తీసుకువచ్చి పెద్దపెద్ద శబ్దాలు చేయడంతో పులి వెళ్లిపోయినా ఆ యువకుడు అప్పటికే మరణించాడు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగు గుంపులు ఆహారం కోసం వచ్చి గ్రామాలపై తరచుగా దాడులు చేస్తున్నాయి. అప్పుడప్పుడు ఏనుగుదంతాలను స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడుతున్నారు. మొన్న ఆ మధ్య నాలుగు ఏనుగుదంతాలతో పట్టుబడడంతో అటవీశాఖ అధికారులే విస్తుపోయారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా నలభైకిపైగా ఏనుగులను వేటగాళ్లు మట్టుపెట్టినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా క్రిమిసంహారక మందులు పేలుడు పదార్థాలతో ఏనుగులను చంపే కార్యక్రమం పెరిగిపోయింది. మూడేళ్ల క్రితం కేరళలో పాలక్కాట్‌జిల్లాలో అట్టకుడి గ్రామం సమీప సైలెంట్‌వ్యాలీ అటవీ ప్రాంతం నుంచి పదిహేనేళ్ల చుని ఏనుగు ఆహారం కోసం వచ్చింది. తిండికోసం ఆకలికి ఏదైనా దొరుకుతుందని ఎదురుచూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పేలుడు పదార్థాలు కుక్కిన పైనాపిల్‌పండును ఏనుగుకు చూపించారు. ఆకలితో ఆ మూగజీవి దానిని నోటికందుకొని కొరకడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి నోరు, దవడ, నాలుక పూర్తిగా ఛిద్రమైపోయాయి. ఆ గాయాల నొప్పి,మంట తాళలేక ఆ ఏనుగు పసిపాపలా అల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటినీరు కోసం గ్రామంలోని వీధుల గుండా పరుగెత్తి సమీపంలో ఉన్న విలియార్ నదిలో పడి గిలగిల్లాడుతూ ప్రాణాలు వదిలింది. ఆ అమాయక ఏనుగును క్రూరంగా అంతమొందించిన సంఘటన కలచివేసిందని, అమాయక జంతువుల హత్యను సాటిమానవుల హత్యగా భావించాలని చనిపోయిన ఏనుగుకు న్యాయం చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త రతన్‌టాటా తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. బాలీవుడ్ నటులు, క్రికెట్ క్రీడాకారులు ఎందరో ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణుల విభాగ నేరపరిశోధనా బృందం దర్యాప్తు చేపట్టనుందని కేరళ ప్రభుత్వం ప్రకటించింది. కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేశారు.అంతకముందు కూడా పల్లామ్ జిల్లా వదనపురం అడవుల్లో అలాగే నోటిపై తీవ్ర గాయాలతో ఒక ఏనుగు మరణించింది. మరొక ఏనుగుఆహారం కోసం వచ్చి బావిలో పడిపోయింది. అటవీశాఖ అధికారులు ఎంతో శ్రమించి కాపాడారు. ఏనుగులనే కాదు ఎన్నో వన్యప్రాణులు ఆహారంకోసం జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. మరొకపక్క తెలంగాణలోనూ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల్లోని అడవుల్లో పులుల వేట జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఉచ్చులద్వారానో, విద్యుత్ షాక్‌తోనో లేక మేకలు, గొర్రెలు లాంటి జంతువులను ఎరగావేసి వాటికి ప్లాస్టిక్ సంచుల్లో నింపిన క్రిమిసంహారక మందులను కట్టి మట్టుపెడుతున్నారు. అంతర్జాతీయంగా పులుల శరీర భాగాలకు గిరాకీ పెరుగుతుండడంతో ముఖ్యంగా దండకారణ్య ప్రాంతంలో పులుల వధ పెరిగిపోతున్నది.దేశవ్యాప్తంగా 2012 నుండి 2019 వరకు ఎనిమిదేళ్లలో 750పైగా పులులు మృతిచెందినట్లు జాతీయ పులుల సంరక్షణ సంస్థ గతంలో వెల్లడించింది. వీటిలో ప్రకృతి కారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ మరణాలతో 42బలయ్యాయని ఆ సంస్థ అధ్యయనంలో బయటపడింది. ఆ ఎనిమిదేళ్లలో అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 173, మహారాష్ట్రలో 125, కర్ణాటకలో 111,ఆంధ్రప్రదేశ్‌లో ఏడు,తెలంగాణలో ఐదు మృతిచెందినట్లు ఆ సంస్థ వెల్లడించింది. మరొకపక్క కలప స్మగ్లర్లు ముఖ్యంగా శేషాచలం అడవుల్లో మాత్రమే లభించే అరుదైన ఎర్రచందనం స్మగ్లింగ్ కూడా పెరిగిపోయింది. గతవారంలో కూడా పెద్దఎత్తున స్మగ్లర్లు పట్టుబడ్డారు. వాహనాలను కూడా సీజ్ చేశారు. మొత్తం మీద అటు కలప స్మగ్లర్లు, ఇటు వేటగాళ్ల ఉధృతి అడవుల్లో పెరిగిపోవడంతో ఎన్నో వన్యప్రాణులు అరణ్యాలను వదలి తప్పని పరిస్థితుల్లో ఆహారం కోసం మైదానప్రాంతాలకు వస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడవుల సంరక్షణపై దృష్టిసారించాలి. అవసరం అనుకుంటే చట్టానికి మరింత పదును పెట్టాలి.

మరణం కన్నా, మరణించబోతున్నామన్న భావన భయంకరమైనది.



హెన్రీఫీల్డింగ్

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### చట్టానికి తూట్లు

వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించుకోవడానికి ముందు ఆయావ్యక్తుల బేషరతు అంగీకారాన్ని కంపెనీలు తీసుకోవడం తప్పనిసరి అని 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్' చట్టం స్పష్టం చేస్తోంది. సదరు వ్యక్తులకు తమ వివరాలను దేనికోసం వినియోగిస్తున్నారన్న దానిపై కంపెనీలు పూర్తి స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. దేనికోసం వివరాలను సేకరించారో ఆ పనికోసమే వినియోగించాలి. పనిపూర్తి అయిన తర్వాత ఆవివరాలను తొలగించాలి. అయితే వినియోగదారుల వ్యక్తిగత డేటాను అనధికారికంగా సేకరిస్తున్న కొన్ని సంస్థలు వాటిని ఇతర కంపెనీలకు అమ్ముకుంటూ డిపిడిపి చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. కొన్నిసార్లు ఈ డేటా విదేశాలకు కూడా అక్రమంగా తరలిపోయిందని పలు ఘటనలు తెలియచేస్తున్నాయి. కాబట్టి వినియోగదారుల వ్యక్తిగత డేటాను మరింత గోప్యనీయత తీసుకొచ్చే విధంగా చట్టం అమలు సాగాలి.

**-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం**

### ప్రతినిధులకు విద్యార్హతలు అవసరం

పంచాయతీ నుండి పార్లమెంటు వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు 2024వ సంవత్సరంలో జరగబోయే ప్రతి ఎన్నికలలో గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల నియోజకవర్గాలు స్థాయిలను బట్టి ప్రజాప్రతినిధులకు విద్యార్హతలు నిర్ణయించాలి. నిరక్షరాస్యులు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట సంక్షేమ పథకాలుఅభివృద్ధికుంటుపడుతుంది.కనుక తప్పనిసరిగా విద్యావంతులైన నిరుద్యోగులు ప్రజాసేవ ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడానికి సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. అవినీతి నిర్మూలన జరుగుతుంది. సకాలంలో పనులు జరుగుతాయి.

**-రాపాక రవీందర్, జనగాం**

### పునర్విభజన చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలు నానాటికీ జఠిలమవుతూనే ఉన్నాయి. విభజన ప్రక్రియ పూర్తయిపదేళ్లు కావస్తున్నా, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండు రాష్ట్రాలు సఖ్యతతోముందడుగు వేసినప్పటికీ కేంద్రప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృతంగానే మిగిలాయి. ఈ చట్టంలో అత్యంత కీలకమైన 9వ,10వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్న సంస్థలు ఇంకా యుద్ధ వాతావరణంలోనే కొనసాగుతున్నాయి.

**-ఆర్. శివకుమార్, సిద్ధిపేటజిల్లా**

### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

దాదాపు సంవత్సర కాలం నుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరు కాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితి ఉంది. ట్రెజరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు. ఎన్నికలు తరముకొస్తున్నవేళ, ఇకనైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా అధికారులు స్పందిస్తే బాగుంటుంది.

**-యాడవరం చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్**

### మండల కేంద్రాల్లో బస్టాండ్లు?

తెలంగాణలో ఈమధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆర్టీసీ కార్మికులను పర్మినెంట్ చేయడం జరిగింది. ఇంతకాలం ఒక సంస్థగానే సేవలందించిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే క్రమంలో రాష్ట్రగవర్నర్ తమిళిసై బిల్లును మొదటిగా ఆపినతర్వాత ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మండల కేంద్రంలో తప్పనిసరిగా ప్రయాణికుల సౌకర్యార్థం తప్పనిసరిగా బస్టాండ్‌ఉండే విధంగాచూడాలి.బస్టాండ్ లేని మండలాలను గుర్తించి,నిధులు మంజూరు చేయాలని ప్రయాణికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిపల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రయాణికులకు సంబంధించిన రాయితీ కల్పించాలి. విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు రాయితీ కల్పించాలి. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో బస్ షెల్టర్ కూడా నిర్మించే విధంగా కృషి చేయాలి.

**-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా**

### ఆర్థికవృద్ధిరేటు ఎక్కువే!

జాతీయ గణాంక కార్యాలయం గత ఆర్థిక సంవత్సరంలో మన దేశఆర్థికవృద్ధి రేటు ఏడుశాతంగా ఉంటుందని వేసిన అంచనాలకు మించాయని, మనదేశం ప్రపంచం లోనే అత్యంత వేగవంత వృద్ధిని నమోదు చేస్తున్న వర్ధమాన దేశంగా మారిందని ఇటీవల విడుదల చేసిన అధికార గణాంకాలు స్పష్టం చేశాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందిస్తూ భవిష్యత్తులోనూ ఆర్థిక వ్యవస్థకు ఢోకా ఉండదని దీమా వ్యక్తం చేయడం చాలా హర్షణీయం.

**-డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా**

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'నాలెడ్జ్ సొసైటీ' దేశసమగ్రాభివృద్ధికి గీటురాయి

**ఉన్నత విద్యతోపాటు పారిశ్రామిక అవసర నైపుణ్యాలను కల్పించడంలో మన యూనివర్సిటీలు వెనుకబడి ఉన్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి. ఆధునిక ఉద్యోగసాధన నైపుణ్యాలను అందివ్వని ఉన్నతవిద్య వాసనలేని మల్లెపువ్వు లాంటిదని, నిష్ప్రయోజనమైన విజ్ఞానమని గమనించాలి. అపార యువశక్తి అనబడే మానవ వనరుల ఆస్తిని కలిగి ఉన్న భారతంలో ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కార్పొరేట్ ఆశిస్తున్న టెక్నికల్, నాన్‌టెక్నికల్ స్కిల్స్ పెంపొందిస్తే రానున్న దశాబ్దకాలంలో ప్రపంచ దేశాలకు ఇండియా యువ నైపుణ్య వితరణ కేంద్రంగా నిలుస్తుందన డంలో అతిశయోక్తి లేదు.**

**డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి**

సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి ఉన్నత విద్య మాత్రమే పునాది అని, ఆ విజ్ఞాన సమాజ (నాలెడ్జ్ సొసైటీ) కృషి మాత్రమే దేశ సమగ్రాభివృద్ధికి గీటురాయని మానవాళి గత చరిత్ర రుజువు చేస్తున్నది. గత 76 ఏళ్లుగా స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యారంగంలో పలు సకారాత్మక మార్పులు జరిగినప్పటికీ ప్రయోగశాల నైపుణ్యాలు, అనువర్తిత శాస్త్ర వైజ్ఞానిక విజ్ఞానం, ఇన్నోవేషన్, సృజనశీలత (క్రియేటివిటీ),నూతన ఆవిష్కరణ (డిస్కవరీ) లాంటి ముఖ్యమైన రంగాల్లో అభివృద్ధి చెందిన దేశాలకన్నా దిగువన యువభారతం ఉందని విశ్లేషణలు తెలుపుతున్నాయి. ఉన్నత విద్యారంగంలో సమూల మార్పుల లక్ష్యంగా అనేక కమిటీలు, కమిషన్స్ ఏర్పాటు కావడం, నివేదికలు సమర్పించడం, అందులో కొన్నింటిని అమలుచేయడం, సకారాత్మక మార్పుల ఫలితాలు బయటపడుతూనే ఉన్నాయి. 1948-59లో సర్వేపల్లి రాధాకృష్ణన్ నేతృత్వంలో 'యూనివర్సిటీ విద్యా కమిషన్' 1964-66లో 'కొఠారీ విద్యా కమిషన్', 2013లో రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా)' లాంటివి మన ఉన్నత విద్యకు కాలానుగుణ మార్పులను చూపడం జరిగింది. రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగానికి జిడిపిలో ఇజ్రాయిల్ 4.3 శాతం, కొరియా 4.2 శాతం,అమెరికా 2.8 శాతం,చైనా 2.1 శాతం నిధులు వెచ్చిస్తుండగా ఇండియాలో మాత్రం 0.7శాతం వరకు మాత్రమే నిధులు కేటాయించడం జరుగుతున్నది. ఉన్నత విద్యలో పరిశోధనలు, అధ్యయనాలు, ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్య బోధనలు, పేటెంట్లు, జర్నల్స్‌లో ముద్రిత పరిశోధన వ్యాసాలు, పిహెచ్‌డి పట్టాల సంఖ్య లాంటివి కొలమానాలుగా నిలుస్తున్నాయి. నేటికీ చైనాలో 6,07,758 (37.8 శాతం) పేటెంట్లు గ్రాంట్ కాగా, యూయస్‌లో 2,86,205 (17.8 శాతం) పేటెంట్లు, జపాన్‌లో 2,56,890 (16.0 శాతం) పేటెంట్లు, దక్షిణ కొరియాలో 1,56,972 (9.8శాతం) పేటెంట్లు గ్రాంట్ అయ్యాయి. ఇప్పటి వరకు ఇండియాలో 31,261 పేటెంట్లు మాత్రమే గ్రాంట్ కావడం మన ఉన్నత విద్యలో లోపంగా తోస్తున్నది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 5.14 మిలియన్ల పరిశోధనా వ్యాసాలు వివిధ జర్నల్స్‌లో ముద్రితం కాగా అందులో చైనాలో 7,44,042 పేపర్స్/వ్యాసాలు, యూఎస్‌లో 6,24,554 పేపర్స్, యూకెలో 1,98,500 వ్యాసాలు, ఇండియాలో 1,19,590 పరిశోధనా వ్యాసాలు ముద్రితం అయ్యాయి. ప్రపంచంలో దాదాపు 206 దేశాలుండగా అందులోని 15 దేశాల్లో మాత్రమే 76 శాతం వరకు పరిశోధన వ్యాసాలు ముద్రితమవుతున్నాయి. ప్రజా సమస్యలను శాస్త్రీయంగా అర్థం చేసుకొని, తమ పరిశోధనల ద్వారా చక్కటి పరిష్కారాలు చూపడంలో నూతన ఆవిష్కరణల్లో అత్యున్నత డాక్టరేట్ పట్టాలు పొందిన శాస్త్రజ్ఞులు ముందంటారు. ఉన్నత విద్యపొందిన జనాభాలో పిహెచ్‌డి పూర్తి చేసిన శాస్త్రజ్ఞుల సంఖ్యలో స్లోవియా (దాదాపు ఐదుశాతం జనాభా)స్విడ్జర్లాండ్ (3 శాతం జనాభా), లగ్జెంబర్గ్ (2 శాతం), యూయస్ (2 శాతం జనాభా), స్వీడెన్ (2శాతం జనాభా) యూకె (2శాతం), జర్మనీ (2 శాతం),



ఆస్ట్రేలియా (2శాతం), ఇజ్రాయిల్ (2శాతంలోపు) ఫిన్‌లాండ్ (2శాతం లోపు) తొలి పదిస్థానాల్లో ఉండగా, ఇండియాలో ప్రతి యేటా దాదాపు 24వేల డాక్టరేట్ పట్టాలు మాత్రమే (జనాభాలో అతి తక్కువ శాతం) పొందిన విద్యావంతులు ఉంటున్నారు. అదే కాకుండా ఇండియాలో డాక్టరేట్ కోర్సుల్లో నమోదైన యువతలో 10 శాతం వరకు మాత్రమే పూర్తి చేసి అత్యుత్తమ విద్య పట్టాలైన పిహెచ్‌డిలు పొందుతున్నారు. అత్యధిక సంఖ్యలో పిహెచ్‌డి పట్టాలు పొందిన జాబితాలో అమెరికా 68వేలతో తొలిస్థానంలో ఉండగా, ఇండియా 24వేలతో 4వస్థానంలో ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. మనదేశంలో 2019-20 విద్యాసంవత్సరంలో 2,02,550 మంది యువత పిహెచ్‌డిలో ప్రవేశం పొందగా అందులో 38,986 మంది మాత్రమే కోర్సును పూర్తి చేసి డాక్టరేట్ పట్టాలు పొందారని తెలుస్తున్నది. మనదేశంలో 1043 విశ్వవిద్యాలయాలు,43,343 స్వయం ప్రతిపత్తి కళాశాలలు, 11,779 ఇతర విద్యాసంస్థలు ఉండగా అందులో 2.7శాతం ఉన్నత విద్యా సంస్థల్లో మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్స్ అనుమతించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల్లో 29.8 శాతం, ఐఎన్ఐ సంస్థల్లో 23.2 శాతం, డీమ్డ్ యూనివర్సిటీల్లో 13.9 శాతం,సెంట్రల్ యూనివర్సిటీల్లో 13.6 శాతం యువత మాత్రమే పిహెచ్‌డి పట్టాలు పొందుతున్నారు. భారత ఉన్నత విద్యాసంస్థలు తమ సిలబస్‌కు పరిమితమై విద్యాబోధనతోనే చేతులు దులుపుకుంటున్నట్లు కార్పొరేట్/ పరిశ్రమలతో అనుసంధానానికి దూరంగా ఉంటూ అనువర్తిత విద్యకు సమాధులు కడుతున్నాయి. ఉన్నత విద్యతోపాటు పారిశ్రామిక అవసర నైపుణ్యాలను కల్పించడంలో మన యూనివర్సిటీలు వెనుకబడి ఉన్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి. ఆధునిక ఉద్యోగసాధన నైపుణ్యాలను అందివ్వని ఉన్నతవిద్య వాసనలేని మల్లెపువ్వు లాంటిదని, నిష్ప్రయోజనమైన విజ్ఞానమని గమనించాలి. అపార యువశక్తి అనబడే మానవ వనరుల ఆస్తిని కలిగి ఉన్న భారతంలో ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కార్పొరేట్ ఆశిస్తున్న టెక్నికల్, నాన్‌టెక్నికల్ స్కిల్స్ పెంపొందిస్తే రానున్న దశాబ్దకాలంలో ప్రపంచ దేశాలకు ఇండియా యువ నైపుణ్య వితరణ కేంద్రంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. నూతన విద్యావిధానం 2020లో నిర్దేశించిన పరిశోధనలు/ఇన్నోవేషన్స్ ప్రాధాన్యాలకు అనుగుణంగా పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన ప్రయోగశాలలు/ పరిశోధనలకు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, గుణాత్మక పరిశోధనలు, ఇన్నోవేషన్‌సెంటర్లు, క్రియేటివిటీ కౌన్సిల్స్, ఇండస్ట్రీ, అకడమియా అనుసంధానాలు లాంటివి తక్షణావసరాలని గమనించి, ప్రభుత్వాలు ఉదారంగా నిధులు కేటాయించి, దేశ నాలెడ్జ్ సొసైటీ ఏర్పాటులో కృషి చేయాలి. విశ్వాన్నే కుగ్రామంగా మార్చిన అంతర్జాల విప్లవంలో భారతీయ విశ్వవిద్యాలయాలకు పరిమిత స్వేచ్ఛలను కల్పిస్తూ విదేశాల్లో స్టార్ట్-అప్ ఇంక్యుబషన్ సెంటర్లు, టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్లు, నవ్యవిజ్ఞాన సృష్టికి పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు నూతన దారులు తెరవాల్సిన సమయం ఆసన్నమైనది.కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడాస్థానిక సమస్యల పరిష్కారాలకు ఉన్నత విద్యలో పరిశోధనలకు భారీ నిధులను కేటాయిస్తూ, నాలెడ్జ్ సొసైటీ స్థాపనలో తమవంతు కర్తవ్యాలను నిర్వహించాలి. ప్రపంచ మానవాళి సుఖసరళ జీవనానికి, విలక్షణ ఆలోచనలు అంకురించడానికి సృజనను జోడించి ప్రపంచ గమనాన్ని మార్చడానికి 'నాలెడ్జ్ స్కిల్ సొసైటీ' మాత్రమే ఏకైక మార్గమని ఇప్పటికైనా కళ్లు తెరిచి యువత భారతానికి వెలుగుల భవితను ప్రదానం చేయాలి. ●

# మద్యం మత్తుకు చిత్తవుతున్న యువత!

**మోటె చిరంజీవి**

ప్రస్తుత పరిస్థితుల్లో మనదేశ యువత మద్యం మత్తుతోపాటు ధూమపానం, గంజాయి, ఇతర హానికర పదార్థాలను సేవించడం వల్ల ఆరోగ్యాలు చిన్నతనంలోనే చిత్తవుతున్నాయి. 15-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతపై మద్యం, మత్తుపదార్థాలు, ధూమపానం తదితర వ్యసనాల ప్రభావం గూర్చి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. డబ్ల్యూహెచ్‌వో అంచనాల ప్రకారం 15-19 మధ్య వయస్సు ఉన్న యువతలో ప్రతి నలుగురిలో ఒకరు మద్యం ఆల్కాహాల్ సేవిస్తున్నారు. 15-19 ఏళ్లమధ్య వయస్సులో డ్రగ్స్ తీసుకునే వారిలో ఎక్కువగా గంజాయిని సేవిస్తున్నారు. ఇక 15-16 వయస్కుల్లో ప్రతి 20 మందిలో ఒకరు అంటే ఐదు శాతం మేర గంజాయి సేవిస్తున్నారు. 13-15 ఏళ్ల వయసు ఉన్న వారిలో 10 మందిలో ఒకరు ధూమపానం చేస్తున్నారు. అనేక ఆరోగ్య సమస్యల బారినపడి 14-19 మధ్య అమ్మాయిల్లో ప్రతి వెయ్యి మందిలో 41 మంది గర్భందాలుస్తున్నారు. దాంతో అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దేశంలో సుమారు 100 మిలియన్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలు కాగా గత ఎనిమిదేళ్లలో భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం 70 శాతం పెరిగింది. సాంప్రదాయక అంచనా ప్రకారం ఐక్యరాజ్యసమితి భారతదేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురైన వారిలో 13 శాతం మంది 20 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నారని కనుగొంది. మితమైన మద్యపానం చేసేవారిని ప్రొఫైలింగ్ చేస్తూ పరిశోధకులు వారు 'సంపన్నులుగా ఉంటారు, వ్యాయామం చేయడానికి, ఆరోగ్యకరమైన ఆహారం తినడానికి ఎక్కువ అవకాశం ఉంది. అధిక బరువు కలిగి ఉంటారు. వారికి మంచి దంతాలు కూడా ఉంటాయి. మితమైన, లేదా తక్కువ స్థాయి మద్యపానం ప్రయోజనకరమైన ప్రభావాలకు ఎటువంటి మంచి ఆధారాలు లేవు.



ప్రస్తుత పరిస్థితుల్లో మనదేశ యువత మద్యంమత్తుతోపాటు ధూమపానం, గంజాయి, ఇతర హానికర పదార్థాలను సేవించడం వల్ల వాళ్ల ఆరోగ్యాలు చిన్నతనంలోనే చిత్తవుతున్నాయి. 15-24 ఏళ్లమధ్య వయస్సు ఉన్న యువతపై మద్యం, మత్తు పదార్థాలు, ధూమపానం, తదితర వ్యసనాల ప్రభావం గూర్చి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.ఐక్యరాజ్యసమితి భారతదేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురైన వారిలో 13 శాతం మంది 20 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నారని కొనుగొంది. ఎక్కువ శాతం విద్యార్థులు మద్యానికి బానిసై తమ కుటుంబాలకు దూరమవుతున్నారు. చేతికందిన కొడుకు చేజారుతున్నాడని బాధపడుతున్నారు. మత్తు మాదకద్రవ్యాలకు అలవాటుపడి వాటిని పొందడానికి ఎంతకైనా బరితెగిస్తూ డబ్బులు దొరకనప్పుడు చోరీల బాటపడి జీవితాన్ని జైలుపాలు చేసుకుంటున్నారు. మద్యం మత్తుకు అలవాటైనటువంటి వారు కన్న తల్లిదండ్రులను, భార్యను, పిల్లలను ఇబ్బందులు పెట్టి ఆ క్షణికావేశంలో వారి ప్రాణాలను సైతం తీస్తున్నారు. తల్లిదండ్రులు మాదకద్రవ్యాల, మద్యపానం అలవాట్ల నుండి పిల్లలను దూరం ఉంచాలి. పిల్లలు ఇంట్లో ఏం చేస్తున్నారో నిఘా ఉంచాలి. బీడీ, సిగరెట్, పొగాకు వంటి వాటికి కూడా దూరం ఉంచాలి. చెడు వ్యసనాలకు పోకుండా, చెడుదోస్తానాలకు పోకుండా చూసుకోవాలి. క్రీడలు, పఠనం, మ్యూజిక్ వంటి వాటికి ప్రోత్సహించాలి. ఆటలు ఆడితే ఫిట్‌నెస్ పెరుగుతుంది. ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనసు రిలాక్స్ అవుతుంది. టార్గెట్ పెట్టుకొని చదువులో ముందుకు వెళ్లాలి తప్ప టార్గెట్ లేకుండా ముందుకు వెళ్లకూడదు. సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి. వాటిని ఆచరించాలి. భవిష్యత్ కోసం ప్రణాళికబద్ధంగా కష్టపడితే వారు అనుకున్న విధంగా గమ్యాలను చేరి వారి భవిష్యత్తుకు వారే విధాతలవుతారు. ●

# భారత్,పాక్ మధ్య చిచ్చుపెట్టిన సరిహద్దు విభజన

**రామ కిష్టయ్య సంగన భట్ల**

రాడ్ క్లిఫ్ రేఖ అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. అది భారత, పాకిస్థాన్ మధ్య విభజనరేఖ. సర్ సిరిల్ రాడ్ క్లిఫ్ నేతృత్వంలోని సరిహద్దుల కమిషన్ ఈ రేఖను నిర్ధారించింది. రాడ్ క్లిఫ్‌రేఖ 1947 ఆగస్టు 17న భారత దేశ విభజన అనంతరం భారత్, పాకిస్థాన్‌ల నడుమ సరిహద్దురేఖగా ఏర్పరచారు. భారత్‌లో బ్రిటిష్ రాజ్యం మరో నెల రోజుల్లో, అంటే 1947 ఆగస్టు 15న ముగుస్తుందని భారత స్వాతంత్య్రం చట్టం, 1947 ద్వారా బ్రిటిష్ పార్లమెంట్ 1947 జులై 15న పేర్కొంది. భారతదేశాన్ని రెండు భాగాలుగా విభజించాలని కూడా అది వివరించింది. పాకిస్థాన్ ముస్లింల రాజ్యంగా కొనసాగాలని, అదే సమయంలో భారత్ హిందూ మెజారిటీతో కూడిన లౌకిక రాజ్యంగా ఉండాలని ఉద్దేశించారు. ఉత్తరాదిన ఉన్నముస్లిం ప్రాబల్య ప్రాంతాలు పాకిస్థాన్‌గా రూపుదిద్దుకోవాలని నిర్ణయించారు. బలూచిస్థాన్ (విభజనకు ముందు 91.8 శాతం ముస్లిం జనాభా) సింధ్ (72.7 శాతం ముస్లిం జనాభా) ప్రావిన్సులను పూర్తిగా పాకిస్థాన్‌కు కేటాయించారు. అయితే ఈశాన్య బెంగాల్ (54.4 శాతం ముస్లింలు), వాయవ్యాన పంజాబ్ (55.7 శాతం)ప్రావిన్సుల్లో పూర్తిగా ముస్లిం మెజారిటీ లేకపోయింది. దాంతో పంజాబ్ పశ్చిమభాగం పశ్చిమ పంజాబ్‌గా మారింది. తూర్పు ప్రాంతం పంజాబ్‌రాష్ట్రం పేరుతో భారత్‌లో అంతర్భాగమైంది.బెంగాల్ కూడా అదేమాదిరిగా తూర్పు బెంగాల్ పాకిస్థాన్‌లో పశ్చిమ బెంగాల్లో భారత్‌లో విలీనమైంది. ఇక పంజాబ్‌లో జనాభా విస్తృతి సంక్లిష్టంగాఉంది. దాంతో దాన్ని హిందూ, ముస్లిం, సిక్కుల ప్రాంతాలుగా స్పష్టంగా విభజించలేని పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా మహ్మదాలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్, జవహర్‌లాల్‌నెహ్రూ, పటేల్ సారథ్యంలోని భారత జాతీయ కాంగ్రెస్, బ్రిటిష్ వారందరినీ సంతృప్తిపరిచే విభజన ప్రణాళిక కూడా ఏదీ లేకపోయింది. వీలైనంత త్వరగాభారత జాతీయ కాంగ్రెస్, బ్రిటిష్ వారందరినీ సంతృప్తిపరిచే విభజన ప్రణాళిక కూడా ఏదీ లేకపోయింది. వీలైనంత త్వరగా భారత్‌ను విడిచి వెళ్లిపోవడమనే బ్రిటిష్ ప్రభుత్వ తక్షణావసరాల కారణంగా ఐక్యరాజ్య సమితి వంటి బయటి సంస్థల నిపుణులకు సరిహద్దు నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం లేకపోయింది. భారత్ వైస్రాయిగా పనిచేసిన లార్డ్ వేవెల్, అంతకుముందు 1947 ఫిబ్రవరిలో లార్డ్ లూయిస్ మౌంట్‌బాటెన్‌అప్పటికే ఒక సరిహద్దు రేఖను సిద్ధం చేశారు. రెండు దేశాలకు ఏయే ప్రాంతాలను అప్పగించాలో ఇదమిత్థంగా నిర్ధారించేందుకు 1947 జూన్‌లో సర్ సిరిల్ రాడ్ క్లిఫ్‌ను బెంగాల్, పంజాబ్ సరిహద్దు కమిషన్లు రెండింటికి ఛైర్మన్‌గా బ్రిటన్ నియమించింది. పంజాబ్‌లో ముస్లిం, ముస్లిమేతర మెజారిటీ ప్రాంతాలను వీలైనంత స్పష్టంగా విడదీస్తూ ఇరు ప్రాంతాల మధ్య సరిహద్దులను నిర్ధారించాల్సిందిగా కమిషన్‌కు సూచనలందాయి. 1947 జులై 8న ఢిల్లీలో అడుగు పెట్టిన రాడ్ క్లిఫ్ ఆగస్టు 12 నాటికి పూర్తిచేశారు. భారత్ గురించి ఏ మాత్రం తెలీకుండా చివరకు బెంగాల్, పంజాబ్ ప్రాంతాలు ఎక్కడ ఉంటాయో కూడా తెలీకుండానే రాడ్ క్లిఫ్ దేశ విభజనను పూర్తి చేయడం



విశేషం. భారత్ గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి, తనకు చెప్పిన పనిని చెప్పినట్లుగా చేయడం, అందుకు తనకున్న అవగాహనతో గీసిన గీతలు, నిర్ణయించిన హద్దులు, కోట్లాది మంది ప్రజల బతుకుల్ని, భవిష్యత్తును నిర్దేశించాయి. భారీ మారణహోమానికి కారణమయ్యాయి. జులై 8న భారత్ వచ్చాక రాడ్ క్లిఫ్‌కు సరిహద్దు నిర్ణయానికి కేవలం ఐదు వారాలు మాత్రమే ఇచ్చారు. అంత తక్కువ కాలవ్యవధి ఇవ్వడాన్ని ఆయన అభ్యంతరం పెట్టారు. కానీ ఆగస్టు 15న భారత్ నుంచి బ్రిటిష్ వారు వెళ్లిపోయేలోపే ఈ పని పూర్తవ్వాలని ఇరు వర్గాలూ పట్టుబట్టాయి. దాంతో మరో అవకాశం లేకపోయింది. ఈ తక్కువ డెడ్‌లైన్ షరతు మీదే మౌంట్‌బాటెన్ భారత వైస్రాయి పదవిని అంగీకరించారు. ఈ నిర్ణయాన్ని బ్రిటిష్‌వారు వెళ్లిపోవడానికి కేవలం రెండురోజుల ముందే తీసుకున్నారు. కానీ రాజకీయ కారణాలవల్ల ఆగస్టు 17 దాకా అంటే భారత్, పాకిస్థాన్లకు స్వాతంత్య్రం ఇచ్చిన రెండు రోజుల దాకా దాన్ని బయట పెట్టలేదు. రాడ్ క్లిఫ్ తన నియామకానికి ముందు భారత్‌ను ఒక్కసారి కూడా సందర్శించలేదు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి క్రిస్టోఫర్ బీమంటకు మాత్రమే పంజాబ్ జీవన విధానం, అక్కడి యంత్రాంగాన్ని గురించిన అవగాహన ఉంది. తన వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత ఉందని నిరూపించుకోవడానికి గాను కనీసం వైస్రాయి మౌంట్‌బాటెన్ కూడా కలవకుండా రాడ్ క్లిఫ్ పూర్తి దూరం పాటించారు. రాడ్ క్లిఫ్‌కు కేవలం నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో అనుకూలంగా గ్రామాలను విభజించడానికి జాగ్రత్తలు తీసుకునే అవకాశం చిక్కలేదు. ఆయన నిర్ధారించిన సరిహద్దు అస్తవ్యస్తమైంది. కొన్ని ప్రాంతాల మధ్య నుండి కాకనేరుగా వాటి మీదుగా వెళ్లింది. విభజన రేఖ ఒకేఇంట్లో కొన్ని గదుల్ని భారత్‌కు, మరికొన్ని గదుల్ని పాకిస్థాన్‌కు కూడా కేటాయిస్తూ సాగిన ఉదంతాలు కోకొల్లలుగా ఉండటం గమనార్హం. రాడ్ క్లిఫ్ తాను భారత్ నుంచి వెళ్లేముందు ఈ ప్రక్రియకు సంబంధించిన అన్ని పత్రాలనూ నాశనం చేశాడు. ఆయన స్వాతంత్య్రం దినం రోజునే భారత్ విడిచి వెళ్లిపోయాడు. తాను నిర్ణయించిన సరిహద్దులను సాధికారికంగా ప్రకటించడానికి కూడా ముందేదేశాన్ని వదిలాడు.విభజన అనంతరం సరిహద్దు రేఖల నిర్ణయాన్ని అమలు చేసుకోవాల్సిన బాధ్యత భారత, పాకిస్థాన్ ప్రభుత్వాలపై పడింది. 1947 ఆగస్టు 15న తాము సరిహద్దులకు ఏవైపుకు చెందామన్నది అక్కడి గిరిజనుల్లో చాలామందికి తెలియకపోవడాన్ని బట్టి ఎంత అవగాహనారాహిత్యంతో విభజించారో అర్థం చేసుకోవచ్చు. చివరికి విభజన అమలు సందర్భంగా ఉపఖండంలో దాదాపు 1.4 కోట్ల మంది ప్రజలు సొంత ఇళ్లను వదులుకున్నారు. బస్సులు, రైళ్లు, విమానాలు, కార్లు, లారీలు, ఎడ్లబళ్లు, ఇంకా అత్యధికులు కాలినడకన తమ సొంతవారితో కలిసి ఆవాసాన్ని వెతుక్కునేందుకు బయల్దేరారు. వారిలో చాలా మంది అవతలి పక్షం వారి చేతుల్లో హత్యకు గురయ్యారు.మరికొందరు ఆకలికి తాళలేక ప్రాణాలు విడిచారు. ఇంకా కొంతమంది ప్రాణాంతక వ్యాధులకు బలయ్యారు. ఈ మొత్తం ప్రక్రియలో మరణించిన వారి సంఖ్య కనీసం రెండు లక్షలనుంచి 20లక్షల దాకా ఉంటుందని అంచనా వేశారు. అంతిమంగా ఈ సరిహద్దు వివాదాలే భారత్,పాకిస్థాన్ మధ్య 1947, 1965,1971ల్లో యుద్ధాలకు కూడా దారితీశాయి. 1998 మేలో కూడా ఇరు దేశాలూ అణ్వాయుధ పరీక్షలు జరిపేందుకు 1999లో కార్గిల్ యుద్ధానికి కూడా అవే కారణమయ్యాయి.నాటి తొందరపాటు చర్యలతో అస్తవ్యస్త విభజన ఫలితంగా నేటికీ భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య వివాదాలు కొనసాగుతూ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థితి నెలకొని ఉంది. ●

# కృష్ణ జన్మభూమిలో కూల్చివేతలపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఉత్తరప్రదేశ్‌లోని మథురలో గత కృష్ణ జన్మభూమి సమీపంలో రైల్వే అధికారులు చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతలపై సుప్రీం కోర్టు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. పది రోజుల పాటు ఎలాంటి కూల్చివేతలు చేపట్టకుండా రైల్వే శాఖను ఆదేశించింది. దీనిపై కేంద్రానికి నోటీసులు జారీచేసిన సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. వందేభారత్ లాంటి అధునాతన రైల్వేల రాకపోకలకు వీలుగా మథుర నుంచి బృందావన్ వరకు 21 కిలోమీటర్ల స్ట్రెచ్‌ను నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఆగస్టు 9న కృష్ణ జన్మభూమి సమీపంలో ఉన్న అక్రమ కట్టటాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా కృష్ణ జన్మభూమి వెనకవైపు ఉన్న నయీ బస్తీలో ఇప్పటి వరకు 135 ఇళ్లను కూల్చివేశారు. అయితే ఇదంతా కుట్ర పూరితంగా చేస్తున్నారని ఆరోపించిన బస్తీ వాసులు దీనిపై కోర్టును ఆశ్రయించారు. కూల్చివేతలకు వ్యతిరేకంగా స్థానిక కోర్టులో పిటిషన్ వేశారు. అయితే యుపిలో న్యాయవాదుల ఆందోళన కారణంగా ఈ పిటిషన్‌పై విచారణ జరగలేదు. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ ప్రాంతంలో సగానికిపైగా ఇళ్లను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ బస్తీవాసులకు తాత్కాలిక ఊరటనిచ్చింది. పది రోజుల పాటు కూల్చివేతలు చేపట్టకుండా ఆదేశాలిచ్చింది. ఇదిలా ఉండగా, కృష్ణ జన్మభూమి-షాహీ ఈద్గా మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టులో శ్రీకృష్ణ జన్మభూమి ముక్తి నిర్మాణ్ ట్రస్ట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం త్వరలో విచారణ జరపనుంది.

# నెహ్రూ మ్యూజియం పేరుమార్పుపై కాంగ్రెస్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** నెహ్రూ మెమోరియల్‌మ్యూజియం లైబ్రరీ పేరును ప్రధానమంత్రుల మ్యూజిం లైబ్రరీ సొసైటీగా పేరు మార్చడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు.నెహ్రూ అన్నా, ప్రధానిగా నెహ్రూ ప్రాభవం అన్నా ప్రధానిమోడీకి భయం పట్టుకుందని అందుకే ఇపుడు నెహ్రూ మ్యూజియంను కూడా పేరు మారుస్తున్నారని ఆక్షేపించారు. తీన్‌మూర్తి మార్గ్‌లో ఉన్న నెహ్రూ మ్యూజియంను అధికారికంగా ప్రధానమంత్రుల మ్యూజియం, లైబ్రరీ సొసైటీగా మారుస్తున్నారు. జూన్‌లోనే పేరుమార్పుకోసం నిర్ణయం తీసుకున్నారు. బ్రిటిష్ కాలంనుంచి ఈభవనానికి పేరుంది. బ్రిటిష్ దళాల కమాండర్ ఇన్‌చీఫ్‌కునివాసంగా ఈభవనం వినియోగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ భవనం ప్రధానినెహ్రూ అధికారిక నివాసంగా మారింది. ఆయన మరణం అనంతరం ఈ భవనాన్ని ఒక లైబ్రరీ మ్యూజియంగా మార్చారు.అప్పటినుంచి అలాగే కొనసాగుతున్న ఈ భవనం పేరును నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతప్రధానమంత్రి సంగ్రహాలయను అక్కడ ఏర్పాటుచేసారు. మొత్తం అందరుప్రధానుల చరిత్ర, వారి కృషి కార్యాచరణను వివరించారు. నెహ్రూనుంచి నేటిప్రధాని మోడీవరకూ ఈ మ్యూజియంలో వివరాలను ఏర్పాటుచేసి గత ఏడాదే ప్రారంభించారు. ఈరోజునుంచి ప్రపంచ ప్రఖ్యాత నెహ్రూమ్యూజియం పేరును ప్రధానుల స్మారకమ్యూజియంగా



వెలుగులోకి వచ్చిందని కాంగ్రెస్ ఎంపి సీనియర్‌నాయకుడు జైరామ్‌రమేష్ ట్వీట్‌చేసారు. ప్రధానిమోడీ ఇపుడు సింగిల్ పాయింట్ అజెండాతో ఉన్నారని, తిరస్కరించడం, విధ్వంసంచేయడం, అవమానించడం, పాడుచేయడం వంటివాటిని అజెండాగా అమలుచేస్తున్నారన్నారు. ఎన్ పదాన్ని తొలగించి పి పదాన్ని వాడుతున్నారని పీ అంటే చిన్నతనంగాను, చిరాకుగాను భావించడమేనని జైరామ్‌రమేష్ ఎద్దేవాచేసారు. అయితే స్వాతంత్ర్యోద్యమ కాలంలో నెహ్రూ దేశానికి చేసిన సేవలను చెరిపివేయలేరని ప్రజాసామ్య, సెక్యూరల్, శాస్త్రీయ, సరళీకృత పునాదులు నిర్మించారని, వీటన్నింటిపైనా ఇపుడు మోడీ దాడులుచేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచంలోఒనే నెహ్రూ చరిత్ర నిలిచిపోతుందని భావితరాలకు ఆదర్శనీయంగా మారుతుందన్నారు. జైరామ్‌రమేష్ ట్వీట్‌పై బిజెపి ప్రతినిధి షెహజాద్‌పూనావాల్లా విడియోసందేశం విడుదలచేసారు. కాంగ్రెస్‌నేత చెప్పినట్లుగా పి అంటే ప్రజలు కాదని, పరివార్ అని పరివార్ అంటే గాంధీ కుటుంబమేనని ఎద్దేవాచేసారు. లాల్‌బహదూర్‌శాస్త్రినుంచి పివంఇ నరసింహారావువరకూ, హెచ్ దేవేగౌడనుంచి ఇందర్‌కుమార్ గుజ్రాల్‌వరకూ అందరుప్రధానులు కూడా దేశం అభ్యున్నతికి ఎన్నో సేవలందించారని, ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని అన్నారు. కేవలం ఒక కుటుంబంనుంచి వచ్చిన ప్రధాని పేరును తొలగించడంవల్లనే బాధపడిపోతోందని ఎద్దేవాచేసారు. అందరుప్రధానుల చరిత్రతోపాటు నెహ్రూ ప్రాభవాన్ని చేరిస్తే నీరసించిపోతుందని, లేగా నెహ్రూ గొప్పతనం తగ్గిపోతుందన్న దుగ్ధతోనే కాంగ్రెస్ ఈఆరోపణలుచేస్తోందని ప్రతివిమర్శలు చేసారు.

# చైనా చేతికి అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి రహస్యాలు!

**వాషింగ్టన్, ఆగస్టు 16:** తన ఇ-మెయిల్స్‌ను చైనా గూఢచారులు హ్యాక్ చేశారని ఎఫ్‌బిఐ వెల్లడించినట్లు అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు డాన్ బేకన్ వెల్లడించారు. దీంతో వ్యక్తిగత, ప్రచారానికి సంబంధించిన సున్నితమైన సమాచారం చోరీకి గురైనట్లు సోషల్ మీడియా వేదికగా ఆయన తెలిపారు. డేటా అంతా హ్యాక్ అయినట్లు ఎఫ్‌బిఐ తనను హెచ్చరించినట్లు బేకన్ పేర్కొన్నారు. దాదాపు నెల నుంచి చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ తన ఖాతాలను యాక్సెస్ చేసిందని తెలిపారు. తమ సాఫ్ట్‌వేర్‌లోని కొన్ని లోపాలను హ్యాకర్లు వినియోగించుకొంటున్నారని మైక్రోసాఫ్ట సంస్థ గత నెలలో ప్రకటించిన సమయంలో తన మెయిల్స్ కూడా హ్యాక్ అయినట్లు బేకన్ చెప్పారు. హ్యాక్ అయిన మెయిల్స్‌లో బ్యాంకింగ్, రాజకీయ వ్యూహాలు, విరాళాల సేకరణ ప్రచార కార్యక్రమాల వివరాలు ఉన్నట్లు వెల్లడించారు. 'ఈ సైబర్ ఆపరేషన్‌లో ఇతర బాధితులు కూడా ఉన్నారు. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వంతో మాకు స్నేహం లేదు. వారు చాలా ఎక్కువగా సైబర్ గూఢచర్యానికి పాల్పడుతున్నారు' అని బేకన్ అన్నారు. తైవాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వడం కారణంగా



చైనా తమను లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. అమెరికా ప్రతినిధుల మెయిల్ ఖాతాలకు లక్ష్యంగా చేసుకున్నట్లు గతంలోనూ కూడా కథనాలు వచ్చాయి. దేశ వాణిజ్య కార్యదర్శి గినా రైమోండో, చైనాలోని అమెరికా రాయబారి నికోలస్ బర్న్స్‌తో సహా సీనియర్ అధికారులకు సంబంధించిన వేలాది మెయిల్స్‌ను హ్యాక్ చేసిన విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. తాజాగా డాన్ బేకన్ చేస్తున్న ఆరోపణలను చైనా రాయబార కార్యాలయం తోసిపుచ్చింది. అగ్రరాజ్యం తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని, తైవాన్‌కు ఇటీవల ఆయుధాలను ఎగుమతి చేసి చైనా సార్వభౌమాధికారాన్ని భంగపర్చే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించింది.



# కేజ్రీవాల్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పుట్టిన రోజు ఆగస్టు 16. ఈ యేడాది ఆయన 56వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేజ్రీవాల్‌కు పలువురు రాజకీయ నేతలు బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ సిఎంకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేజ్రీవాల్ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలని ప్రధాని ఆకాంక్షించారు. అయితే మోడీ ట్వీట్‌కు కేజ్రీవాల్ బదులిచ్చారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఇక ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్, ఆదిత్య ఠాక్రే, రాజీవ్ శుక్లాతో తదితరులు కేజ్రీవాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మనీష్ సిసోడియాను మిస్ అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఈ రోజు నా పుట్టిన రోజు. చాలా మంది నాకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అందరికీ ధన్యవాదాలు. కానీ నేను మనీష్‌ను చాలా మిస్ అవుతున్నాను. ప్రస్తుతం అతను తప్పుడు కేసులో జైలులో ఉన్నారు. ఈ రోజు మనమందరం ప్రతిజ్ఞ చేద్దాం. భారత్‌లో పుట్టిన ప్రతి బిడ్డకు ఉత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడానికి మా శక్తి మేర ప్రయత్నిస్తాం. అది పటిష్ట భారత్‌కు పునాది వేస్తుంది. అది భారత్‌కు నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలనే మన కలను సాకారం చేసుకోవడంలో సహాయపడుతుంది. అది మనీష్‌ను కూడా సంతోష పరుస్తుంది' అని పేర్కొన్నారు. కాగా ఢిల్లీలోని ప్రభుత్వం అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై నియంత్రణ కోసం తీసుకొచ్చిన చట్టం కారణంగా కేజ్రీవాల్ సర్కార్, కేంద్ర ప్రభుత్వం మధ్య కొంతకాలంగా ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం విదితమే. ఇప్పటికే గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ బిల్లు- 2023' లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది. ఇక రాష్ట్రపతి సంతకంతో బిల్లు చట్టరూపం దాల్చనుంది.

# అమెరికా సైనికుడే

## మా శరణుకోరివచ్చాడు: ఉత్తరకొరియా

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 16:** ఉభయ కొరియాల మధ్య ఉన్న సంయుక్త గస్తీ నిర్వహణ ప్రాంతం నుంచి అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించిన అమెరికా సైనికుడు ట్రావిస్ టి.కింగ్‌పై ఉత్తరకొరియా ఆసక్తికర ప్రకటన చేసింది. అమెరికా సైన్యంలోని అమానవీయ ప్రవర్తన, జాతి వివక్ష కారణంగానే తాను సరిహద్దులు దాటి ఉత్తర కొరియాలోకి ప్రవేశించినట్లు ట్రవిస్ కింగ్ చెప్పాడని పేర్కొంది. ఈ మేరకు ఉత్తరకొరియా



తొలిసారి అమెరికా సైనికుడిపై అధికారిక ప్రకటన చేసింది. ట్రావిస్ ఉద్దేశపూర్వకంగానే ఉత్తరకొరియాలో నివసించేందుకు సరిహద్దులు దాటినట్లు ప్యాంగ్యాంగ్ దర్యాప్తు బృందాలు కూడా నిర్ధారించాయి. 'అతడు అమెరికా సైన్యంలో అమానవీయ పరిస్థితులు, వివక్షతో బాధపడిన ఉత్తరకొరియాలో ఉండేందుకు సరిహద్దులు దాటినట్లు దర్యాప్తులో తేలింది. అతడు డిపిఆర్‌కె (ఉత్తరకొరియా)లో లేదా మరేదైనా మూడో దేశంలో శరణార్థిగా ఉండేందుకు సానుకూలంగా ఉన్నాడు' అని పేర్కొన్నారు. అతడి విషయంలో ప్యాంగ్యాంగ్ ఏం నిర్ణయం తీసుకుందో మాత్రం వెల్లడించలేదు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన అతడిని విచారించి శిక్షిస్తారా అనే విషయంలో స్పష్టత లేదు. జులై 18వ తేదీన కొందరు సందర్శకుల బృందంతో కలిసి 23యేళ్ల ట్రావిస్ సంయుక్త గస్తీ ప్రాంతానికి చేరుకొన్నాడు. అక్కడి నుంచి అతడు ఉత్తరకొరియాలోకి పారిపోయాడు. అతడిని ఉత్తరకొరియా నుంచి విడిపించేందుకు ఐక్యరాజ్యసమితి కమాండ్ సాయంతో అమెరికా యత్నాలు చేస్తోంది. ఈ సంస్థే సరిహద్దు ప్రాంతాన్ని నిర్వహిస్తోంది. దీనికి ఉత్తరకొరియా సైనిక దళాలతో నేరుగా ఫోన్‌లైన్లు ఉన్నాయి. తాజాగా ఉత్తరకొరియా ప్రకటనపై పెంటగాన్ అధికారి మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను వాడి ట్రావిస్‌ను సురక్షితంగా ఇంటికి చేర్చడమే తమ ప్రాధాన్యమని తెలిపారు.

# ట్రిపోలి ఘర్షణల్లో 27 మంది మృతి

## 106 మందికి తీవ్ర గాయాలు

**ట్రిపోలి(లిబియా), ఆగస్టు 16:** రాజధాని నగరం ట్రిపోలిలో రెండు సాయుధ గ్రూపులమధ్య తలెత్తిన ఘర్షణల్లో 27 మంది చనిపోగా సుమారు వందమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. దేశ అత్యవసర సర్వీసుల విభాగం ఒక ప్రకటనచేస్తూ ఘర్షణల్లో 106 మంది గాయపడినట్లు తెలిపింది. రెండురోజులక్రితం ఈఘర్షణ ప్రారంభం అయింది 444 బ్రిగేడ్ కమాండర్ మహ్మద్ హంజాను అదుపులోనికి తీసుకున్నారు. ట్రిపొఒలిలోని ప్రధాన మిటిగా ఎయిర్‌పోర్టునుంచి ఆయన ప్రయాణించేందుకు వెళుతుండగానే ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ బ్రిగేడ్‌కు ప్రధానప్రత్యర్థిగా ఉన్న స్పెషల్ డిటరెన్స్ ఫోర్స్ ఎయిర్‌పోర్టులో హంజాను అదుపులోకి తీసుకుంది. హంజాను అదుపులోకి తీసుకోవడానికి గల కారణాలను



మాత్రం వెల్లడించారు. దీనితో ఒక్కసారిగా ఘర్షణలు వెల్లువెత్తాయి. ఘర్షణలు పెరిగి పెద్దవయి పోయాయి. ట్రిపోలిలో అన్ని మిలిటరీ కార్యకలాపాలను నిలిపివేయాలని మిలిటరీయూనిట్లను తమ బ్యారక్‌లకు పంపించేయాలన్న డిమాండ్ వస్తోంది. అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల విధ్వంసంపూఐ నివేదిక ఇవ్వాలని నేషనల్ యూనిటీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందుకు సంబంధించి పరిహారం కూడా చెల్లించాలనినిర్ణయించింది. ట్రిపోలిలో జరుగుతున్న ఘర్షణల సంఘటనలను అదుపులోకి తీసుకువచ్చామని, పరిస్థితి అదుపులో ఉందన్నారు.

# దేశ అభివృద్ధికి వాజ్‌పేయి గణనీయ కృషి

## వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ఇతర ప్రముఖ నేతలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి బుధవారం. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్ తదితరులు వాజ్‌పేయికి నివాళులు అర్పించారు. దేశరాజధాని ఢిల్లీలోని సదైవ్ అటల్ మెమోరియల్ పార్క్‌లో దివంగత నేత సమాధది వద్ద ప్రధాని, రాష్ట్రపతి పుష్పాంజలి ఘటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, వాజ్‌పేయి పెంపుడు కుమార్తె నమితా కౌట్ భట్టాచార్య వాజ్‌పేయి సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఎన్డీయే నేతలు కూడా అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులు అర్పించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ఆయనకు ఘన నివాళులు అర్పించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ట్వీట్ చేశారు. వాజ్‌పేయి నాయకత్వంలో భారతదేశం చాలా వృద్ధి చెందిందన్నారు. దేశాభివృద్ధికి ఆయన గణనీయంగా కృషి చేశారని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారని కీర్తించారు ప్రధాని నరేంద్ర మోడీ. అటల్ బిహారీ వాజ్‌పేయి 5వ వర్ధంతి సందర్భంగా అటల్ సమాధి వద్దకు బిజెపి నేతలు మాత్రమే కాకుండా ఎన్డీయే కూటమి నేతలు కూడా వచ్చారు. అనుప్రియా పటేల్, ప్రఫుల్ పటేల్, తంబిదురై, జితన్ రామ్ మాంఝీ, సుదేష్ మహతో, అగాథ సంగమ సహా ఇతర నేతలు వాజ్‌పేయి ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు. అయితే 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి వేదికపైనా ఎన్డీయే కూటమి ఐక్యత ప్రదర్శిస్తోంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 93 యేళ్ల వయసులో 6 ఆగస్టు 2018న తుదిశ్వాస విడిచిన విషయం విదితమే. చాలా కాలం పాటు అనారోగ్యంతో బెడ్‌కే పరిమితం అయిన ఆయన. ప్రాణాలు విడిచారు. అటల్ బిహారీ వాజ్‌పేయి 1998 నుంచి 2004 వరకు మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తిచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి బిజెపి అగ్ర నాయకులలో ఒకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. 2 సార్లు రాజ్యసభ ఎంపీగా, తొమ్మిది సార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన వాజ్‌పేయి, మూడుసార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మొట్టమొదటి అటల్ బిహారీ వాజ్‌పేయి 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు ఆ తర్వాత 1999లో 5 సంవత్సరాలు దేశ ప్రధానిగా ఉన్నారు.

# నుహ్ మత ఘర్షణల నిందితుడు, గో రక్షకుడు బిట్టూ అరెస్ట్

**చండీగఢ్, ఆగస్టు 16:** గురుగ్రామ్‌లోని నుహ్‌లో గత నెలలో రేకెత్తిన మత ఘర్షణల కేసులో బజరంగ్‌దళ్‌కు చెందిన గో రక్షకుడు బిట్టూ బజరంగీని పోలీసులు అరెస్టు చేశారు. బిట్టూ బజరంగీతో పాటు బజరంగ్‌దళ్ కార్యకర్త మోను మనేసర్ చేసిన కామెంట్ల కారణంగానే మత కలహాలు చెలరేగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఘర్షణలు జరిగిన 20 రోజుల తర్వాత ఫరీదాబాద్ సమీపంలో అతడిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి సిసిటివిలో రికార్డయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సివిల్ డ్రెసుల్లో తుపాకులు, చేతిలో కర్రలతో ఉన్న పోలీసులు ఛేజింగ్ అనంతరం నిందితుడిని పట్టుకున్నారు. అల్లర్లు రేకెత్తించడం, హింస,



బెదిరింపులు, ప్రభుత్వ పనికి అడ్డంకులు సృష్టించడం, ప్రభుత్వాధికారిని విధుల్లో అడ్డుకుని ఆయుధంతో దాడి చేయడం ఆరోపణలు నిందితుడు ఎదుర్కొంటున్నాడు.

# కోటలో వరుస ఆత్మహత్యలు.. మరో విద్యార్థి బలవన్మరణం

**కోటా, ఆగస్టు 16:** రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. మంగళవారం రాత్రి ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో ఈ యేడాదిలో ఇప్పటివరకు ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య 20కి చేరింది. ఈ నెలలో ఇది నాలుగోది కావడం ఆందోళన కలిగించే అంశం. బిహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన 18యేళ్ల వాల్మీకి జాంగిడ్, ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షకు సిద్ధమవుతున్నాడు. దానికోసం గత యేడాది కోటాలోని శిక్షణా కేంద్రంలో చేరాడు. ప్రవేశపరీక్షకు సిద్ధమవుతోన్న అతడు, మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే అతడి మృతికి గత కారణాలు తెలియాల్సి ఉంది. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ యేడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. ఈ క్రమంలోనే అక్కడ విద్యార్థుల ఆత్మహత్యలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 15 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడగా, ఈ యేడాది ఇప్పటికే ఆ సంఖ్య 20కి చేరడం విశేషం. అంతకు ముందు కూడా పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. వీటితో పాటు అనేక ఘటనల్లో విద్యార్థులు ఆత్మహత్యకు యత్నించిన సందర్భాలూ ఉన్నాయి. అయితే ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఆత్మ హత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

# కోర్టుల్లో లింగ వివక్షకు తావు లేకుండా

## సుప్రీంకోర్టు 'హ్యాండ్‌బుక్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** న్యాస్థానాల్లో కేసుల విచారణ, తీర్పుల్లో భాగంగా మహిళల పట్ల లింగ వివక్ష లేకుండా చూసే విషయంలో కీలక ముందడుగు పడింది. విచారణ సందర్భంగా మహిళల ప్రస్తావనలో వాడాల్సిన పదాలు, వాక్యాలకు సంబంధించి సుప్రీంకోర్టు ఓ హ్యాండ్‌బుక్‌ను విడుదలచేసింది. కోర్టు తీర్పుల సమయంలో అనుచిత పదాలు వాడకుండా ఉండేందుకు న్యాయమూర్తులకు తగు సూచనలు చేసింది. 'హ్యాండ్‌బుక్ ఆన్ కంబాటింగ్ జెండర్ స్టీరియోటైప్స్' పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పుస్తకాన్ని విడుదల చేశారు.



న్యాయస్థానాలు గతంలో ఇచ్చిన తీర్పుల్లో మహిళలను ప్రస్తావిస్తూ చేసిన అనేక అనుచిత పదాలను అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'కోర్టు తీర్పుల్లో మహిళలపై వివక్ష చూపే విధంగా వాడే పదాలు సరైనవి కావు, అయితే ఆ తీర్పులను విమర్శించడం ఈ పుస్తకం ఉద్దేశం కాదు. లింగత్వానికి సంబంధించి మూసపద్ధతులు ఎలా ఆచరణలో ఉన్నాయో చెప్పేందుకే ఈ పుస్తకం' అని జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. లింగ వివక్షకు నిర్వచనం, న్యాయాధికారుల్లో అవగాహన పెంచడమే ఈ హ్యాండ్‌బుక్ లక్ష్యమని జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. మహిళలపై మూసధోరణిలో వాడే పదాలను గుర్తించేందుకు న్యాయమూర్తులకు ఇది ఉపయోగపడుతుందన్నారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఇది అందుబాటులో ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు.

# రైల్వేప్రాజెక్టులకు రూ.32,500 కోట్లు

## కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 32,500 కోట్ల రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్‌సమావేశంలో రైల్వేశాఖలోని ఏడు కీలకప్రాజెక్టులకు అనుమతినిచ్చింది. నూరుశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఈప్రాజెక్టులు అమలవుతాయి. రైళ్ల రాకపోకల రద్దీని క్రమబద్ధీకరించి మల్టీ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదనలున్నాయి. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లోని 35 జిల్లాలపరిధిలో ఈ కొత్త ప్రాజెక్టులుంటాయి. ఉత్తరప్రదేశ్ బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలపరిదిలో మొత్తం 2339 కిలోమీటర్లమేర ఈప్రాజెక్టులు అమలవుతాయి. ఈ ప్రాజెక్టులవల్ల 7.06 కోట్ల పనిదినాలు కార్మికులకు కల్పించవచ్చుని కేబినెట్ తెలిపింది. గోరఖ్‌పూర్ కంటోన్మెంట్ వాల్మీకినగర్ ట్రాక్ డబ్లింగ్, సోన్‌నగర్; అండల్ మల్టీట్రాకింగ్ప్రజెక్టు, నెర్గుండి బారంగ్ ఖుర్దారోడ్ విజయనగరం, ముద్ఖేడ్, మేడ్చల్, మహబూబ్‌నగర్ ధోన్ డబ్లింగ్‌పనులు, గుంటూరు బీబీనగర్ డబ్లింగ్, చోపాన్ చునార్ డబ్లింగ్, సమాఖియాలి, గాంధీధామ్‌వద్ద లైన్ల ట్రిప్లింగ్ వంటి వాటికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టువల్ల ఆహార ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, సిమెంట్; ఫ్లైయాష్, ఇనుము, శుద్ధిచేసిన ఉక్కు, క్లింకర్లు, ముడిచమురు, లైమ్‌స్టోన్, వంటనూనెలు వాటి రవాణా సులభతరం అవుతుంది.

# హిమాచల్, ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి, 66 మంది మృతి



**డెహ్రాడూన్, ఆగస్టు 16:** ఉత్తరాదిన వర్షాలు, వరదలు మరోసారి ముంచెత్తుతున్నాయి. వీటికి తోడు కొండచరియలు విరిగిపడడంతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 66 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. వారిని రక్షించడానికి, శిథిలాల నుంచి మృతదేహాలను బయటకు తీయడానికి సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో అత్యధిక మరణాలు సంభవించాయని, ఈ నెల 13న భారీ వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి 60 మంది మరణించారని ఆ రాష్ట్ర సిఎం సుఖ్విందర్ సింగ్ సుఖు తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో మరో నాలుగు రోజుల్లో ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనావేసింది. దాంతో ప్రజలంతా బిక్కుబిక్కుమంటున్నారు. కాగా సిమ్లా, జోషిమఠ్‌లో ఇళ్లు నేలకూలి అధిక ప్రాణనష్టం జరుగుతోంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో శిథిలాల నుంచి మూడు మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. సిమ్లాలో కూలిన శివాలయం శిథిలాల నుంచి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. నగరంలో కొండచరియలు విరిగిపడడంతో తాజాగా మరో ఇద్దరు మరణించారని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరం కారణంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు విద్యాశాఖ సెలవు ప్రకటించింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీతో పాటు పోలీసులు సమ్మర్‌హిల్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లను తిరిగి ప్రారంభించాయని సిమ్లా డిప్యూటీ కమిషనర్ ఆదిత్య నేతి తెలిపారు.

# వరదప్రాంతాల్లోపర్యటించాలని మంత్రులకు పంజాబ్ సిఎం ఆదేశం

**ఛండీఘర్, ఆగస్టు 16:** వరద పీడితప్రాంతాల్లోపర్యటించి ప్రజలకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల అమలుతీరును పరిశీలించాలని పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ తన కేబినెట్‌మంత్రులను ఆదేశించారు. రక్షణ,పునరావాస కార్యక్రమాలపై నివేదిక ఇవ్వాలనికోరారు. హోషియార్‌పూర్, రూప్‌నగర్, గురుదాస్‌పూర్ జిల్లాల్లో తీవ్రంగా వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. వీటికితోడు భారీ వర్షాలతో వరదలు మరింత ఉధృతం అయ్యాయి. హోషియార్‌పూర్,రూప్‌నగర్, గురుదాస్‌పూర్‌జిల్లాలు భాక్రా, పాంగ్ రిజర్వాయర్లనుంచి అదనపు నీరు రావడంతో ఈజిల్లాలు వరదనీటితో నిండిపోయాయి. సట్లెజ్‌నదిపై ఉన్న భాక్రా డ్యామ్, బియాస్‌నదిపై ఉనన పాంగ్ డ్యామ్‌లు రెండూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. భారీ వర్షాలకు ఈరెండు డ్యామ్‌లనుంచి వరదనీరు వెల్లువలా వచ్చిపడింది. అధికారులు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో రక్షణ చర్యలుప్రారంభించారు. ముఖ్యమంత్రిమాన్ తన మంత్రులను ఈ వరదపీడితప్రాంతాల్లో పర్యటించాలని, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను పర్యవేక్షించాలని సూచించారు. అలాగే గురుదాస్‌పూర్, అమృత్‌సర్, హోషియార్‌పూర్; కపర్తులా, తరన్‌తరన్ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల



వాసులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. డ్యామ్‌లనుంచి నీరు విడుదలయిన త్వాత లోతట్టుప్రాంతాల్లోకి వస్తుందని, అనేక గ్రామాలు బియాస్, సట్లెజ్‌నది పరీవాహకప్రాంతంలోమునిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. కేబినెట్‌మంత్రులు హర్భజన్‌సింగ్, బ్రామ్‌శంకర్ జింపా తాండా ఉర్మార్, హోషియార్‌పూర్ జిల్లాల్లో పర్యటించి వరదపరిస్థితిని పరిశీలించారు.

# మంత్రిపై ఆరోపణలు చేసిన మహిళాకోచ్ సస్పెన్షన్

**ఛండీఘర్, ఆగస్టు 16:** హర్యానా మంత్రి సందీప్‌సింగ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులు చేసిన మహిళా కోచ్‌ను విధులనుంచి సస్పెండ్‌చేసారు. నియమ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించారని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హర్యానా క్రీడల విభాగం డైరెక్టర్ యశేంద్రసింగ్ ఈనెల 11వ తేదీ ఈ ఉత్తర్వులు జారీచేసారు. అయితే సస్పెన్షన్‌కు అసలు కారణం మాత్రం వివరించలేదు. అయితే అధికార వర్గాలు మాత్రం ఆమను సస్పెన్షన్‌లో ఉంచడానికి కారణం క్రమశిక్షణా రాహిత్యమని, విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆమె పేర్కొన్నారు. జూనియర్ అథ్లెటిక్‌కోచ్ సేవలు సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లోపేర్కొన్నారు. సస్పెన్షన్‌కాలంలో నిబంధనల ప్రకారం



ఆమెకు రావాల్సిన అలవెన్సు అందుతుందని పేర్కొన్నారు. తనను విధులనుంచి తొలగించినాకూడా తాను తనకు జరిగిన అన్యాయంపై పోరాటంచేస్తానని మహిళా కోచ్‌ప్రకటించింది. సస్పెన్షన్‌పై కోర్టుకు వెళతానని ప్రకటించింది. మీడియాకు మొత్తం తెలుసునని, తన సస్పెన్షన్‌కు కారణం కూడా చెప్పలేదన్నారు. నేను ఏ ఒక్కరి బానిసను కాదని, ఒక్క అడుగు కూడా వెనక్కి వేయనని, నన్ను విధులనుంచి తొలగించినా సరే తన హక్కులకోసం పోరాటంచేస్తానని ఆమె ప్రకటించింది. హాకీ ఇండియా మాజీకెప్టెన్, మొదటిసారి ఎమ్మెల్యే అయిన సందీప్‌సింగ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఈ మిహిళాకోచ్ ఆరోపించింది. గత ఏడాదే ఐపిపి 354, 354ఎ, 354బి, 342, 506 సెక్షన్లకింద మంత్రిపై కేసులు నమోదు చేసారు. తర్వాతపోలీసులు ప్రత్యేక దర్యాప్తుబృందం సిట్‌ను నియమించారు. సింగ్ తనకు కేటాయించిన క్రీడల శాఖను వదులుకున్నారు. నైతికంగా మంచిది కాదనే తాను వదులుకున్నట్లు తెలిపారు.

# 9నెలలు ఆగితే.. అమరావతే మన రాజధాని

## అధికారంలోకి రాగానే పెట్టుబడుల వరద

## అమరావతితోపాటు మొత్తం 13 జిల్లాల్లో సమూలమైన అభివృద్ధి

## మొదటి 100 రోజుల్లోనే విశాఖకు ఐటి కంపెనీలను రప్పిస్తాం

## 'హలో లోకేష్'లో యువతను ఉద్దేశించి నారా లోకేష్

**అమరావతి, ఆగస్టు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధికారంలోకి వచ్చాక కేజీ నుంచి పీజీ విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన చేస్తామని, చదువు పూర్తయ్యేటప్పటికీ రెడీ టు జాబ్ యువతను తయారుచేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలుచేసి విద్యార్థుల కష్టాలకు చెక్ పెడతామన్నారు. ఇప్పటికే ఆయా సంస్థల్లో ఉండిపోయిన 2లక్షల మందికి చెందిన సర్టిఫికెట్లు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా విద్యార్థులకు ఇప్పిస్తామని లోకేష్ హామీనిచ్చారు. 'యువగళం' పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర బుధవారం 187వ రోజుకు చేరుకుంది. ఇప్పటిదాకా ఆయన 2,486 కిమీ పాదయాత్రచేశారు. కాగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన పాదయాత్ర సాగుతోంది. కాగా బుధవారం సాయంత్రం యర్రబాలెంలో 'హలో లోకేష్' కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తమ భవిష్యత్తుపై యువత వ్యక్తం చేసిన సందేహాలకు లోకేష్ స్పష్టమైన సమమాధానాలిచ్చారు.. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.. లోకేష్ మాట్లాడుతూ, 9 నెలలు ఆగితే అమరావతే మన రాజధాని అవుతుందన్నారు. దేశం మొత్తం మన ఎపివైపు చూసేలా చంద్రబాబు తయారుచేస్తారన్నారు. అమరావతితోపాటు మొత్తం 13 జిల్లాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పామని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాబట్టేందుకు తమ వద్ద చంద్రబాబు అనే బ్రాండ్ ఉందన్నారు.. ఆ బ్రాండ్‌తోనే గతంలో కియా, టిసిఎల్, ఫ్యాక్స్‌కాన్, సెల్‌కాన్ వంటి ప్రఖ్యాత పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు.. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ప్రజారాజధాని అమరావతిని పూర్తిచేస్తామని తెలిపారని, రాష్ట్రంలో ఉద్యోగాల్లేక తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఉన్న యువత గళాన్ని సైకో ప్రభుత్వానికి విన్పించేందుకు యువగళం పాదయాత్ర ప్రారంభించానని అన్నారు. తప్పుచేయలేదు కాబట్టే ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్నానని అన్నారు. గత నాలుగేళ్లుగా యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారని అన్నారు.. విశ్వవిద్యాలయాల్లో రాజకీయ జోక్యాన్ని తొలగించి, విద్యాప్రమాణాల పెంపుదలకు కృషిచేస్తామన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక కేజీ నుంచి పీజీ విద్యావ్యవస్థలో సమూలమైన ప్రక్షాళన చేస్తామన్నారు. రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు.. రాబోయే ఎన్నికల్లో యువతకు 40శాతం సీట్లు ఇవాలన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామన్నారు.. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదలచేసి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేస్తామన్నారు.. యుపిఎస్‌సి మాదిరి ఎపిపిఎస్సీని పటిష్టపరిచి , నిర్ణీత సమయాల్లో ఉద్యోగాలకు పరీక్షలు, ఇంటర్వ్యూలు, నియామకాలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.. మహిళలకు అన్యాయం జరిగితే గన్ కంటే ముందు వస్తానన్న జగన్.. రాష్ట్రంలో ప్రతిరోజు మహిళలపై దాడులు, మానభంగాలు జరుగుతుంటే ఎందుకు వెళ్లలేదు? అని ప్రశ్నించారు.. లేని దిశ చట్టం కారణంగానే కామాంధులు రోడ్లపై ధైర్యంగా తిరగగలుగుతున్నారని అన్నారు. తెదేపా వచ్చాక మహిళల వంక చూడాలంటేనే భయపడేలా చట్టాలను కఠినంగా అమలుచేస్తామన్నారు.. గత నాలుగేళ్లుగా యువత ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు.. ఏపిలో ఉద్యోగాల్లేక పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్తున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.. చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రం మళ్లీ గాడిలో పడుతుందన్నారు.. అంతిమంగా పేదరికం లేని రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని లోకేష్ తెలిపూఆరు. 186 రోజులు, 7 ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 2,500 కి.మీ మేర యువగళం పాదయాత్ర సాగిందని, ఈ యాత్రలో నాకు రెండు స్పష్టంగా కనబడుతున్నాయన్నారు. చంద్రబాబు పరిశ్రమలకు, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. ఫాక్స్‌కాన్, కియా, హెచ్‌సిఎల్, టిసిఎల్, అపోలో వంటి 40వేల పరిశ్రమలు రావటంతో రాష్ట్రంలోని యువతకు 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. జగన్ విధ్వంసానికి, గంజాయికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. బూమ్‌బూమ్, ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్‌కు జగన్ అంబాసిడర్ అన్నారు. దేశంలోనే తొలిసారిగా ఫాక్స్‌కాన్ ఎపికి తీసుకొస్తే దాన్ని తెలంగాణకు తరిమేశారన్నారు. అత్యధికంగా రాష్ట్రానికి పన్నులు చెల్లించే అమర్‌రాజాను కూడ పక్కరాష్ట్రానికి తరిమారని అన్నారు. రాష్ట్రంలోని భారీ పవర్‌కట్‌లతో పరిశ్రమలు కూడ నష్టపోతున్నాయని తెలిపారు. జగన్ పాలనలో మన రాష్ట్రం జోక్ ఆఫ్ ఇండియాగా మారిందని దుయ్యబట్టారు.. రాష్ట్రాన్ని అందరూ ఎగతాళి చేస్తున్నారని అన్నారు. యువతకు నేను 5 ప్రశ్నలు వేస్తున్నానని, మీకు నెలకు రూ.5వేల జీతం వచ్చే ఉద్యోగం కావాలా? రూ.50వేలు వచ్చే ఉద్యోగం కావాలా?, బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ లాంటి పరిశ్రమలు కావాలా? కియా, ఫాక్స్,హెచ్‌సిఎల్ వంటి పరిశ్రమలు కావాలా?, ఎపి జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియా కావాలా?, గంజాయి కేపిటల్ ఆఫ్ ఇండియా కావాలా?,

ఇక్కడి యువతకు పక్క రాష్ట్రాల్లో ఉద్యోగాలు కావాలా? లేక ఉద్యోగాల కోసం ఇక్కడకు వచ్చే రాష్ట్రం కావాలా?, రాజధాని లేని రాష్ట్రం కావాలా?.అమ్మలాంటి అమరావతి రాజధాని ఉన్న రాష్ట్రం కావాలా?అని యువతనుద్దేశించి ప్రశ్నించారు. సమాజంలో మనం కోరుకునే మార్పు రావాలనుకునేవారు ..ఆ మార్పు ముందు మనంలో రావాలని గాంధీ అన్నారని, మీరు ఏమార్పు కోరుకుంటున్నారో ఆ మార్పు కోసమే వచ్చే ఎన్నికల్లో మీరు ఓటేయాలని అన్నారు.

ఒక ఆంధ్రుడిగా నేను బాధపడుతున్నానని, తలదించుకునే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు, భూదందాలు జరుగుతున్నాయని, పక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు సిఎం అయితేనే దారితప్పిన రాష్ట్రం గాడిలో పడుతుందని అన్నారు. అనంతరం హాలో లోకేష్' కార్యక్రమంలో యువతీయువకులు, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలు, సందేహాలకు లోకేష్ సమాధానాలిచ్చారు.



# స్త్రీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు




## దర్శిలో జరిగిన మహిళపై దాడి కేసులో పోలీసులు చర్య - దర్శి మండలం బొట్లపాలెం

## ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ మలికాగర్గ్ - నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

**ఒంగోలు క్రైమ్, ఆగస్టు 16, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా స్త్రీలను వేధించడం, అల్లరి చేయడం, దాడి చేయడం వంటి చర్యలకు అల్లరి మూకలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మలికాగర్గ్ హెచ్చరించారు. దర్శి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఘనటపై జిల్లా ఎస్పి జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. దర్శి మండలం బొట్లపాలెంలో మహిళలపై దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్షపడే విధంగా పూర్తి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా మహిళలపై దాడులకు పాల్పడితేసహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎస్సీ కాలనీ బొట్లపాలెం గ్రామం దర్శి మండలంకు చెందిన కామునూరి మమౌని ఫిర్యాదు మేరకు మేరకు ముద్దాయిలు గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, గంగిరెడ్డి పుల్లమలను దోషులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఆగష్టు 15 రాత్రి ఫిర్యాది తన తల్లి కలిసి బజారులోని సాగర్ నీళ్ల కుళాయి వద్దకు వెళ్లి మంచి నీళ్లు పట్టుకుంటుండగా ముద్దాయిలు ఇద్దరు చేతుల్లో కత్తులు, కారం పట్టుకుని వారి వద్దకు వెళ్లి పుల్లమ్మ తన చేతిలోని కారం ఫిర్యాది ముఖం మీద చల్లి, గట్టిగా పట్టుకొనగా, బ్రహ్మారెడ్డి ఫిర్యాది తల్లిని కాళ్ళు, చేతులతో కొట్టుతుండగా ఆమె తప్పించుకుని ప్రక్కకు పోయినట్లు, అప్పుడు బ్రహ్మారెడ్డి ఫిర్యాదిని జుట్టుపట్టుకుని లాగి క్రిందపడవేసి గుండెలపై కూర్చొని, కత్తితో పొడవగా చేయి అడ్డం పెట్టగా, చేతి మధ్య వ్రేలికి రక్తగాయం అయినట్లు, అక్కడి నుంచి ఫిర్యాదిని కాళ్లు చేతులతో కొట్టుకుంటూ, బూతులు తిట్టుకుటూ మా పిల్ల కావాలా అంటూ బ్రహ్మారెడ్డి వాళ్ళ ఇంటి వరండాలోకి లాక్కెల్లి చంపాలనే ఉద్దేశంతో ఇనుప రాడ్డుతో తలపై తీవ్రంగా కొట్టాడు. చంపుతామని తాడుతో కాళ్ళు, చేతులు కట్టి వేసి గొడ్డలి వెనుక భాగంతో కొట్టి చంపేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తమ్ముడు అయిన సాయిరాం, ముద్దాయిల కుమార్తె భార్గవిలు ప్రేమించుకుని, ప్రేమ వివాహం చేసుకుని రక్షణ కొరకు మార్చి 2వ తేదీన జిల్లా ఎస్పీని కలవగా ఎస్పీ వారి అభ్యర్ధనను దర్శి పోలీసుస్టేషన్‌కి విచారణ కొరకు పంపించారు. భార్గవి తల్లిదండ్రులు ఎస్పీని కలిసి దర్శి పోలీసు స్టేషన్‌కు రాగా ఎస్పీ ఉత్తర్వులు మేరకు దర్శి ఎస్సై వాయిస్ కాల్‌లో భార్గవిని ఆమె తల్లిదండ్రులతో మాట్లాడించగా, భార్గవి తను సాయిరాంతోనే కలిసి ఉంటానని చెప్పింది. ఈ విషయమై ఇద్దరి తల్లిదండ్రులను పిలిపించి, భార్గవి తల్లిదండ్రులైన ముద్దాయిలను, సాయిరాం తల్లి అయిన అనురాధను మార్చి 3వ తేదీన దర్శి తహాశీల్దార్ వద్ద ఎలాంటి గొడవలు పడకుండా ఉండుటకు గాను బైండోవర్ చేయడమైంది. ఈక్రమంలో ముద్దాయి గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, అతని భార్య పుల్లమ్మ తన కూతుర్ని పెళ్లి చేసుకున్న జక్కుల సాయిరాం అక్క కామునూరి మౌనిక, వారి అమ్మ జక్కుల అనురాధ మీద విచక్షణా రహితంగా దాడి చేసి,

పెట్రోల్ పోసి ఆమెను చంపాలనే ప్రయత్నించగా, అదే సమయంలో మౌనిక తల్లి అనురాధ డయల్ 112కు ఫోన్ చేయగా, పోలీసు కంట్రోల్ ఒంగోలు వారి సహాయంతో దర్శి ఎస్సై రామకృష్ణ వెంటనే స్పందించి సకాలంలో ఆమెను రక్షించి, పోలీసు వాహనంలో ఎక్కించుకుని దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. ఈ కేసును వెంటనే చేదించి ముద్దాయిలను అరెస్టు చేసిన దర్శి డీఎస్పీ టి.అశోక్‌వర్ధన్‌ని దర్యాప్తుకు సహకరించిన దర్శి సీఐ జే.రామకోటయ్యని, సకాలంలో స్పందించి ఫిర్యాది దారులు యొక్క ప్రాణాలను కాపాడిన దర్శి ఎస్సై డి.రామకృష్ణని, హోంగార్డులు ఎస్‌కే మౌలాలి, ఏ.సుభాని, సెంట్రీపీసీ కే.కిరణ్, మహేష్‌లను, పీసీఆర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అభినందించి రివార్డులను అందజేశారు.

# దేశ విభజనతో భారత్‌కు తీవ్రగాయం

## - రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ

**చిత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన రోజున జరిగిన దేశ విభజనతో భారతదేశానికి తీవ్రగాయం అయ్యిందని రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. చిత్తూరు విజయం కళాశాలలో బుధవారం దేశ విభజన గాధ అనే అంశంపై జరిగిన చర్చగోష్టిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడానికి ముందు భారతదేశం 76 లక్షల చదరపు కిమీ భూభాగం వుండగా దేశ విభజన అనంతరం 32 లక్షల చదరపు కిమీకు తగ్గిందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించడానికి పూర్వం శ్రీలంక, బర్మా, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్, మయన్మార్ వంటి దేశాలు భారత్‌తో కలిసి వుండేవన్నారు. ప్రస్తుతం సైతం ఈ దేశాలు భారత్‌తో మైత్రి సంబంధాలు పెంపొందించుకోవడం కోసం ఉవ్విళ్ళుఊరుతున్నాయన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 90 సంవత్సరాలు పోరాడి దాదాపు 3.50 లక్షల మంది బలిదానం అయితే స్వాతంత్ర్యం లభించిన అనంతరం జరిగిన విభజన సందర్భంగా దాదాపు 4 లక్షల మంది అన్యాయానికి గురయ్యారన్నారు. 1948లో పాకిస్తాన్ కాశ్మీర్‌లో కొంత భాగం ఆక్రమించుకొందని, 1962లో చైనా కొంత భాగం ఆక్రమించుకొన్నదన్నారు. ప్రతి వ్యక్తిలోనే దేశభక్తి భావనలు నెలకొని వుండాలని, దేశ సరిహద్దుల్లో వున్న జవాన్లు బలిదానాలను గుర్తు చేసుకొని దేశంలోని పౌరులు పూర్తి క్రమశిక్షణతో వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, జిల్లా బిజెపి ఇన్‌ఛార్జీ రఘురాంరెడ్డి, బిజెపి నాయకులు చాంద్‌భాషా, రెహమాన్‌రెడ్డి, ముస్తాన్, కడియాల సురేష్, రామ్‌భద్ర, హరిబాబుచౌదరి, పాండియన్ పాల్గొన్నారు.

# మేయర్ ఓటు గల్లంతు

## ఓటు రద్దు చేయడంతో రోడ్డెక్కిన ప్రథమ పౌరుడు - కలెక్టరుకు రాతపూర్వక ఫిర్యాదు




**కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 16, ప్రభాత వార్త :** కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య ఓటు గల్లంతయింది. 2020లో కర్నూలు నగరంలో ఓటరుగా ఉన్నా ఆయన కార్పొరేటర్‌గా పోటీ చేసి మేయర్ పదవి దక్కించుకున్నాడు. ప్రస్తుతం ఆయన ఓటు ఓటరు జాబితాలో కనిపించడం లేదు. ఇది ఎవరు చేశారు అనే విషయంపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం ఓటర్ జాబితా సవరణల్లో మొదటి పౌరుడైన తన పేరుకే ఇలాంటి పరిస్థితి తీసుకొస్తే... ఇక సాధారణ ఓటర్ల పరిస్థితి ఏంటని నిలదీశాడు. అయితే ఒక దశలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమేనని... తమ ప్రభుత్వం నియమించిన అధికారులే జిల్లాలో పనిచేస్తున్నారని... వారి ఆధ్వర్యంలోనే తన ఓటు గల్లంతయిందని ఆయన మరిచిపోయారా... లేక మరో అసంతృప్తిని ఈ విషయంలో బయటపెట్టాడా... అనే విషయం పై ఇంకా స్పష్టత రాలేదు. ఏది ఏమైనా కర్నూలు నగర మేయర్ ఓటు గల్లంతుపై గందరగోళం జరుగుతుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేయరు రామయ్య కర్నూలు నగరంలో నివాసముంటున్నాడు. ఆయన మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో కర్నూలు కలెక్టర్ డాక్టర్ సృజన నివాసానికి చేరుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో అంత హుటాహుటిన ఆయన అక్కడికి ఎందుకు వచ్చారు అనే విషయంలో మీడియాను అనుమతించలేదు. మేయరు రామయ్య సాధారణంగా తన ఓటు ఆన్లైన్లో చెక్ చేసుకున్నాడు. ఆన్లైన్లో తన ఓటు చూపించకపోవడంతో టెక్నికల్ ప్రాబ్లం అయి ఉంటుందని ఆఫీస్ స్టాఫ్ కు ఓటర్ కార్డ్ ఇచ్చి చెక్ చేయమని చెప్పాడు. వారు చెక్ చేసి ఓటరు జాబితాలో ఓటు లేదని తీసేసారని స్పష్టం చేశారు. ఈ విషయం తన నివాస ప్రాంతానికి సంబంధించిన బిఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్) మరియు ఓటరు జాబితా సవరణ చేసే ఇతర ప్రభుత్వ సిబ్బందిని పిలిపించి ప్రశ్నించాడు. అందరూ తెలియదని సమాధానం ఇచ్చారు. దీంతో చిరెత్తుకొచ్చిన మేయర్ అసలు ఓటు రద్దు చేయాలంటే స్పష్టమైన ఆధారం ఉండాలి కదా.. అలాంటి ఆధారం ఉందా అంటూ వారిని నిలదీశాడు. వారు ఎలాంటి ఆధారం లేదని సమాధానం ఇచ్చారు. ఎవరైనా రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారా ? అంటూ ప్రశ్నించాడు. అందుకు ఎలాంటి సమాధానం లేదు. దీంతో మేయర్ మండల స్థాయి, నగర స్థాయి అధికారులను ప్రశ్నించాడు. ఎవరి దగ్గర ఖచ్చితంగా సమాధానం రాలేదు. దీంతో ఆయన ఆపై అధికారులను ప్రశ్నించాడు. వారు ఎందుకు రద్దయింది.. ఎలా రద్దయింది అన్న విషయం చెప్పలేకపోయారు. దీంతో రామయ్య సరాసరిన కలెక్టర్ డాక్టర్.సృజన అపాయింట్మెంట్ తీసుకొని ఆమె బంగ్లాకు చేరుకున్నారు. ఆమెను కలిసి విషయం వివరించడంతో పాటు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ బయట మీడియాతో మాట్లాడుతూ తాను నగరానికి ప్రథమ పౌరుడని తనకే ఇలాంటి పరిస్థితి వస్తే ఇతరుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించాడు. ఇందులో అధికారుల నిర్లక్ష్యమా.. వైఫల్యమా.. నిగ్గు తేలాల్సిన అవసరం ఉందన్నారు. అదే క్రమంలో టిడిపి పార్టీ వ్యక్తులు తనపై కుట్ర చేసి తన ఓటును తీయించి ఉంటారని ఆరోపించారు. ఏది ఏమైనా ఓటరు సవరణ సరిగ్గా జరగడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా అధికార పార్టీ నాయకుడైన మేయర్ రామయ్య ప్రభుత్వ యంత్రాంగంపై ఆరోపణలు చేయడంతో అధికారులతో పాటు అధికార పార్టీ నేతలు కూడా ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. కాగా కర్నూలు జిల్లాలో ఓటరు సవరణ వ్యవహారం అక్రమాలతో కూడుకున్నదని మేయర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఖచ్చితంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరి ఓటరు జాబితాలో అక్రమాలు జరగడంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తారా... లేక రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పందించి జిల్లా కలెక్టర్ సహా జిల్లా యంత్రాంగంపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా... అనే చర్చ జరుగుతుంది.

# ఇది రైతు ప్రభుత్వం, రైతులకు అన్యాయం జరుగదు

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రైతురాజ్యంలో రైతులకు ఏనాడు అన్యాయం జరుగదని, వారి సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా అనేక పథకాలను అమలుపరుస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఉదయభాను మీడియాకు సమాచారం తెలియజేస్తూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పోలంపల్లి మునేరు వద్ద తువ్వకాల్వకు దాదాపు 38 గండ్లు పడ్డాయని దీనికి సంబంధించి రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అన్నారు. తమ కృషితో ఇప్పటికే జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారన్నారు. గండ్లు పూడ్చే పనులు గత మూడు రోజులుగా జరుగుతున్నాయని, జగ్గయ్యపేట-నందిగామ నియోజకవర్గాల పరిధిలోని మునేటి ఆయకట్టు కిందగల 26 వేల ఎకరాల రైతులు నిరభ్యంతరంగా వరినాట్లు వేసుకోవచ్చుని, పంట చేతికి అందేవరకు సాగునీరు పుష్కలంగా అందించటం జరుగుతుందని వివరించారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వారు ఈమునేటి సమస్యను రాజకీయంగా వాడుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులను తప్పుదారి పట్టించాలని పుకార్లు లేవదీస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను-విమలాభాను దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వేడుకలు పూర్తిచేశారు. పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద జరిగినవేడుకల్లో సామినేని విమలాభాను ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని విమలాభాను ఆధ్వర్యంలో నిర్వహించారు. 15వ రోజూ కొనసాగిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, నిరాశ్రయులు దాదాపు 850 మంది భోజనంచేసి తమ క్షుద్భాధను తీర్చుకున్నారు.

# తెలుగు రాష్ట్రాలు సహా మరో ఏడు రాష్ట్రాల్లో రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు

## - దేశవ్యాప్తంగా రూ.32,512 కోట్ల రూపాయల అంచనాలతో

## - 2,339 కిలోమీటర్లతో నూతన రైల్వే వ్యవస్థ నిర్మాణానికి కేంద్రం ఆమోదం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త** భారతీయ రైల్వే ఆధునిక చరిత్రలో కేంద్ర ప్రభుత్వం నూతన శకానికి ఆమోద ముద్ర వేసింది. దేశంలో ప్రస్తుతం ఉన్న రైలు మార్గాలకు అదనంగా రాబోయే రోజుల్లో ప్రజల, సరుకు రవాణా అవసరాలకు అదనంగా మరో 2,339 కిలోమీటర్ల మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు రూ.32,512 కోట్ల రూపాయల అంచనాలతో చేపట్టేందుకు నిర్ణయించింది. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కెబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించడం శుభపరిణామం, ప్రధాన మంత్రి గత-శక్తి జాతీయ ప్రాజెక్ట ప్రణాళిక అమలులో భాగంగా.. భారతీయ రైల్వేలో ప్రస్తుతం ఉన్న వ్యవస్థకు అదనంగా ఉత్తర ప్రదేశ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిషా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ మొత్తం తొమ్మిది రాష్ట్రాలలో ఏడు భారీ ప్రాజెక్టులను నిర్మించనున్నారు. గోరఖ్‌పూర్ కంటోన్‌మెంట్-వాల్మీకి నగర్‌ల మధ్య 96 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్ట పనులకు రూ.1,269.8 కోట్ల రూపాయలు, సోనాగర్-అండల్‌ల మధ్య చేపట్టనున్న 374.5 కిలోమీటర్ల మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు రూ.13,606 కోట్లు, నెర్గోడి-బరంగ్‌ల (మధ్య 184 కిలోమీటర్లు), ఖుర్దారోడ్డు-విజయనగరంల మధ్య 201 కిలోమీటర్ల మేరకు మొత్తం వెరసి 385 కిలోమీరట్ల డబ్లింగ్ ప్రాజెక్టును 5,618 కోట్ల రూపాయలు, ముద్ఖేడ్-మేడ్చల్, మహబూబ్ నగర్-డోన్‌ల మధ్య 417.88 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టుకు రూ.4,686.09 కోట్ల రూపాయలు, గుంటూరు-బిబి నగర్‌ల మధ్య 239 కిలోమీటర్ల డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.2,843.23 కోట్లు, చోపాన్-చునార్‌ల మధ్య 102 కిలోమీటర్లలో చేపట్టనున్న డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టుకు రూ.1,553 కోట్లు, సమ్బీయాలీ-గాంధీదాంల మధ్య 53 కిలోమీటర్లలో నూతనంగా చేపట్టనున్న క్వాడ్రిప్లింగ్ ప్రాజెక్టుకు రూ.1,571లకు అంచనా వ్యయంతో కలిపి మొత్తం ఏడు భారీ ప్రాజెక్టులను నిర్మించనున్నారు.

# శ్రావణమాసం ప్రత్యేక కుంకుమార్చనలు - దుర్గమ్మ హుండీలు లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో బుధవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో ఆలయ ఈవో స్వీయ పర్యవేక్షణలో 14 రోజులకు గాను రూ.2,28,24,147/-లు నగదుగాను, 557 గ్రాములు బంగారం రూపకంగాను, 5 కేజీల 210 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.82,018/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల బ్రమరాంభ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మకు నిత్యము నిర్వహించే కుంకుమార్చనలు, శ్రావణమాసంలో శ్రీ లక్ష్మీ అనుగ్రహం కూడా పొంది సౌభాగ్యవంతులు అవడానికి ఆగస్టు 17 నుండి సెప్టెంబరు 15 వరకు రాజగోపుర మండపంలో నిత్యము లక్ష కుంకుమార్చన నిర్వహించే ప్రదేశములో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక కుంకుమార్చనలు జరుగును. 30నిముషాలు పట్టే పూజా సమయమునకు టికెట్ రుసుము ఇరువురికి రూ.1000/-లు నిర్ణయించడమైనది. కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి డాలర్-1, కుంకుమ 150 గ్రాములు, శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, ఇరువురికి రూ.300/-లుదర్శనం కల్పించబడతాయని, టికెట్లు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా గాని లేదా ప్రత్యేక్షముగా ఆలయ కౌంటర్ నందు గాని పొందవచ్చునని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానమునకు కృష్ణానది ఆవలి తీరములో విజయకీలాద్రిపై పరమహంస పరివ్రాజకాచార్యులు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపలైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జియర్ స్వామి, పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జియర్ స్వామి వారు లోక క్షేమార్థం (శనివారం) 19న సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించుటకు ఆదేశమయినది. బుధవారం ఇంద్రకీలాద్రి దిగువ భాగమున ముత్యాలంపాడులో కొలువైన షిర్డీ సాయిబాబా మందిర ప్రాంగణములో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఏపి ఫైబర్ కార్పొరేషన్ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి, ఆశ్రమ ఆగమ విద్యార్థులు, ఆశ్రమ ముఖ్య శిష్యులు రఘుస్వామి, శ్రీనాథ స్వామి, మాధవాచార్య స్వామి, పవన్ ఆచార్య స్వామి పాల్గొని కలియుగనాథుడైన వేంకటేశ్వరస్వామి వారికి ఇష్టమైన శనివారం ఉత్తర నక్షత్రం లక్ష్మీదేవి పుట్టిన నక్షత్రం 19న నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు గురించి వివరిస్తూ సాయం సంధ్యాసమయంలో గోధూళి వేళలో దీప ప్రజ్వలన వేళలో సాయంత్రం గం.4.30లకు సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో విష్ణు సహస్ర పారాయణ మండలి అధ్యక్షుడు మందలపర్తి సత్య శ్రీహరి పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు రాగా, వారిని ఆలయ చైర్మన్

# నడకదారిలో కంచె' పై వీడని సందిగ్ధత!? - ఊతకర్రలతో భక్తుల స్వయం ఆత్మరక్షణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీప్రాంతంలో కలియుగవైకుంఠం ఏడుకొండలకు ఎంతో పవిత్రంగా...భక్తితో కాలినడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో క్రూరమృగాల నుంచి పూర్తి రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం వ్యూహం రచిస్తోంది. సుమారు 8కిలోమీటర్లు దూరం దట్టమైన కొండల మధ్య ఉన్న కాలినడక మార్గం మెట్లదారికిరువైపులా అటవీప్రాంతమే. మెట్లమార్గానికి రెండువైపులా ఎత్తయిన రక్షణ గోడలు లేకపోవడం, అడవికి ఆనుకునే ఉండటంతో ఎటువైపు నుండి ఎప్పుడు,ఎక్కడ ఎలా చిరుతలు, ఎలుగుబంట్లు భక్తులపై దాడిచేస్తాయో తెలియని భయం. ఈ నేపథ్యంలో భక్తుల రక్షణకు మెట్లమార్గంలో బలమైన ఇనుముకంచే" ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనలు ఏళ్ళతరబడి భక్తుల నుంచి వస్తున్నా ఆ దిశగా ఇప్పటి వరకు అటు అటవీశాఖఅధికారులు ఇటు టిటిడి అధికారులు కార్యరూపం దాల్చలేదు. ఇటీవల ఆరేళ్ళచిన్నారి లక్షిత చిరుతపులి దాడిలో దారుణంగా ప్రాణాలు కోల్పోవడంతో అందరిలోనూ ఆందోళనకలిగించే విషయంగా రచ్చగా మారింది. ఈ సమయంలో భక్తుల రక్షణకు ప్రాథమికంగా చేతులకు "ఊతకర్రలు"ఇవ్వాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇందుకు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సానుకూలంగా ఆలోచన చేసి భక్తుల భద్రతే ధ్యేయంగా వెల్లడించారు. ఈ కోణంలో ఇది రెండురోజుల్లో కార్యరూపం దాల్చుదానికి చర్యలు తీసుకుంటున్నారు. తిరుమలకొండలు రిజర్వుఫారెస్టు ప్రాంతంలో ఉన్న కాలినడక మార్గాల్లో వన్యప్రాణుల సంచారం యధేచ్ఛగా ఉండేలా చూడటం అటవీశాఖ చట్టంలోని అంశం. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు దారులు పూర్తిగా దట్టమైన అడవిని చీల్చి మధ్యలో ఏర్పాటుచేసినవేకావడం విశేషం. ఇప్పుడు అడవుల్లోని చిరుతపులులు, ఎలుగుబంట్లు, ఏనుగులు ఏకంగా ఆహారం,నీటికోసం ఏకంగా జనసంచారం ఉండే నడకమార్గాలు, ఘాట్‌రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏడుకొండలవాడా గోవిందా...వేంకరమణా గోవింద అంటూ ఎంతో భక్తితో వేలాదిమెట్లెక్కి దేవునిపై విశ్వాసంతో వస్తున్న 20వేలమంది వరకు భక్తులు ఆత్మరక్షణపై ఆందోళన పెరిగింది. తరచూ చిరుతలు కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులను వెంబడించడం, దాడిచేయడం,గాయాలతో విడిచిపెట్టడం జరుగుతున్నాయి. తాజాగా వారంరోజుల క్రిందట 11వతేదీ శుక్రవారం రాత్రి ఓ చిరుతపులి అలిపిరి కాలినడక మార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో నెల్లూరుజిల్లా కోవూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్ళబాలికపై దాడి చేసి చంపి తలభాగం పూర్తిగా దారుణంగా తినేసిన విషాద ఘటన తెలిసిందే. ఈ ఘటనతో జూన్ 22వతేదీ కాలినడక మార్గంలోనే 7వ మైలు వద్ద కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన నాలుగేళ్ళ కౌశిక్ బాలుడిపై చిరుత దాడిచేసి తీవ్ర గాయాలతో వదలిపెట్టింది. చిరుతల దాడులు పెరగడంతో ఇప్పుడు నడకమార్గం భక్తులకు పూర్తిస్థాయిలో భద్రత, ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. తిరుమల రిజర్వుఫారెస్టులో కాలినడక మార్గం ఆనుకుని ఇరువైపులా ఇనుపకంచే ఏర్పాటు చేయాలనేది టిటిడి అధికారుల ప్రతిపాదనలు. భక్తుల నుంచి వస్తున్న విజ్ఞప్తులు కూడా. అయితే దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అటవీశాఖ ఉన్నతాధికారులతో టిటిడి అధికారులు సమాలోచనలు చేసే దిశగా అడుగులేస్తున్నారు.

కంచే ఏర్పాటు చేస్తే భక్తులకు రక్షణ కల్పించవచ్చనేది కొందరి అభిప్రాయం అయితే ఈ కంచే ఏర్పాటుచేసినా చిరుతలు మెట్లమార్గంలో ప్రవేశిస్తే భక్తుల ప్రాణాలు కాపాడటం అసాధ్యమైన పని అని మరికొందరు వాదనలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలినడక భక్తులు గుంపులుగా గోవింద నామస్మరణ చేసుకుంటూ చేతుల్లో కర్రలతో కొండెక్కడం మంచిదని, భద్రత సిబ్బంది, అడవుల్లోని వన్యప్రాణులను జనంలోకి రాకుండా నియంత్రించే సిబ్బంది నియామకం అవసరమని గమనించారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం

## సంఘసంస్కర్త, పరిశోధకునిగా మేటి వ్యక్తి: మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి పాత్రికేయుడిగా, పరిశోధకుడిగా సాహితీవేత్తగా, కవిగా, రచయితగా, న్యాయవాదిగా, సంఘసంస్కర్తగా, ఎమ్మెల్యేగా ఇలా ఎన్నో పాత్రలను తక్కువ సమయంలో పోషించిన గొప్ప మహానుభావుడని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. ఆనేక రకాల దక్షతలను ఏకకాలంలో కలిగిన వ్యక్తి సురవరమని, ఇలాంటి వారు తెలుగు నెలపై మరొకరు లేరని ఆయన అన్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లో పునర్నిర్మించిన టియుడబ్ల్యుజె కార్యాలయం, సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలశాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ 58 యేళ్లకే సురవరం మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఆయన దృష్టికోణంపై రెండు సంకలనాలు తీసుకువచ్చామని, మూడో సంకలనంలో మలి దశ తెలంగాణ ఉద్యమం, సాంఘిక రాజకీయ చైతన్యాన్ని ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ఆయన సేవా కార్యక్రమాలు తర్వాత తరానికి అందించేలా చేయడంలో ఆనాటి వారు విఫలం చెందారని చెప్పారు. 12 మంది కవులు, సాహిత్యకారులతో కలిసి సురవరం సమాచారం సేకరించి సంకలనాలలో పొందుపరిచామని మంత్రి చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల యొక్క భవితవ్యం వారి కర్తవ్య నిర్వహణ కత్తిమీద సాములాంటిదని విచారం వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు, భావజాల వ్యాప్తికి ఈ సురవరం ప్రతాప్‌రెడ్డి హాల్ ఉపయోగపడే కేంద్రమన్నారు. రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తనమీద ఎంతోమంది కుట్రలు, కుతంత్రాలు పన్నారని అవి వారికే తగులుతాయన్నారు. నిజాయితీగల వ్యక్తులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని ఇందుకు తానే నిదర్శనమన్నారు. తాను మాత్రం ఆనాటి నుంచి నేటి వరకు సిఎం కెసిఆర్‌ను నమ్ముకుని ఉన్నానని, ప్రాణం ఉన్నంతవరకు కెసిఆర్ వెంటే తన పయనమని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్లు, ఇండ్ల స్థలాల విషయంలో సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ మీడియా సలహారు దేవులపల్లి అమర్ ప్రసంగిస్తూ ఇక్కడి సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం భావప్రకటన స్వేచ్ఛకు గౌరవం ఇచ్చే వేదికని చెప్పారు. సభకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా సభలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి కుమారుడు కృష్ణవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి, టియుడబ్ల్యుజె రాష్ట్రఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నంగునూరి శేఖర్, విరాహత్‌అలీ, సీనియర్ జర్నలిస్టులు సోమసుందర్, వై.నరేందర్‌రెడ్డి, కల్లూరి సత్యనారాయణ, ఐ.వి.సుబ్బారావు, చందుజనార్ధన్, మాజీద్‌లు పాల్గొన్నారు.



బుధవారం బషీర్‌బాగ్‌లో ప్రతాప్‌రెడ్డి హాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

## వైద్య విద్యార్థి యశ్వంత్‌ది బలవన్మరణమే

### ఆత్మహత్య కింద కేసు నమోదు

### ప్రత్యేక విమానంలో విజయవాడకు వచ్చిన విద్యార్థి తండ్రి

**విజయవాడ క్రైం,ఆగస్టు 16,ప్రభాతవార్త:** వైద్య విద్యనభ్యసిస్తున్న కె.యశ్వంత్ మృతిపై మిస్టరీ వీడింది. అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. పటమట సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఎన్ఆర్ఐ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న కె.యశ్వంత్ పటమట లంక,బ్రెండిసెట్ అపార్ట్‌మెంట్‌లో అమ్మమ్మ,తాతయ్య వద్ద ఉంటున్నాడు. ఇతనికి 2వ,3వ సంవత్సరం సబ్జెక్టులు మిగిలిపోయాయి. ఇతని మానసిక స్థితి సరిగా లేకపోవడంతో నగరం లోని ఖుషీ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఇతని తల్లి తండ్రి అమెరికాలో ఉంటున్నారు. యశ్వంత్ పరిస్థితి బాగోలేక పోవడంతో అమెరికాలో వైద్యునిగా మంచి ప్రాక్టీసు ఉన్న అతని తండ్రి విజయవాడ లోని అతని అమ్మమ్మ,తాత వద్ద ఉంచారు. అయితే ఇక్కడ కూడ అతని పరిస్థితి మారకపోవడంతో ఇతనిని ఖుషి ఆస్పత్రిలో తాత,అమ్మమ్మలు చికిత్స చేయిస్తున్నారు. సోమవారం రాత్రి తన తాత,అమ్మమ్మతో కలిసి భోజనం చేసిన అనంతరం తన గదిలో నిద్రించిన యశ్వంత్ మంగళవారం ఉదయం ఎంత కొట్టినా తలుపులు తీయకపోవడంతో తాత,అమ్మమ్మలు వెంటనే తమ వద్ద ఉన్న మరో తాళంచెవితో తలుపులు తెరిచి చూడగా యశ్వంత్ తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.సమాచారం తెలిసిన యశ్వంత్ తండ్రి స్పెషల్ ఛాప్టర్ ఫ్లైట్‌లో విజయవాడకు చేరుకున్నారు. సమాచారం మేరకు ఆత్మహత్య కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట సిఐ తెలిపారు. యశ్వంత్‌కు సంబంధించిన కేసు వివరాల ఫైల్‌ను సేకరించినట్లు ఆయన తెలిపారు.

## ఈ వానాకాలం నుంచే ధాన్యం లారీలకు జిపిఎస్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రైతుల నుండి ధాన్యం సేకరణను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు అవసరమైన రవాణా వ్యవస్థకు జీపీఎస్ ట్యాగింగ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం తరలింపు కోసం, తదుపరి అక్కడ మిల్లింగ్ చేసిన బియ్యాన్ని గోదాములకు తరలించేందుకు వినియోగించే లారీలు తదితర వాహనాలకు ప్రదీదానికి జీపీఎస్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుల్ల ధాన్యం, బియ్యం విషయంలో పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. దీన్ని ఈ వానాకాలం మార్కెటింగ్ సీజను నుంచే అమల్లోకి తీసుకురావాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## పెండింగ్ వేతన బకాయిలు మంజూరు చేయాలి

### మంత్రి హరీష్ రావుకు టీటీజీడీఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనా సుపత్రుల్లో పనిచేస్తున్న టీచింగ్ డాక్టర్ల పెండింగ్ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం(టీటీజీడీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యఓఉలు డాక్టర్ అన్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల బుధవారం మంత్రి హరీష్ రావును కలిసి తమకు పెండింగ్‌లో ఉన్న 56 నెలల వేతన పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు 2016 జనవరి నుంచి 2020 ఆగస్టు వరకు 56 నెలల వేతన బకాయిలు రావల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ మరియు వైద్య, ఆరోగ్య శాఖలో మంత్రి సంతకం అయిన తరువాత ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లిందని తెలిపారు. గత 8 నెలలుగా ఫైలు అక్కడే ఉండటంతో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును కలిసి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి సీఎం గారితో తానే స్వయంగా మాట్లాడి వేతన బకాయిలు ఖచ్చితంగా ఇప్పిస్తానని వైద్యులకు హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు.

## మత్స్యశాఖలోని ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### సిఎం కేసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యశాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కూనంనేని రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. రాష్ట్రంలోని మత్స్య శాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న 193 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఎంకి రాసిన లేఖలో కోరారు. మత్స్య శాఖలో ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్(ఎఫ్ఎఫ్ఓ) ఫిషరీస్ అసిస్టెంట్(ఎఫ్ఏ), ఫిషర్‌మెన్(ఎఫ్ఎం) డాటా ఎంట్రీ ఆపరేటర్(డీఈఓ) గతంలో విడుదల చేసిన నోటిఫికేసన్ ద్వారా మెరిట్ ఆధారంగా నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లల పంపిణీ, సమీక1త మత్స్య, అభివృద్ధి పథకం, బీఆర్‌పఈఎంఎంఎస్ 5 మంది మత్స్యకార సంఘాల సభ్యులకు సుమారు 38 లక్షల మత్స్య కుటుంబాలకు 4000 మంది మత్స్య రైతులను తయారుచేయడంలో 5100 మత్స్య సకార సంఘాలు ఏర్పాటు చేయడంలో వీరు కీలక పాత్ర పోషించారని తెలిపారు. తొలి ఏడాది రూ. 2,252 కోట్ల విలువైన మత్స్య సంపదను సృష్టించగా అదికాస్త 2022-23లో రూ. 6656 కోట్లకు పెరిగిందని తెలిపారు. ఏడేళ్లల్లో 22.5 లక్షలకు పెరిగిన చేపల ఉత్పత్తి తద్వారా రూ.32వేల కోట్ల మత్స్య సంపద మత్స్యకారులకు అందజేయడంలో కీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. వారి ప్రాధ్యానతను కృషిని గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కూనంనేని కోరారు.

## ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్లను ఏర్పాటున చేసే దిశగా తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేసినట్లగానే రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు, మత్స్యకారులకు ఉపాధి కల్పించే ధ్యేయంగా ఈ ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల విధానానికి శ్రీకారం చుడుతోంది. ప్రధానంగా వరద కాలులను కేంద్రంగా చేసుకుని ఈ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తొలి దశలో శ్రీరాంసాగర్, మిడ్ మానేరు వరద కాలువను ఎంపిక చేశారు. ఎప్పుడూ నీటితో కళకళలాడే ఈ కాలువ చేపల పెంపకానికి అనుకూలమని భావిస్తోంది. ఈ ప్రాజెక్టుతో నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలోని దాదాపు 12 వేల మంది మత్స్య కారులకు ఉపాధి లభించడంతో పాటు, 350 కోట్ల రూపాయల విలువైన మత్స్య సంపదను సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది విజయవంతం అయిన తదుపరి కాకతీయ కెనాల్‌కు విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. కాగా మిడ్ మానేరును ఫిషరీష్ హబ్‌గా మార్చేందుకు అమెరికాకు చెందిన ఫిష్ఇన్ అనే సంస్థ 1,000 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు సైతం ముందుకు వచ్చింది. దీంతో ఇక్కడ మత్స్య అభివృద్ధి మండలితో పాటు, కేజ్ కల్చర్‌ను ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు.

## నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్

### రేపు సర్టిఫికెట్ వెరిఫికేషన్, 23న సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను నేడు(గురువారం) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వారికి శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని తెలి పారు. అలాగే 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 23న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## టిక్కెట్ హామీతో నేడు మళ్లీ గులాబీ గూటికి తెల్లం

### పొంగులేటికి బిగ్ షాక్



డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంలో ప్రముఖ వైద్యనిపుణుడు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆది నుండి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ నాయకుడు తెల్లం వెంకట్రావు కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం సీఎం కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు స్వయంగా ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కార్యదర్శి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బిగ్ షాక్ ఇచ్చినట్లయింది. 2014వ సంవత్సరం ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డా.తెల్లం వెం కట్రావు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. అప్పటి నుండి ఒక పక్క వైద్య వృత్తిని నిర్వహిస్తూ, మరోపక్క తనదైన శైలిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడిగా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాడు. 2018వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుండి బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పని చేశారు. ఇటీవల కాలంలో పొంగులేటి బీఆర్ఎస్ పార్టీని విభేదించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తను కూడా పొంగులేటితో కలిసి గత రెండు నెలల క్రితం ఖమ్మంలో జరిగిన జనగర్జన బహిరంగ సభలో రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన స్థానికంగా డీసీసీ అధ్యక్షులు, సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కాదని తనకు ఎమ్మెల్యే టిక్కెట్ రాదని ఆవేదన చెందుతున్న వెంకటరావును మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంట పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వద్దకు తీసుకెళ్ళి సంప్రదిం పులు జరిపారు. అనంతరం హరీష్‌రావుతో సంప్రదింపులు జరిపి భద్రాచలం అసెంబ్లీకి టిక్కెట్ ఇస్తామని స్పష్టం చేసినట్లు సమాచారం. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యను కూడా తిరిగి బీఆర్ఎస్ పార్టీకి రావాలని సంప్రదిం పులు జరిపినట్లు సమాచారం. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలోకి ఆనాడు వందలాది మంది కార్యకర్తలు చేరారు. అయితే ఇటీవలే పార్టీమారిన అనేక మంది కార్యకర్తలు వెంకట్రావు నిర్ణయంతో అయోమయానికి గురవుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా అనేకమంది సీని యర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పార్టీ విడిచేటప్పుడు ఎవరిని సంప్రదించారు?మరలా పార్టీలోకి రావడానికి ఎవరిఅనుమతి కోరారు?అని ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు. దీనికిసం బంధించి నేడుభద్రాచలం డివిజన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

### కార్యకర్తల అభీష్టం మేరకే బీఆర్ఎస్‌లోకి: తెల్లం

భద్రాచలం నియోజకవర్గ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.తెల్లం వెంకట్రావు ఇటీవల రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని రెండు నెలలు గడువకముందే కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి గురువారం సీఎం కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగడానికి కార్యకర్తలు సహకరించడం లేదని, కార్యకర్తలు అభీష్టం మేరకే నడుకుంటేనే నాయకుడిగా కొనసాగుతానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు కార్యకర్తలు, ప్రజలు ఆకర్షితులయ్యారని ప్రజాభీష్టం బీఆర్ఎస్ వైపునే ఉందని, అంత ప్రజాదరణ కలిగిన పార్టీని విడిచి తప్పు చేశానని తన తప్పును సరిచేసుకుని కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి సొంత గూటికి చేరుతున్నట్లు తెలియజేశారు.

## బెజవాడలో వింత ప్రేమ కథ

### ఇద్దరు వ్యక్తుల మధ్య చిగురించిన ప్రేమ

### ఒక వ్యక్తి ట్రాన్స్‌జెండర్‌గా మారిన వైనం

### ట్రాన్స్‌జెండర్‌గా మారిన తర్వాత

### మొహం చాటేసిన ప్రియుడు

### కేసు నమోదు చేసిన పోలీసులు

**విజయవాడ క్రైం,ఆగస్టు 16,ప్రభాతవార్త :** బెజవాడలో ఇద్దరు వ్యక్తుల మధ్య ప్రేమ చిగురించింది. వీరిలో ఒక వ్యక్తి మరొక వ్యక్తి కోసం ట్రాన్స్‌జెండర్‌గా మారాడు. ఇరువురు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకంర పవన్,ఎలి నాగేశ్వరరావు అనే ఇద్దరు బిఇడి టీచర్లుటగా పనిచేస్తున్నారు. 2019లో సిద్ధార్థలో బిఈడి చదువుతున్న క్రమంలో వీరిద్దరికి పరిచయం ఏర్పడి,అది ప్రేమగా మారింది. చదువు పూర్తైన తర్వాత కృష్ణలంకలో ఇద్దరు కలిసి ఒక ట్యూషన్ పాయింట్‌ను కూడ నడిపారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేనంత గాఢంగా ప్రేమించుకోవడంతో ఇద్దరు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ నేపథ్యంలో పవన్ ట్రాన్స్‌జెండర్‌గా మారాలని నిర్ణయించుకున్నాడు. ఢిల్లీలో ఇందుకు సంబంధించిన ఆపరేషన్ నిర్వహిస్తారని తెలిసి, పవన్ అక్కడికి వెళ్ళి,లక్షల రూపాయలు ఖర్చు పెట్టి తన ప్రియుడి కోసం ట్రాన్స్‌జెండర్‌గా మారాడు. ట్రాన్స్‌జెండర్‌గా మారిన అనంతరం పవన్ తన పేరును భ్రమరాంబగా మార్చుకున్నాడు. పవన్ భ్రమరాంబగా మారాక నాగేశ్వరరావు ఆమెతో వివాహానికి నిరాకరించాడు. దాంతో తాను మోసపోయానని గ్రహించిన భ్రమరాంబ పోలీసులను ఆశ్రయించింది. భ్రమరాంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నాగేశ్వరరావు భ్రమరాంబ కేసు పెట్టిన విషయం తెలిసి పరారయ్యాడు. అతని గురించి పోలీసులు గాలిస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ పట్ల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సహించలేనివి: మందకృష్ణ మాదిగ





బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణమాదిగ

**సికింద్రాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ విషయంలోనే కాకుండా మాదిగల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడి తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. పార్సీగుట్టలోని జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొన్ని రోజుల కిందట రేవంవంత్‌రెడ్డి ఎదుగుదలకు ఒక సందర్భంలో అయన మాటా్లడుతూ సొంత జాతికంటే కంటే మాదిగలే ఎక్కువ అండగా నిలబడ్డారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని అన్నారు. జెడ్‌పీసీ, ఎమ్మెల్సీ, కొడం గల్‌లో మాదిగజాతి అండతోనే గెలిచానని, పీసీసీ అధ్యక్షుడిగా కూడా మాదిగల మద్దతోనే సాధించానని చెప్పారని మందకృష్ణ మాదిగ తెలిపారు. అలాంటి రేవం త్‌రెడ్డి తమపట్ల అవమానకరంగా, అనుచితంగా మాట్లాడడం దారుణమన్నారు. ఎస్సీవర్గీకరణ జరుపడం కోసం చొరవతీసుకోవాలని కోరడానికి గాంధీభవన్‌కు వెళ్లి వినతి పత్రం సమర్పించిన సందర్భంలో ఎలాంటి సమాధానం చెప్పకుండా తాజాగా ఎస్సీవర్గీకరణ జరుపుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం విచిత్రంగా ఉందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేయడం రాష్ట్ర ప్రభుత్వం పనికాదని, అది జరగాల్సి ంది కేంద్రంలోనని తెలిపారు. పార్లమెంట్‌లో మాట్లాడి వర్గీకరణ జరుపడంలో సహకరించకుండానే నేరుగానే వర్గీకరణ జరుపుతామని చెప్పడం విచిత్రమన్నారు. రేవంత్‌రెడ్డి హామీఇస్తే నమ్మడానికి మెము చెవిలో పువ్వులు పెట్టుకోలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోతే రేవంత్‌రెడి కాంగ్రెస్‌లోనే ఉండరని అన్నారు. అనేక పార్టీలు మార్చే రేవంత్‌రెడ్డి వర్గీకరణ కోసం హామీ ఇవ్వడం నవ్వులాటగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి మరోపార్టీ నాయకుడి సహకారంతో సాధించుకోమని సలహా ఇవ్వడం కూడా సమంజసం కాదన్నారు. ఎస్సీవర్గీకరణకు ఏ పార్టీ మాకు సహకరిస్తుందో ఆపార్టీకి అనుకూలంగా ఉంటామని, వర్గీకరణపట్ల సానుకూలంగా లేని పార్టీల తీరును కూడా ఎప్పటికప్పుడు ఎండగడతామని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ అంటే కులం కోసం మాత్రమే ఉద్యమాలు చేయలేదని, మానవీయ కోణంలో అనేక ఉద్యమాలు చేశామని తెలిపారు. కులాలు, మాతాల ప్రస్తావన లేకుండానే ఉద్యమం చేశామన్నారు. పార్లమెంట్‌లో ప్రస్తామిస్తామనో, పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెడతామనో, రాహుల్‌గాంధీతో లేఖ రాయిస్తామని చెప్పి ఉంటే సమంజసంగా ఉండేదన్నారు.కార్యాక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు

## ఎన్టీపీసీ విద్యుత్‌కు నెలాఖరుకు గ్రిడ్‌కు అనుసంధానం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎన్టీపీసీ నిర్మిస్తున్న 1600 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు తొలి దశ 800 మెగావాట్ల యూనిట్‌ను ఈ నెలాఖరుకు గ్రిడ్‌కు అనుసంధానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి యూనిట్ ద్వారా గత రెండు వారాలుగా 650 మెగావాట్ల వరకూ నిరంతరం విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ నెల 27వ తేదీ నుండి 800 మెగావాట్ల పూర్తి స్థాపిక సామర్థ్యంతో తొలి యూనిట్‌లో విద్యుత్ ను ఉత్పత్తి చేసేందుకు ఎన్టీపీసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఈ నెల 27నుండి గ్రిడ్‌కు సరఫరా చేసేందుకు తెలం గాణ లోడ్ డిస్పాచ్ సెంటర్‌నుండి ఇప్పటికే స్లాట్‌ను కూడా పొందింది.

## సామాన్యులు సైతం తలెత్తుకొని తిరగాలని కోరుకున్న గద్దర్

### సంస్మరణ సభలో ఆచార్య కొలకలూరి ఇనాక్





బుధవారం జరిగిన గద్దర్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 16 ప్రభాతవార్త:** సామాన్యులు సైతం తలెత్తుకొని తిరగాలని కోరుకున్న వ్యక్తి గద్దర్ అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. తెలంగాణ పోరాట సమితి, తెలంగాణ అమరవీరుల జెఎసి, ప్రజ్ఞాగ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ బుధవారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో జరి గింది. ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ సామాన్యులు ఎల్లకాలం సామా న్యులుగా ఉండిపోకూడదు, అందరితో పాటు తలెత్తుకుని తిరగాలనే భావనతో గద్దర్ ఉండేవారని, అసమానతలు, పీడనలు, దోపిడి లేని సమాజాన్ని గద్దర్ కోరుకున్నాడని అన్నారు. సాహితీ సంపన్నులైన గద్దర్ మన మధ్యలేక పోయినా ఆయన పాటలు, జ్ఞాపకాలుంటాయని, ఆయన స్ఫూర్తితో దేశసేవలో పనిచేద్దామన్నారు. గద్దర్‌ను తలచడం అంటే మనలను మనం తలుచుకోవడమేనని అన్నారు. సమాజ మనుగడ సాగాలంటే అందరం బాగుండాలని, కుల మతాల హెచ్చుతగ్గులు ఉండరాదని, దోచుకునేవారు ఉండకూడదని గద్దర్ భావించి దాన్నే తన పాటల్లో చెప్పారనిఅన్నారు. దళితసేన జాతీయ నాయకులు డాక్టర్ జేబీ.రాజు, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, నిర్వా హకులు కోళ్ళ సుధాకర్, పాత శివకుమార్(జగన్), ప్రఫుల్‌రాంరెడ్డి, తేజాస్వరూప్ ప్రతాపనేని, జానకీ సుధాకర్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి అయోధ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన టెట్ దరఖాస్తుల ప్రక్రియ

### బుధవారం రాత్రి వరకు 2,83,620 దరఖాస్తులు

### సెప్టెంబర్ 15న పరీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ బుధవారం అర్థరాత్రి 12 గంటలతో ముగిసింది. టెట్‌కు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చిన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 6 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేయగా.. బుధవారం మరో 2 జిల్లాలను బ్లాక్‌న చేశారు. మంగళవారం హైదరాబాద్‌తోపాటు వికారాబాద్, ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, గద్వాల జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేయగా.. బుధవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు జిల్లాల్లో బ్లాక్ చేశారు. బుధవారం రాత్రి 9 గంటల వరకు 2,83,620 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పేపర్-1కి 80,990 రాగా.. పేపర్-2కి 20,370 వచ్చాయి. రెండు పేపర్లకు 1,82,260 దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 1న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 2 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. టెట్ పరీక్షను సెప్టెంబరన 15న నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్ జారీ చేసిన సమయంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 15న పేపర్-1 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్నారు. ఇక పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అరెస్టు

### సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** నాలుగున్నర దశాబ్దాలుగా అలుపెరగని పోరాటాలు చేసి ఆనేక విజయాలను సాధించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తొలిసారిగా హైదరాబాద్‌లో అరెస్టు అయ్యారు. బుధవారం తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులనుద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తుండగా పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా పోలీసులకు ఉద్యోగులు, బిసి నాయకులు మధ్య వాగ్వాదం కొద్దిసేపు తొక్కిసలాట జరిగింది. పోలీసులు జులుం నశించాలని, అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమని, ఆర్.కృష్ణయ్య నాయకత్వం వర్ధిల్లాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అరెస్టుయిన వారిలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బిసి నాయకులు రాజ్‌కుమార్, భూపేష్‌సాగర్ తదితరులు ఉన్నారు. వీరిని బోల్లారం, సైఫాబాద్ పోలీస్ పోలీస్‌స్టేషన్‌లకు తిప్పినట్లు తెలిసింది. ముట్టడిలో ఉద్యోగులనుద్దేశించి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సమ గ్ర శిక్షా ప్రాజెక్టులో జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్‌పిలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు తదితరులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, మహిళాకాంట్రాక్ట్ ఉద్యోగులందరికి వేతనంతో కూడిన 180రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు.



## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### మంత్రి హరీష్ రావుకు పీఆర్‌టీయూ టీఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో గత 14 నెలలుగా ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి వైద్య, ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి టి హరీష్ రావుకు ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులకు సంబంధించి గత 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్స్, సెలవు వేతనాలు, జడ్‌పీజీపీఎఫ్ అండ్ టీఎస్ జీఎల్ఐ బిల్లులు, పెండింగ్ డీఏ ఏరియర్స్, సీపీఎస్ పీఆర్‌సీ పెండింగ్ ఏరియర్స్ లాంటి అన్ని పెండింగ్ బిల్లులను ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సంఘం నేతలు మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి హరీష్ రావు అతి తొందరలోనే అన్ని పెండింగ్ బిల్లులను ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఖాతాల్లోకి జమ చేస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు.

## రామ్‌చరణ్‌చే 'బెదురులంక 2012' ట్రైలర్

1012, డిసెంబర్ 21.... ప్రపంచమంతా యుగాంతం వస్తుందని భయపడిన రోజు... ఆ రోజు యుగాంతం రాలేదు.. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని లంక గ్రామాల్లో ఓ గ్రామమైన బెదరులంకలో కొందరు కేటుగాళ్లు ప్రజల్లో భక్తిని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని యుగాంతం అంటూ భయపెట్టి దేవుడి పేరుతో దోపిడీకి తెర తీశారు.. వాళ్ల మాయమాటలు నమ్మిన శివశంకర వర ప్రసాద్ ఏంచేశాడు? అనేది ఆగస్టు 25న వెండితెరపై చూడాలి.. ఎందుకంటే శివశంకర్ వరప్రసాద్ పాత్రలో యువ హీరో కార్తికేయ గుమ్మకొండ ఆ రోజు నుంచి థియేటర్లలో సందడి చేయనున్నారు.





కార్తికేయ, డీజే టిల్లు ఫేమ్ నేహాశెట్టి జంటగా నటించిన సినిమా 'బెదురులంక 2012' . లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.,యువరాజ్ సమర్పణలో రవీంద్రరెడ్డి (బెన్నీ) ముప్పానేని నిర్మించారు. ఈసినిమాలో క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవు తున్నారు. ఆగస్టు 25న థియేటర్లలో విడుదల కానుంది.. ఈ చిత్రం ట్రైలర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ చేతులమీదుగా విడదల చేశారు. ట్రైలర్ విడుదల అనంతరం సినిమా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కార్తికేయకు, యూనిట్‌కు రామ్‌చరణ్ శుభాకాంక్షలు తెలిపారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, కార్తికేయ, నేహాశెట్టి జంట చాలా బాగుందన్నారు. ఇద్దరూ చూడముచ్చటగా ఉన్నారని తెలిపారు. ట్రైలర్‌లో చెప్పిన కథ చాలా బాగుందన్నారు. సంగీతం కూడ కొత్తగా అన్పించిందన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాగా కామెడీ, రొమాన్స్, యాక్షన్, డ్రామా బెదురులంక 2012లో ప్రేక్షకులు కోరకునే అంశాలన్నీ ఉన్నాయని ట్రైలర్ ద్వారా యూనిట్ తెలిపింది.. ట్రైలర్ విడుదలైన కొద్ది క్షణాల్లోనే అనూహ్యమైన స్పందన వచ్చిందని దర్శక, నిర్మాతలు బెన్నీ, క్లాక్స్ సంతోషం వెలిబుచ్చారు. ఇప్పటికే విడుదలైన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈచిత్రం ప్రేక్షకులను కొత్తప్రపంచంలోకి తీసుకెళ్తుందన్నారు. గోదావరి నేపథ్యంలో సినిమాలకు ఇదొక బెంచ్‌మార్క్ సెట్ చేస్తుందని దర్శక, నిర్మాతలు తెలిపారు.

## 'ప్రేమ దేశపు యువరాణి' ఐటెం సాంగ్



యామిన్‌రాజ్, విరాట్ కార్తీక్, ప్రియాంక రేవ్రి కీలక పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'ప్రేమదేశపు యువరాణి'.. ఏజీ ఈ క్రియేషన్స్, ఎస్2హెచ్2 ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకం పై ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మి స్తున్నారు.. సాయి సునీల్ నిమ్మల దర్శకుడు. ఈచిత్రంలోని మనక తడి..అనే ప్రత్యేక గీతాన్ని మణికొండ లోని తాగేసిపో..అనే బార్‌అండ్ రెస్టారెం ట్‌లో విడుదల చేశారు.. ఈసందర్భంగా హీరో యామిన్ మాట్లాడుతూ,ఓపెన్ బార్‌లో ప్రేక్షకుల సమక్షంలో పాటను విడుదల చేయ టం , వారి నుంచి చక్కటి స్పందన రావటం చక్కని అనుభూతి కల్గించిం దన్నారు.. దర్శకుని ఐడియాకు ధన్య వాదాలు అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఎమోషనల్‌గా సాగే లవ్‌స్టోరీ అన్నారు. బార్‌లో పాట విడుదల చేయటం తప్పని అనుకున్నా.. ఇలా కొత్తగా పబ్లిసిటీ చేస్తేనే చిన్న సినిమాలు జనాల్లోకి వెళతాయని అన్నారు. అంతా కొత్తవాళ్లు ఓ మంచి ప్రయత్నం చేశామని అన్నారు. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

## 'బాయ్స్ హాస్టల్' నుంచి మరో సాంగ్ రిలీజ్


టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి కన్నడ బ్లాక్‌బస్టర్ 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే'ని బాయ్స్ హాస్టల్ పేరుతో తెలుగు ప్రేక్షకుల కోసం తీసుకొస్తోంది... నితిన్ కృష్ణమూర్తి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు.. ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ఉర్స్ నటించిన ఈచిత్రంలో రిషబ్‌శెట్టి, పవన్‌కుమార్ , షైన్‌శెట్టి అతిథి పాత్రల్లో నటించారు. దర్శకుడు నితిన్



కృష్ణమూర్తి ఒక నిర్మాతగా, వరుణ్‌గౌడ్, ప్రజ్వల్ బిపి, అరవింద్ ఎస్, కశ్యప్‌లతో కలిసి గుల్ మెహర్ ఫిల్మ్స్, వరుణ్‌స్టూడియెస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మించారు.. పరంవా పిక్చర్స్ బ్యానర్‌పై రక్షిత్‌శెట్టి సమర్పిస్తున్నారు. ఈచిత్రం గత నెలలో కన్నడలో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయం అందు కుంది.. తాజాగా ఈచిత్రం నుంచి ప్రొటెస్ట్ సాంగ్‌ను విడుదలచేశారు.. హాస్టల్ బాయ్స్ కష్టాలను ఎంటర్‌టైనింగ్‌గా ప్రజెంట్ చేసిన ఈ పాటను అజనీష్ లోక్‌నాథ్ క్యాచీట్యూన్‌గా కంపోజ్‌చేశారు. ఈచిత్రం ఆగస్టు 25న విడుదల కానుంది.

## ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా 'ఎలెవన్' ప్రారంభం

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ ఆజ్ల్స్ దర్శకత్వంలో ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నెంబ3గా అజ్మల్ ఖాన్, రేయా హరి ఓ రేసి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు.. ఈచిత్రాని 'ఎలెవన్' అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ప్రముఖ దర్శ కుడు సుందర్.సి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్ ఈచిత్రానికి దర్శకత్వం



వహిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో రేయా హరి హీరోయిన్‌గా నటిస్తోంది. అభిరామ్, దిలీపన్, రిత్విక కీలకపాత్రల్లో కన్పించనున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇది ఒక ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ అన్నారు. అందరినీ నచ్చుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు 23 నుంచి ప్రారంభం అవుతుందన్నారు.

# మీ ప్రేమకోసం హెల్దీగా తిరిగి వస్తా..బ్లాక్‌బస్టర్ ఇస్తా

విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఖుషి'.. సినిమా మ్యూజిక్ కన్సర్ట్‌ను తాజాగా యూనిట్ నిర్వహించింది.. ఆద్యంతం మ్యూజిక్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసింది.. ఈ మ్యూజిక్ కన్సర్ట్‌లో ఖుషి సినిమాలో బ్యూటిఫుల్ సాంగ్స్‌ను సిం గర్స్ జావెద్ అలీ, సిద్ శ్రీరామ్, మంజూష, చిన్మయి, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ పాడి ఆక ట్టుకున్నారు.. ఖుషి టైటిల్ సాంగ్‌లో విజయ్ దేవరకొండ, సమం త లైవ్ పెర్ఫా మెన్స్‌కు ఆడియెన్స్ స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు.



### 'ఖుషి' ఈవెంట్‌లో స్టార్‌భామ సమంత

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సెప్టెంబబరన 1న రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, సెప్టెంబర్ 1న నా తరఫున మీ అందరికీ 'ఖుషి' తీసుకొస్తున్నానని అన్నారు. మీరు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు, తమిళ, హిం దీ, కన్నడ, మలయాళ .. ఏభాషలో మాట్లాడేవారైనా మీ దగ్గరకు ఖుషి పంచేందుకు వచ్చేస్తామన్నారు. మీరు అందరూ సెలబ్రేట్ చేసుకునే మూవీ అన్నారు.. ఈసినిమాను శివ ఎంతో ప్రేమించి చేశాడో రేపు సెప్టెంబర్ 1న థియేటర్లలో సినిమా చూస్తున్న మీ అందరికీ తెలుస్తుందన్నారు.. ఈ సినిమా సక్సెస్ సంతోష్ నా ఫేస్‌లోకాదు హీరోయిన్ సమంత లో చూడాలన్నారు.. ఆమె ఈసినిమా కోసం ఎంత కష్టపడిందో చెప్పలేనని అన్నారు.. ఏప్రిల్ లో ఎంతో హ్యాపీ గా సినిమాను స్టార్ట్‌చేశామని అన్నారు. జూలైలో 30 రోజులు షూట్ మిగిలినపుడు సమంత తనకు ఆరోగ్యం బాగా లేదని చెప్పిందన్నారు. నువ్వు ఇంత బ్యూటిఫుల్‌గా ఉన్నావ్ నువ్వు హెల్దీ గా ఉంటావ్ అని నేను, శివ సమంతకు తెలిపామని అన్నారు. ఇప్పటికీ ఆమె ఆరోగ్యం బాగోలేదని అయినా ఇక్కడు వచ్చిం దన్నారు. మాతో డ్యాన్స్ చేసిందన్నారు.. సెప్టెంబర్1న సమంతకు హిట్ ఇవ్వాలన్నారు.. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లా డుతూ, విజయ్‌గారు మా సంస్థలో డియర్ కామ్రేడ్ చేశారని, ఈసినిమా మేం ఎక్స్‌పెక్ట్‌చేసినంత హిట్ కాలేదన్నారు. కానీ ఖుషి సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నానని అన్నారు. ఈసినిమా పెద్ద హిట్ కాబోతోందని అన్నారు. సమంతగారు మా సంస్థలో చేసిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యిందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లా డుతూ, విజయ్, సమంత మా సంస్థలో మరోసారి పనిచే యటం సంతోషంగా ఉందన్నారు. మేం ఎంజాయ్ చేస్తూ ప్రొ డ్యూస్ చేసిన సినిమాల్లో ఖుషి ది బెస్ట్ అని అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ, ఈసినిమా చూసేందుకు థియే టర్స్‌కు వెళ్లిన పెళ్లైన జంటలు, పెళ్లికాని వారు, పెళ్లి లైఫ్‌లో చేసుకోవద్దు అనుకునేవారు.. అందరూ ఈసినిమా చూశాక తమ లవ్ లైఫ్‌లోని మెమొరీస్‌ను షేర్ చేసుకుంటారని అన్నారు.. ప్రేమ గా హగ్ చేసుకుంటారని చెప్పారు. ఇదొక కొత్త కథ అని ట్విస్టు లు, టర్న్‌లు ఉంటాయని నేను చెప్పనని, కానీ మీ మనసు లకు హత్తుకునేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ సమంత మాట్లాడుతూ, షూటింగ్ టైమ్‌లో పాటలు విని ఖుషి ఆల్బమ్ లవ్‌లో పడిపోయానని అన్నారు. సెప్టెంబర్ 1న మీ అందరితో కలిసి మూవీ చూడాలని ఉందన్నారు. మేమెప్పుడూ మీ అందరికీ నచ్చే సినిమా ఇవ్వాలని కోరుకుంటామని, ఈసినిమాతో అలాంటి ప్రయత్నమే చేశామన్నారు..మైత్రీ ప్రొడ్యూసర్స్ నా ఫేవరేట్ ప్రొడ్యూసర్స్ అని అన్నారు. నా ఫేవరేట్ హ్యూమన్ బీయిర్స్ కూడ వాళ్లే అని అన్నారు. గత ఏడాదిగా నాకు వాళ్లు ఇస్తున్న సపోర్ట్ మర్చిపోలేనని అన్నారు. కెరీర్‌లో గుర్తుండి పోయే మూవీ 'ఖుషి' అని అన్నారు. ఇందులో నటించే అవకాశం ఇచ్చిన శివ నిర్వాణగారికి థాంక్స్ అన్నారు. ఖుషిలోచాలా మంది సీనియర్ ఆర్టిస్టులు ఉన్నారని, వారి కాంట్రిబ్యూషన్ సినిమాకెంతో బలాన్ని చ్చిందన్నారు. మీరు చూపించే ప్రేమకోసం హెల్దీగా తిరిగి వస్తానని, బ్లాక్‌బస్టర్ ఇస్తానని అన్నారు.కార్యక్రమంలో ఆనంద్ దేవరకొండ, సినిమాటోగ్రాఫర్ జి.మురళి, మైత్రీ సిఇఒ చెర్రీ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్, సారేగమా మ్యూజిక్ లేబుల్ నుంచి విక్రమ్ మెహ్రా తదితరులు మాట్లాడారు.

vaartha.com



న్యూ ఫొటోషూట్ ఐశ్వర్య లక్ష్మి

## 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' రిలీజ్ డేట్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ బ్యానర్లు గోదావరి డెల్టా నేపథ్యంలో పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రూపొందుతున్న చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి..కోసం యువ కెరటం విశ్వక్‌సేన్‌తో చేతులు కలిపారు.. మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ మునుపెన్నడూ చూడని గ్రే పాత్రలో కన్పించనున్నారు. క్రూరమైన, నేరపూరితమైన చీకటి సామ్రాజ్యంలోన సామాన్యుడి నుంచి సంపన్నుడిగా ఎదగాలని కోరుకునే వ్యక్తి కథగా ఈచిత్రం రూపొందుతోంది.. సితార ఎంటర్‌టైన్



మెంట్స్ నిర్మించిన డీజే టిల్లు చిత్రంతో రాధికగా ఎంతో పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి ఈచిత్రంలో కథానాయికగా నటిస్తునానరు. ప్రముఖ నటి అంజలి కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈసినిమా , రచయిత, దర్శకుడు కృష్ణచైతన్య మస్తిష్కంలో పుట్టిన ఆలోచన.. కథ పట్ల ఎంతో నమ్మకంగా ఉన్న ఆయన సృజనాత్మకతతోన ఈచిత్రాన్ని ఎంతో అందంగా మలుస్తున్నారు.. వైవిధ్యభరిత చిత్రాలతో తమ అభిరుచిని చాటుకున్న నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈచిత్రాన్ని ప్రేక్షకులను గొప్ప అనుభూతిని పంచే చిత్రంగా మలచటానికి ఏమాత్రం వెనక దుగు వేయకుండా రూపొందిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. విద్యార్థుల కోలాహలం మధ్య ఈ మ్యూజికల్ మెలోడీని ఆవిష్కరించారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి వెంకట్ ఉప్పులూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 8న విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. మరిన్ని అప్‌డేట్స్ త్వరలో అందిస్తామన్నారు.

## జాతర నేపథ్యంలో 'గణగణ మోగాలిరా..' సాంగ్

ఆర్ఎక్స్ 100, మహాసముద్రం చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందు తున్న చిత్రం 'మంగళవారం'. పాయల్‌రాజ్‌పుత్ ఒకప్రధాన పాత్రలో నటిస్తు న్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ.ఎం. నిర్మిస్తున్నారు. బుధవారం ఈసినిమా లోని తొలిపాట గణగణ మెగాలిరా.. విడుదల చేశారు. జాతర నేపథ్యం లో పాటను తెరకెక్కిం చారు. పాన్‌ఇండియా హిట్ కాంతారా , తెలుగు లో విరూపాక్ష సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టు కున్న బి.అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. విఎం మహాలింగం ఆలపించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ కథలో కీలక సందర్భంలో ఈపాట వస్తుందన్నారు. సినిమా చిత్రీకరణ పూర్తయిందని, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయని తెలిపారు. త్వరలోట్రైలర్, సినిమా విడుదల తేదీని వెల్లడిస్తామన్నారు.



## అంతా కలిసి చూడాల్సిన సినిమా

మైక్ మూవీస్ బ్యానర్‌పై వైవిధ్య మైన సినిమాలను నిర్మిస్తూ అభి రుచిగల నిర్మాతలుగా పేరు తెచ్చుకు న్నారు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెనడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల. వీరు నిర్మించిన మరో న్యూ కాన్సెప్ట్ మూవీ 'మిస్టర్ ప్రెగ్నెంట్'.. శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వం లో సయ్యద్ సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్ జంటగా నటించారు. ఈనెల 18న



'మిస్టర్ ప్రెగ్నెంట్' మూవీ నిర్మాతలు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల

ఈచిత్రం విడుదల కానుంది.. నైజాం ఏరియాలో ఈసినిమాను ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈసందర్భంగా నిర్మాతలు మీడియాతో మాట్లాడారు.అప్పిరెడ్డి మాట్లాడుతూ, మా సంస్థలోప్రతి సినిమా కొత్తగా ఉండేలా చూసుకుంటున్నామని అన్నారు. మేం సినిమాను చూశామని, అవుట్‌పుట్ ఊహించినట్టే వచ్చిందన్నారు. ఇటీవల మైత్రీ డిస్ట్రిబ్యూషన్ వాళ్లు చూశారని, సినిమా చాలా బాగుందని అన్నారని తెలిపారు. నిర్మాత వెంకట్‌రెడ్డి మాట్లా డుతూ, మా సంస్థలో ఇప్పటిదాకారా నాలుగు సినిమాలను సక్సెస్‌ఫుల్‌గా రిలీజ్ చేశామన్నారు.. ఈ సినిమాను కమర్షియల్ మూవీ ఫార్మాట్‌లో చూడకూడదని, మిస్టర్ ప్రెగ్నెంట్ చూశాకా చాలా మంది తమ ఎక్స్‌పీరియనన్స మాతో షేర్ చేసుకున్నారని అన్నారు. నిర్మాత రవీందర్‌రెడ్డి మాట్లా డుతూ, మా బ్యానర్‌లో ముగ్గురం నిర్మాతలం కలిసేసినిమాలు చేస్తున్నామని అన్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను నాగార్జునగారు విడుదల చేయటంతో మంచి బూస్టింగ్ వచ్చిందన్నారు.

## హైదరాబాద్‌లో మెరిసిన నోరా ఫతేహి



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తొలిపాన్‌ఇండియా మూవీ 'మట్కా'.. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో టాలీవుడ్ హీరోయిన్, డ్యాన్సర్ నోరా ఫతేహి ఒక హీరోయిన్‌గా నటిస్తున్నారు. వైర ఎంటర్‌టైన్ మెంట్స్ మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీస్థాయిలో నిర్మించనున్న ఈచిత్రం ప్రారంభోత్సవ వేడుక ఇటీవల ఘనంగా జరిగింది. నోరా ఫతేహికి డ్యాన్స్ నంబర్ ఉంటుంది.. తర్వాత పాత్ర ప్రిపరేషన్ కోసం వర్క్‌షాప్ లో పాల్గొన్నారు.. సబ్జెక్టును ఇష్టపడి, తన పాత్రను పోషిం చటానికి సిద్ధంగా ఉన్న నోరా, మేకింగ్ దశలో తప్పులు జరగకూడదని, అన్ని జాగ్రత్తలు తీసుకుం టున్నారు. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ సరసన మీనాక్షి చౌదరి మరోహీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఇందు లో నవీన్ చంద్ర, కన్నడ కిశోర్ నటిస్తున్నారు. ఈసినిమా కోసం 60వ దశకంలో వైజాగ్‌ను తలపించే భారీ వింటేజ్ సెట్‌ను నిర్మించనున్నారు. అప్పటి వాతావరణాన్ని, అనుభూతిని అందిం చటానికి యూనిట్ అన్నిజాగ్రత్తలు తీసుకుంటోంది.

## 'రోటరీ' బ్రాండ్ అంబాసిడర్‌గా కృష్ణచైతన్య

వందేళ్లకుపైగా ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది 'రోటరీ'. తాజాగా ఈసంస్థ మెంటల్ హెల్త్‌పై ప్రజల్లో అవగాహన కల్గించేందుకు మనోజ్ఞ పేరుతో వరుస కార్యక్రమాలు చేపట్టింది.. ఈ మనోజ్ఞ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా యంగ్ యాక్టర్ కృష్ణచైతన్య ఎంపిక య్యారు. ఒక మంచి సమాజికి సేవా కార్యక్రమానికి ప్రచారకర్తగా ఎంపిక కావటం సంతోషంగా ఉందని అన్నారు. మనోజ్ఞ కార్యక్రమం ప్రారంభోత్స వంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ బి. శంకర్‌రెడ్డి, కార్యక్రమం కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న డిస్ట్రిక్ట్ చైర్ మెంటర్ హెల్త్ రోటరేరియస్ డాక్టర్ వాసుప్రద కార్తీక్, సపోర్టింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్న సిఎండీ మా హాస్పిటల్స్ రోటరేరియస్ మిస్ సునీత కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తృణధాన్య వంటకాలను అందిస్తూ..



నల్లబియ్యం, ఎర్రబియ్యం వంటివి ఆరోగ్యానికి మంచిదని తెలిసినా అవి ఎక్కడ దొరుకుతాయి? తృణధాన్యాలతో చేసిన వంటకాలు తినాలనున్నా వండుకొనే ఓపిక కూడా ఉండాలిగా! అరుదైన ఆహార ధాన్యాలనీ, స్వచ్ఛమైన సేంద్రియ పదార్థాలనీ, తృణధాన్య వంటకాలని అందిస్తూ.. వ్యాపారంలో ముందు కెళ్తోంది విశాఖపట్నానికి చెందిన నాత్ర లక్ష్మీ తేజస్వి. గోవుల్ని కాపాడే క్రమంలో వచ్చిన ఈ వ్యాపార ఆలోచన గురించి తెలుసుకుందాం..

తానొకటి తలిస్తే, దైవమొకటి తలిచింది అంటారు కదా. నా విషయంలోనూ అలానే జరిగింది. నేనో జంతు ప్రేమికురాలిని. వీధుల్లో తిరిగే జంతువుల్ని చేర దీసేదాన్ని. ఈ క్రమంలోనే ఆర్గానిక్ ఉత్పత్తుల గురించి తెలుసుకున్నా. అదే నా వ్యాపారానికి నాందైంది. మాది విశాఖపట్నం దగ్గర మధురవాడ. నాన్న రఘునాథ రాజు లెక్చరర్. అమ్మ సుజాత. నాకో అక్క, ఎంటెక్ పూర్తిచేసి బెంగళూరుకు చెందిన సంస్థలో ఆపరేషనల్ మేనేజర్‌గా పని చేసేదాన్ని. ఖాళీ సమయాల్లో జంతు సంరక్షణ చేసేదాన్ని. ఒక రోజు ఆఫీస్‌కి వెళ్లే దారిలో ఆవులను కబేళాకు తరలించే వ్యాన్ ఒకటి కనిపించింది. వెంటనే పోలీసులకి సమాచారమిచ్చా. గోవులను సురక్షిత ప్రదేశానికి పంపించా. కొన్ని రోజుల తర్వాత వెళ్తే అవి అక్కడ లేవు. అడిగితే చనిపోయాయన్నారు. వీల్లూ ఆవుల్ని చంపేవాళ్లతో ఏకమయ్యారని అర్థమైంది. పోలీసులకు చెబితే పట్టించుకోలేదు. అప్పుడే వీటిని అమ్మే ప్రాంతం గురించి తెలుసుకున్నా. విజయనగరం దగ్గర ఆల్లమండ గ్రామంలో విక్రయిస్తున్నారని తెలిసి అక్కడికి వెళ్లాను. రైతులతో మాట్లాడితే.. పెంచలేక పోతున్నామని కొందరు, ముసలివి అయిపోయాయని ఇంకొందరు చెప్పారు. అప్పుడే వాళ్లకి పశు వ్యర్థాలతో చేసే పంచగవ్య ఉత్పత్తుల గురించి చెప్పి.. అవగాహన కల్పించా. అంతావిని.. మార్కెటింగ్ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆవుల విక్రయాల్ని ఎలానూ ఆపలేకపోయా. కనీసం ఆసక్తి ఉన్న వీళ్లనైనా ప్రోత్సహిస్తే కొన్ని గోవులనైనా రక్షించొచ్చు అనిపించింది. అలా పంచగవ్య ఉత్పత్తులతో నా వ్యాపారం ప్రారంభమైంది.

**నేనే అందుకు సాక్ష్యం...** 19 ఏళ్లకే నాకు థైరాయిడ్, పిసిఓడి సమస్య ఉన్నాయి. దాంతో అధిక బరువు. చాలా ఒత్తిడికి లోనయ్యా, మందులు వాడినా ప్రయోజనం లేకుండా పోయింది. ఆన్‌లైన్‌లో పరిష్కార మార్గాలు వెతికా. అప్పుడే నాకు రసాయనాలు వాడని సేంద్రియ ఉత్పత్తుల గురించి తెలిసింది. సిద్ధ జొన్నలను నా ఆహారంలో భాగంగా చేసుకున్నాక మంచి ఫలితాలు వచ్చాయి. ఆ ప్రయోజనాలని అందరికీ చెప్పాలనుకున్నా.

అప్పుడే స్టోర్ పెట్టాలన్న ఆలోచన వచ్చింది.

**బంకమట్టితో కట్టా...** మా దుకాణాన్ని పర్యావరణహితంగా ఉండేలా బంకమట్టి, గాజుసీసాలు, గడ్డి ఉపయోగించి నిర్మించా. దీనికి ఆరునెలల పట్టింది. నేను ఉద్యోగం చేసి దాచిపెట్టిన మొత్తాన్ని దీనిపైనే పెట్టా. నాన్న కొంత మొత్తం ఇచ్చినా సరిపోలేదు. నా స్నేహితులతో చెబితే.. ఇద్దరు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చారు. రూ.25 లక్షలతో 2021లో స్వచ్ఛా నేచురల్స్ ప్రారంభమైంది. అన్ని రకాల చిరుధాన్యాలు, ఎర్ర, నల్ల, చిట్టి ముత్యాలు, సిద్ధ జొన్నలు ఇలా అరుదైన ఆహారధాన్యాల్ని దుకాణంలో ఉంచాం. డ్రైఫ్రూట్ లడ్డూలు, తృణధాన్యాలతో చేసిన నూడుల్స్, చపాతీలు, పరోటా వంటి రెడీటుకుక్ వంటకాలు అమ్మేవాళ్లం. మొదటి ఆరునెలలూ అంతగా కొనుగోళ్లు లేవు. నేను డీలా పండిన ప్రతిసారి అక్క, నాన్న ధైర్యం చెప్పారు. అన్ని ఒడుదొడుకులు దాటి సంవత్సరం తిరిగేలోపే మా పెట్టుబడి మాకు వచ్చేసింది. ప్రస్తుతం రూ.60 లక్షల వరకూ టర్నోవర్ చేస్తున్నాం. స్టోర్‌కి వచ్చిన పెద్దవాళ్లు అప్పట్లో మా ఇళ్లు ఇలానే బంకమట్టితో ఉండేవంటూ గుర్తుచేసుకుని నాకు చెబుతుంటే సంతోషంగా అనిపించేది. వాళ్ల ప్రశంసలే నాకు కొత్త ఉత్తేజాన్నిస్తున్నాయి. దీనంతటికి కారణమైన గోవులను రక్షించడానికి మంచి ప్రదేశాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. ఇప్పటికే చుట్టుపక్కల ఏడు గ్రామాల్లో వీటిని రక్షించడానికి అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నా. ❑

# సర్వశుభకరం 'శ్రావణం'

**శ్రీమహావిష్ణువు** జన్మ నక్షత్రంమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో వ్రతాలు, పూజలు ఆచరించడం ఎంతో శుభకరమని మన పురాణాలు చెబుతున్నాయి. అంతే కాకుండా చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించే మాసం కావడంతో శ్రావణ మాసంగా పాచుర్యం పొందింది. ఈ మాసం ముఖ్యంగా మహిళలకు ఎంతో సౌభాగ్యప్రదం. ఈ నెలంతా ప్రతి ఇంటా ఆధ్యాత్మిక సుమాల గుబాళింపులే దర్శనమిస్తాయి. శ్రావణ మాసంలో మంగళ, శుక్రవారాలలో అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో నిండు మనసుతో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం, సౌభాగ్యప్రదమయిన శ్రావణ మాసంలో మహిళలు భక్తి శ్రద్ధలతో చేసే వ్రతం ఐశ్వర్యాలనిస్తాయని చెబుతారు.



శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజిస్తే శుక్రగ్రహ దోషాలు కూడా నివారణ అవుతాయని మహిళలు నమ్ముతారు. అందుకేఈ మాసమంతా మహిళలలో భక్తిభావం పొంగిపొర్లుతుంది. ఏ ఇంటిలో చూసినా వ్రతాలు, నోములతో ఆధ్యాత్మక భావం కనపడుతుంది. కుటుంబసభ్యుల సంక్షేమం కోసం వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించి, లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందుతారు. సృష్టి, స్థితి లయకారిణి అయిన అమ్మవారు అనంత శక్తి స్వరూపిని. ఈ ప్రపంచమంతా సర్వం తానై ఇమిడి ఉంది. అమ్మ కరుణ ఉంటే చాలు కష్టాలు, దుఃఖాలు అన్నీ క్షణంలో మటుమాయమై పోతాయంటారు. సకల శుభాలనిచ్చే శ్రీ మహాలక్ష్మి శ్రావణమాసములో వరలక్ష్మిగా పూజలందుకుంటుంది. వరలక్ష్మిదేవిని భక్తితో పూజించి, నిష్టగా, నైవేద్యాలు సమర్పించిన వారింట అమ్మవారు కొలువై ఉంటుంది. వరలక్ష్మిదేవిని భక్తితో పూజించి, నిష్ఠగా, నైవేద్యాలు సమర్పించిన వారింట అమ్మవారు కొలువై ఉంటుందని భక్తుల విశ్వాసం. శ్రావణ పౌర్ణమినాడు సోదర అనుబంధాల్ని గుర్తుచేసి ఆత్మీయానురాగాల పండుగ రాఖీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలకు రక్షణగా నిలవడడమే ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం. విశేష ఫలితాలిచ్చే శ్రావణమాసం మహిళలందరికీ మంగలప్రదమైనది.. ఎంతో శుభదాయకమైనది.

**- కాయల నాగేంద్ర**

# మూడు రంగుల సోయగాలు



త్రివర్ణ పతాకాన్ని స్ఫూర్తిగా తీసుకొని మువ్వన్నెల జెండా థీంను యువత అనుసరిస్తోంది. ఆహార్యం నుంచి ఆలంకరణ వరకు కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలను మిళితం చేసుకొని మరీ మురిసిపోతోంది. పడతులు మూడు రంగుల చీరలో మెరిసిపోతూ.. మేకప్‌లోనూ ఈ ట్రెండ్‌ని అనుసరిస్తున్నారు. నగ సౌందర్యంలోనూ మూడు రంగులద్దుకొంటున్నారు.















## రబ్డీ క్యారెట్ హాల్వా



**కావాల్సినవి :** క్యారెట్- కేజి, చక్కెర-మూడు కప్పులు, నెయ్యి-మూడు పెద్ద చెంచాలు, కండెన్స్‌డ్ మిల్క్-సగం టిన్, చిక్కటి పాలు- లీటరు, యాలకుల పొడి-చెంచాన్నర, చెర్రీలు, డ్రైఫ్రూట్స్-కొన్ని (అలంకరణకు)

**తయారీ :** క్యారెట్‌ను శుభ్రంగా కడిగి, ఆరిన తర్వాత పొట్టు తీసి సన్నగా తురమాలి. పొయ్యి మీద అడుగు మందంగా ఉండే గిన్నె పెట్టి పాలు పోసి వేడి చేయాలి. అవి మరుగుతున్నప్పుడు క్యారెట్ తురుము వేసి పాలు సగమయ్యే వరకు మూత పెట్టి ఉడికించాలి. మద్యలో కలుపుతూ ఉండాలి. బాగా దగ్గర పడ్డాక నెయ్యి, చక్కెర వేసి మరో పది నిమిషాలు కలుపుతూ ఉండాలి. పదార్థాం నుంచి నెయ్యి పైకి తేలే వరకు చిన్నమంటపై మగ్గించాలి. పొయ్యి కట్టేసి క్యారెట్ మిశ్రమాన్ని చల్లార్చుకోవాలి. ఈ సమయంలో రబ్డీని తయారు చేసుకోవాలి. సాధారణంగా రబ్డీని పాలను మరిగించి తయారు చేస్తారు. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. అలా కాకుండా సులువుగా చేసుకునేందుకు కండెన్స్ మిల్క్‌ను వాడుకోవచ్చు. గిన్నెలో పంచదార, కండెన్స్‌డ్ పాలు పోసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పొయ్యి మీద పెట్టి చిన్న మంటపై మరిగించాలి. యాలకుల పొడి వేసి స్టవ్ ఆఫ్ చేసి రబ్డీని చల్లార్చాలి. ప్లేట్‌లో క్యారెట్ హాల్వా తీసుకుని రబ్డీ, డ్రైఫ్రూట్స్, చెర్రీలతో అలంకరించుకుంటే తియ్యటి క్యారెట్ రబ్డీ హల్వా రెడీ. దీన్ని వేడి వేడిగా లేదా చల్లచల్లగా ఎలాగైనా తినొచ్చు. ❑

# వీటితో తక్షణ శక్తి !



పండ్లతో శరీరానికి కావలసిన పోషకాలు. యాంటీ ఆక్సిడెంట్లు అభిస్తాయి.

- బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్, రాస్ప్‌బెర్రీస్, గూస్‌బెర్రీస్ అని రకరకాల బెర్రీలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, తగినంత ఫైబర్ లభిస్తుంది. రోజూ అరకప్పు నుంచి ఒక కప్పు బెర్రీస్ తీసుకోవాలి గ్రిల్డ్ మీట్, సలాడ్స్‌తో కలిపి కూడా బెర్రీస్ తినొచ్చు.
- యాపిల్స్, పియర్స్‌లో చక్కెర తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.
- నిమ్మజాతి పండ్లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కానీ ద్రాక్షపండ్లలో ఉండదు. వీటిని సలాడ్స్‌తో కలిపి తీసుకోవచ్చు. ద్రాక్షను అవకాడో ముక్కలతో కలిపి తీసుకుంటే మరింత ఆస్వాదించవచ్చు.
- యాపిల్స్, పియర్స్‌లో మాదిరిగానే ఆప్రికాట్స్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. అంతేకాకుండా విటమిన్ సి, ఫైబర్ అధికంగా లభిస్తుంది.
- అరటి పండ్లు ఏడాది పొడవునా లభిస్తాయి. వీటిని ఎనర్జీ పవర్ హౌజ్‌లుగా చెప్పుకోవచ్చు.
- వేసవిలో ముందుగా ఇష్టపడేది మామిడి పండ్లనే. ఈ సీజన్‌లోనే మామిడి పండ్లు లభిస్తాయి. నేరుగా తినే కన్నా జ్యూస్ రూపంలో తీసుకుంటే తక్షణ శక్తి లభిస్తుంది. శరీరానికి కావలసినపోషకాలు సమకూరుతాయి. ❑


# డాక్టర్ల సూచనలు పాటించండి !

వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** వంద అబద్ధాలు చెప్పి ఒక పెళ్లి చేయమంటారు పెద్దలు. మేము ఒకే అబద్ధం చెప్పి మా అమ్మాయి పెళ్లి చేశాము. ఇప్పుడు కుటుంబ, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నాము. వియ్యపువారి దృష్టిలో మోసగాళ్లుగా ముద్రపడ్డాము. అల్లుని దృష్టిలో ద్రోహులుగా మిగిలిపోయాము. కూతురి కోపావేశాలకు గురి అవుతున్నాము. మాకు ఒక్కతే అమ్మాయి. మా వారు ట్యాక్సీ డ్రైవర్, నేను టైలర్. చాల కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాము. వృద్ధులైన మా అత్తమామలు మాపైన ఆధారపడి ఉన్నారు. ఉన్న ఒక కూతురిని ప్రయోజకురాలిని చేయాలని కొద్ది పేరున్న స్కూలులో పదవతరగతివరకు చదివించాము. తరువాత ఆమెనుఎలాగైనా డాక్టరును చేయాలన్న ఉద్దేశ్యంతో కొంత మంచి పేరున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో చేర్చాము. పదివరకు బాగా చదివిన ఆమె ఇంటర్‌లో చేరిన తరువాత కొంత వెనుకబడింది. భయం, ఆందోళనకు గురయ్యేది. అర్థంకాలేదని చదివిందే చదవడం, రాసిందే తిరిగి రాయడం చేసేది. అలాగే నిదానంగా అన్నం తినడం అలవాటు చేసుకున్నది. బాత్‌రూమ్‌కు వెళితే కనీసం అర్ధగంట అక్కడే గడిపేది. రాను రాను కాలేజికి పోనని మెండికేయడం ప్రారంభించింది. చాలా కష్టం మీద ఇంటర్ మొదటి సంవత్సరం చదివించాము. అయితే పరీక్షలో రెండు సజెక్టుల్లో ఫెయిలయ్యింది. దీంతో ఆమెకు చదువు పట్ల మరింత భయం పెరిగింది. ఇక కాలేజి మానేస్తానని మొరాయించింది. దీనితో ఆమె మనసు మార్చడానికి సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ చేయించాము. ఆయన పరిశీలించి మా అమ్మాయి తీవ్రమైన అబ్సెసివ్ ఆంపల్సివ్ డిజార్డర్‌తో బాధపడుతున్నదని చెప్పారు. అలాగే ఒత్తిడి తట్టుకోలేక కొద్దిపాటి డిప్రెషన్‌కు గురవుతున్నట్టు తెలిపారు. చిన్న తనం నుంచి అమ్మాయిలలో అనొరెక్సియా నర్వోసా (ఆహారం తక్కువగా తినడం) సమస్య ఉన్నట్టు గుర్తించారు. 18 సంవత్సరాల వయస్సు ఉన్న ఆమె కేవలం 39 కిలోల బరువు ఉంది. అన్ని పరిశీలించిన ఆయన కౌన్సెలింగ్ సరిపోదని సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించమని సూచించారు. దీంతో సైకియాట్రిస్టు ద్వారా చికిత్స ప్రారంభించాము. ఏడాదిపైగా మందులు వాడిన తరువాత ఆమెలో తీవ్రత కొంత తగ్గింది. డాక్టరు కూడ డొసు తగ్గించారు. ఇక పెళ్లి అయినా చేస్తే బాధ్యత తీరిపోతుందని భావించాము. డాక్టరును అడిగితే ఫరవాలేదని చెప్పారు. అయితే మందులు, చికిత్సకొనసాగించాలని, పెళ్లివారికి విషయం చెపితే మంచిదని అన్నారు. అయితే డాక్టరు మాటలను కొంత నిర్లక్ష్యం చేశాము. అమ్మాయి డాక్టర్ కాలేకపోయానన్న దిగులు వల్ల సరిగా తినడం లేదని వియ్యపువారికి చెప్పారు. పెళ్లయితే ఇవన్నీ మరచిపోతాదని, ఒక బిడ్డ పుడితే పూర్తిగా మారిపోతుందని మా తెలివి తేటలు ప్రదర్శించి చెప్పాము. వారు నమ్మి పెళ్లికి సమ్మతించారు. దీంతో మందులు కూడ అవసరం లేదనుకుని మానేశాము. నెల తరువాత శక్తి మేరకు పెళ్ళి చేశాము. పెళ్లయిన మూడు నెలలకే అమ్మాయి గర్భం దాల్చింది. అయితే మళ్లీ సమస్యలు మొదటికి వచ్చాయి. దీంతో ఆమె భర్త, అత్త మామలు నిలదీసి నిజాలు రాబట్టారు. మమ్మల్ని దోషులుగా నిలబెట్టి, చీవాట్లు పెట్టారు. వారే మళ్లీ డాక్టరు వద్దకు తీసుకెళ్లారు. అయిన గర్భం దాల్చిన సమయంలో సైకియాట్రిస్టు మందులు వాడటం మంచిది కాదని చెప్పారు, గైనకాలజిస్టు సలహా తీసుకుంటే మంచిదన్నారు. గైనకాలజిస్టు ఈ దశలో మందులు వాడటం వల్ల బిడ్డపై దుష్ఫలితాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఆమె పరిస్థితి చూసి అబార్షన్ చేయిస్తే మంచిదన్నారు. తల్లి బరువుతక్కువగా ఉందని పైగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నందున, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా పుడుతుందని చెప్పలేమన్నారు. అయితే మా అమ్మాయి అత్తమామలు, భర్త అబార్షన్ చేయించడానికి సమ్మతించడం లేదు. మందులు మానేసి, మంచి ఆహారం పెట్టి తొమ్మిదినెలలు భరిద్దామని అంటున్నారు. ప్రసవించిన తరువాత, చికిత్స ప్రారంబిద్దామని అంటున్నారు ఈ దశలో ఏమి చేస్తే మంచిదో సలహా ఇవ్వండి. **- ఒక సోదరి, మహబూబ్‌నగర్**



**జవాబు :** అమ్మా మీరు సంక్లిష్ట ప్రశ్నవేశారు. శారీరక ధర్మం, సామాజిక న్యాయం, వైద్య శాస్త్రం మూడు మూడు కోణాల్లో ఆలోచింపజేస్తున్నాయి. మూడు మార్గాలు సూచిస్తున్నాయి. యే నిర్ణయం తీసుకున్నా మంచి, చెడులు తప్పవు. అబార్షన్ చేయించడం ధర్మకాదని కొందరు భావిస్తారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం అనేవారు ఉన్నారు. అయితే క్లిష్టమైన సమయంలో అబార్షన్ చేయించడం మంచిదని వైద్యులు, విజ్ఞులు అంటారు. ఇప్పుడు అబార్షన్ చేసినా, మళ్ళీ పిల్లలను కనే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ఆ వివరాలు గైనకాలజిస్టు చెపుతారు. మీ వియ్యపువారు అన్నట్టు తొమ్మిది నెలలు భరిస్తే బిడ్డపుడుతుందనడంలో సందేహం లేదు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటే దానికి మించిన సంతోషం లేదు. అయితే పుట్టేబిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్ని గ్యారంటీ లేదు. గర్భంవల్ల మరింత ఒత్తిడిపెరిగి తల్లిలో రుగ్మతలు తీవ్రం కావచ్చు. ప్రినేటల్ డిప్రెషన్, సైకోసిస్ తలెత్తె అవకాశము ఉంటుంది. దానివల్ల మరిన్ని సమస్యలు ఉత్పన్నం కావచ్చు. అమ్మాయి బరువు తక్కువగా ఉంది. పైగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నందున అబార్షన్ చేయించడమే మంచిదని ఎక్కువ మంది భావిస్తారు. అయితే బయటివారి భావాలు వేరు వైద్య శాస్త్రం చదివిన డాక్టర్ల సలహాలు వేరు. సెంటిమెంట్లకు తావు లేకుండా డాక్టర్ల సూచనలు పాటించడమే శ్రేయస్కరం. ❑

# (అ)ద్వితీయ సాయీ పత్రిక



ఆధ్యాత్మికం

అది మార్చి 1923వ 18వ తారీకు, ఆదివారం, చైత్ర మాసం శుక్ల పక్ష పాడ్యమి-అంటే ఆ దినం ఉగాది. ఆ శుభ దినాన శ్రీ సాయి లీల మ్యాగజైన్ ప్రారంభమైంది. ఇది సాయి పరంగా రెండవ మ్యాగజైన్. మొదటి మ్యాగజైన్‌ను పూనా నుండి విడుదల చేశారు. సాయి భక్తుడైన హరి వినాయక్ సాఠే తదితరులు. అయితే మొదటి మ్యాగజైన్‌ను కొద్ది కాలంలోనే మూసి వేశారు.

ఈ శ్రీ సాయి లీల 2018 నాటికి 95 వసంతాలు పూర్తి చేసుకుంది. శ్రీ సాయి లీలా మ్యాగజైన్‌కు మొది సంపాదకుడు శ్రీ గణేశ్ మహాజని. ఆయనను అందరూ కాకా మహాజని అని పిలుస్తారు. పత్రిక మరాఠీ భాషలో ఉండటం వల్ల, సంపాదకీయం మరాఠీలోనే ఉండేది. మొదటి పత్రిక మాదిరి లేదా నమూనాగా విడుదల చేశారు.



సాయి భక్తులకు ఉచితంగా ఒక కాపీ పంపి వారిని చందాదారులుగా చేర్చి పత్రికను ప్రోత్సహించండి. అని మనవి చేశారు. సంపాదకులు. పత్రిక స్థాపనకు ముఖ్యమైన రెండు ఉద్దేశాలు ఇలా ఉన్నవి. సాయి లీలలను అన్నింటిని పోగుచేసి, ప్రచురించటం కష్టం. కనుక వీలయినన్ని సాయి లీలలను పోగుచేసి, ప్రచురించటం ఇంకా భక్తుల అనుభవాలను భక్తుల శీర్షిక కిందను, శ్రీ సాయి సచ్చరితను ధారావాహికంగా ప్రచురించటం. అలా మొదలైన ఈ పత్రిక ఇంతింతై వటుడింతై నట్లు, అనేక వేల కాపీలతో, అనేక భాషలలో, దేశ, విదేశీ సాయి భక్తుల, ఇతరుల ఆదరాభిమానాలు పొందింది. ఆనాడు హేమాడ్ పంత్ ప్రారంభించిన సాయి సచ్చరిత్ర తరువాత ఆంగ్లంలో కూడా అనువాదమై ప్రచురితమైంది. సాయిలీల సాయీసరస్వతి నుదిటి తిలకం.

**- యం.పి.సాయినాథ్**






తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

17 గురువారం, ఆగస్టు 2023


# రైతును రాజు చేసే బాధ్యత నాదే.

## -తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

రైతు ను రాజు చేసే బాధ్యత నాదేనని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముక్తకంఠంతో పలికారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం ఏడిద గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రైతులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ రైతు లేనిదే దేశం లేదని, రైతు ఆరోగ్యం గురించి ఆలోచించకుండా, సెలవులు తీసుకోదని అన్నారు. రైతు కరోనా విపత్కర పరిస్థితులలోనూ దేశమంతా లాక్ డౌన్ విధించి ఫ్యాక్టరీలు, ఆఫీసులు, షాపులు అన్నింటినీ మూసివేస్తే రైతు మాత్రం పంటలు పండించి దేశంలో ఆహార కొరత లేకుండా చేసిన ఘనత రైతుల దేనన్నారు. గోదావరి జిల్లాలలో జాతీయ రహదారి వెంబడి కాటన్ దొర విగ్రహాలు ఉన్నాయంటే నాడు వృధాగా పోతున్న నీటి వనరులను ధవళేశ్వరం బ్యారేజ్ నిర్మించి బీడు భూములను పంట భూములుగా మార్చిన ఘనత కాటన్ దొరదేనన్నారు. అదేవిధంగా నాడు పోలవరం ప్రాజెక్టును నిర్మించి ఉంటే తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచేయన్నారు.నేడు సైకో ముఖ్యమంత్రి జగన్ పాలనతో రివర్స్ టెండరింగ్ రివర్స్ గేర్ పాలనతో పోలవరం బలైపోయిందని దుయ్యబట్టారు. కాలువలలో పూడికలు తీయడం లేదని మర్శించారు.తన పాలనలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకువచ్చి మూడంచెల విధానంతో రైతులకు అప్పగించి చివరి ఎకరాకు సాగునీరు అందించే విధంగా బాధ్యతలు రైతులకే ఇచ్చామన్నారు. ఈ జగన్ అసమర్థ, దద్దమ్మ పాలనతో రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించకపోవడం వలన వృధాగా నీరు సముద్రంలో కలిసి పోతుందని, పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయకుండా పోయిందని, చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాల మెయింటెనెన్స్ డబ్బులు ఇవ్వకపోవడంతో వాటిని ఇప్పటి వరకు ప్రారంభించలేదన్నారు. ఐదేళ్ల పాలనలో ఏ రైతన్న ఆనందంగా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. పండించిన ధాన్యానికి సరైన ధర ఇవ్వకుండా తీసుకున్న ధాన్యానికి కూడా డబ్బులు చెల్లించటం లేదంటూ విమర్శించారు. ఆర్బీకే కేంద్రాలు రైతుల పాలిట శాపంగా మారాయ న్నారు. దేశానికే అన్నపూర్ణగా ఉపయోగ గోదావరి జిల్లాలు పేరొందాయన్నారు. మీరు ఓటు వేస్తేనే ఐదేళ్ళ పాలన చేస్తాం.. ఆలోచించి ఓటు వేయండి.. పట్టం. కట్టండి పనిచేసే చూపిస్తా.. భవిష్యత్తుకు నేనే గ్యారెంటీ అంటూ చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జోగేశ్వరరావు టిడిపి నేతలు



# ఆదిత్య లో ఆంగ్ల భాషా ప్రావీణ్యం పై శిక్షణ

**గండేపల్లి ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)కళాశాల బేసిక్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విదేశీ భాషల విశ్వవిద్యాలయము నుండి డా.జి.సువర్ణ లక్ష్మి, ప్రో.కె.వెంకట్ రెడ్డి,విజ్ఞాన జ్యోతి కళాశాల నుండి ప్రో. ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆంగ్లభాషా బోధనలో సాంకేతికతను ఏకీకృతం చేయడం, ఎడ్యుకేషన్ లో టెక్నాలజీ తాజా పురోభివృద్ధి గురించి పరస్పర చర్చలు ద్వారా ఈ సమావేశంలో పలువురు ఆంగ్లభాషా నిపుణులు తమ తమ అనుభవాలను అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ సాగిన కార్యక్రమం ఆద్యంతం ఎంతో విజ్ఞానదాయకంగా విజయవంతంగా జరిగింది. ఈ ఫాకల్టీ డెవలెప్మెంట్ ప్రోగ్రాం లో వివిధ కళాశాలల నుండి ఆంగ్ల భాషా బోధన సిబ్బంది పాల్గొన్నారు. డా. జె.ఎం.కాంతి తిలక కో–ఆర్డినేటర్ గా వ్యవహరించగా ప్రో. టి.నీలిమ సహాయ సహకారాలు అందించారు.



# డ్రైనేజీలలో చెత్త వేస్తే కఠిన చర్యలు

## - కమిషనర్ నాగ నరసింహారావు హెచ్చరిక - పారిశుధ్య పనుల ఆకస్మిక తనిఖీ

**కాకినాడ సిటీ,ఆగస్టు 16,(ప్రభాతవార్త)**

డ్రైనేజీలలో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు స్పష్టం చేశారు. స్థానిక జగన్నాధపురం 20 వ డివిజన్ లోని ముత్తా నగర్, బాలయోగి విగ్రహం రోడ్డు ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని డ్రైనేజీలలో చెత్త వేయడాన్ని గుర్తించారు. ఆ ప్రాంతంలోని స్థానికులను పిలిచి మాట్లాడారు. తూరంగి ప్రాంతానికి చెందిన ప్రజలు ఈ చెత్తను తీసుకువచ్చి డ్రైనేజీలలో వేస్తున్నట్లు గమనించారు. ఇకపై అలా చేయవద్దని, చెత్తను డ్రైనేజీలలో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై స్థానిక ప్రజలలో అవగాహన కల్పించాలని, చెత్తను డ్రైన్ లో వేయకుండా నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని అక్కడి శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సెక్రటరీలను ఆదేశించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం నగరపాలక సంస్థ తరపున ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ, కొన్నిచోట్ల స్థానికుల నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో ఆశించిన ఫలితాలు రావడం లేదన్నారు. డ్రైనేజీలలో చెత్త పేరుకుపోవడం వల్ల మురికినీటి పారుదలకు ఆటంకంగా మారుతోందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు, పారిశుధ్య విభాగం మధ్య సమన్వయం ఉన్నప్పుడే మరిన్ని మంచి సేవలు అందించగలమన్నారు. ప్రజలు తడి పొడి చెత్తను వేరువేరుగా విభజించి మాత్రమే అందజేయాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



# వారధి తో మోసాల పట్ల ప్రజలకు అవగాహన

## -ఎస్ఐ గణేష్ కుమార్

**గండేపల్లి ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెంలో ఎస్ఐ గణేష్ కుమార్ వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల లోన్ యాప్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వారు చెప్పే మాయమాటలు నమ్మకూడదని, ఎవరైనా బ్యాంక్ నుండి ఫోన్ చేస్తూ ఉన్నామని అప్డేట్ కోసం ఓటిపి అడిగితే వారి మాటలు నమ్మి ఓటిపి చెప్పకూడదని, రాబోయే ఎలక్షన్ దృష్ట్యా ప్రజలు ఏ విధమైన గొడవలు పడకూడదని దొంగతనాలు జరగకుండా ఏ విధంగా జాగ్రత్త పడాలో, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎలా జాగ్రత్త పడాలో ప్రజలకు అవగాహన కల్పించారు. యువత బెట్టింగుల జోలికి వెళ్ళకూడదని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో సూరంపాలెం సర్పంచ్ మారిశెట్టి గంగభవాని, పోశ్ని బాబురావు గ్రామస్తులు పాల్గొన్నారు




# రైతులకు అందుబాటులో ఉండాలి

## క్రొవ్విడి సర్రాజు

**కోరుకొండ ఆగస్టు 16 (ప్రభాతవార్త)**


మండలంలోని పనిచేసే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉండాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ క్రొవ్విడి సర్రాజు అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సలహామండలి సమావేశానికిముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,కోరుకొండ మండలంలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అందించాల్సిన ఫెర్టిలైజర్స్ సకాలంలో అందించాలని, ఏ రైతు భరోసా కేంద్రాల్లో కూడా స్టాకు మిగలకుండా రైతులకు అందించాలని, అలాగే సచివాలయ టైంని ప్రాతిపదికగా తీసుకోకుండా ఉదయాన్నే రైతు భరోసా కేంద్రాల వద్ద విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బీకే మల్లికార్జునరావు, వ్యవసాయాధికారిణి గౌరీ, హార్టికల్చర్ ఆఫీసర్ బి.రిణి, వ్యవసాయ ల్యాబ్ ఏ.ఓ. తులసి, డైరెక్టర్లు చొంగా శివయ్య, కోడెనాగుల వెంకటేశ్వరరావు, దాడి శివాజీ,వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# అధ్వానం పారిశుధ్యం

**సీతానగరం ఆగస్టు 16 ప్రభాతవార్త.**

మండలంలో ఇనగంటి వారి పేట గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. రోజుల తరబడి డ్రైనేజీ వ్యర్థాలతో ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. డ్రైనేజీలు తీసి పది రోజులు కావస్తున్న ఆ వ్యర్థాలను తరలించకపోగా డ్రైనేజీ పై ఉన్న మూతలను కూడా అలాగే వదిలేశారు. పారిశుధ్యం అధ్వానంగా తయారవడంతో దోమలు కాలనీవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేసి అనారోగ్యానికి గురి చేస్తున్నాయని తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి పారిశుద్యాన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



# రావులపాలెంలో చంద్రబాబు బహిరంగ సభ

## - మార్కెట్ రోడ్డులో సభా వేదిక

## - జిల్లాలో మూడు రోజుల పాటు చంద్రబాబు పర్యటన

**రావులపాలెం, ఆగస్టు 16, ప్రభాత వార్త) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 17వ తేదీ గురువారం కొత్తపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో బహిరంగ సభ జరగనుంది. దీనికి సంబంధించి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 16వ తేదీ బుధవారం నుంచి నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చంద్రబాబు పర్యటిస్తారు. ఇందులో భాగంగా ఈనెల 16వ తేదీ బుధవారం రాజమండ్రి విమానాశ్రయం నుంచి బయలుదేరి ఆలమూరు మండలం మడికి, దుళ్ళ మీదుగా మండపేట నియోజకవర్గంలో ప్రవేశిస్తారు. మండపేట మండలంలోని ఏడిద గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం బైపాస్ రోడ్డు మీదగా రాజారత్న సెంటర్ కు చేరుకుని అక్కడి నుంచి రోడ్ షో ద్వారా వేగుళ్ళ వీర్రాజు సెంటర్ (కలువపువ్వు సెంటర్) కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన భవిష్యత్ కు గ్యారంటీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. బహిరంగ సభ అనంతరం ఆలమూరు రోడ్డులో ఉన్న బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాలులో రాత్రికి బస చేస్తారు. 17వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం గుమ్మలేరు, జొన్నాడ మీదుగా రావులపాలెం చేరుకుంటారు. గుమ్మలేరు నుంచి భారీ మోటార్ సైకిళ్ళ ర్యాలీగా చంద్రబాబును రావులపాలెం తీసుకొచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. సాయంత్రం 4 గంటలకు రావులపాలెం మార్కెట్ రోడ్డులో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సభ అనంతరం అమలాపురం బయలుదేరి వెళ్తారు. 18వ తేదీ శుక్రవారం అమలాపురం నియోజకవర్గంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో రావులపాలెం ప్రధాన రహదారులు స్వాగత ద్వారాలు, ఫ్లెక్సీలు, తోరణాలతో కళకళలాడుతున్నాయి.



# మహాశక్తి చైతన్య రథయాత్రకు విశేష స్పందన

**పి. గన్నవరం ఆగస్టు 16 (ప్రభాతవార్త)**

నియోజకవర్గంలో నిర్వహిస్తున్న టిడిపి మహాశక్తి చైతన్య రథయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు వివరించారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని తొర్రేడు గ్రామంలో బసచేసిన చంద్రబాబును బుధవారం టిడిపి పి గన్నవరం నియోజకవర్గ సహా సమన్వయకర్త నామన రాంబాబు, ఎంపీపీ అంబటి భూలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపీ భూలక్ష్మి ఈ సందర్భంగా టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను రూపొందించడం పై హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీపీ అంబటి భూలక్ష్మి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పి గన్నవరం నియోజకవర్గానికి చెందిన మహిళా నాయకులతో కలిసి తన వంతుగా టిడిపి చైతన్య రథయాత్రలో పాల్గొంటూ ప్రజలకు మహిళలకు టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలను వివరించడం జరుగుతుందని ఎంపీపీ అంబటి భూలక్ష్మి చంద్రబాబుకు వివరించారు. అదేవిధంగా నామన రాంబాబు కోనసీమ ప్రాంతంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పి. గన్నవరం టిడిపి ముఖ్య నేతలు ఉన్నారు



# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం..

## హెచ్ఎం వరప్రసాద్..

**అంబాజీపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త..**

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంత అవసరమని, ముఖ్యంగా పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందివ్వడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరధాని లక్ష్మివరప్రసాద్ అన్నారు. మండలంలోని ఇసుకపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాల అసెంబ్లీ నిర్వహించుటకు డ్రమ్స్, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల నిమిత్తం రూ.10 వేలను గ్రామ సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు అందించారని, 25 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు (స్పోర్ట్స్ డ్రెస్), రివాల్వింగ్ చైర్, విద్యార్థులకు అందించే ప్రోత్సాహక బహుమతుల నిమిత్తం రూ. 30 వేలను మాజీ సర్పంచి పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు అందించారని హెచ్ఎం వరప్రసాద్ తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా నాడు- నేడు పనులు చేపట్టేందుకు ఏర్పడిన సమస్యను సుమగం చేయడంతో పాటు, ఉపాధ్యాయులు ఆశీనులయ్యేందుకు రూ.10 వేల విలువైన కుర్చీలను అందించిన సుంకర అచ్యుతరామయ్య ( ఏసు)కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న అభివృద్ధి ప్రదాతలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ కాకర భీమరాజు, స్థానిక ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ చైర్మన్ బొంతు శ్రీనివాస్,ఉప సర్పంచి బండారు దుర్గాదేవి, ఏఎంసి డైరెక్టర్ కోట విజయరాజ్, వార్డు సభ్యులు పళ్ళ శ్రీను, కె.నాగేశ్వరరావు, కె. సతీష్, వై. సాయిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చీఫ్ మినిస్టర్ పోలీస్ మెడల్ అందుకున్న రమణమూర్తి

**యానాం ఆగస్టు 16,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం పుదుచ్చేరి పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు అందించినందుకు ఇచ్చే 'ఛీఫ్ మినిస్టర్ పోలీస్ మెడల్-2023' ను యానాం పోలీస్ స్టేషన్లో స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కెవి. రమణమూర్తి అందుకున్నారు. మంగళవారం పుదుచ్చేరిలో జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం రంగసామి చేతులమీదుగా పోలీస్ మెడల్ ని అందుకున్నారు. కానిస్టేబుల్గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆయన 34 ఏళ్లుగా పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలు అందిస్తున్నందుకు. గుర్తింపుగా ఈ అవార్డు ఇచ్చినట్లు పోలీస్ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా రమణమూర్తికి ఎస్పీ రఘునాయగం, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, ఎస్సైలు శేరు నూకరాజు, పువ్వల వీరభద్రస్వామి, కట్టా సుబ్బరాజు, పలువురు పోలీసులు, హోమ్ గార్డులు అభినందనలు తెలిపారు.



# శ్రావ్యకు 32.5 లక్షల వేతనంతో ఫ్లిప్కార్ట్ లో కొలువు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

"ధనమేరా అన్నిటికీ మూలం" అనేది పాత సామెత.. "చదువే రా అన్నిటికి మూలం" అనేది కొత్త సామెత. ఈ సామెతను నిజం చేసింది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం గ్రామానికి చెందిన కొటికెలపూడి శ్రీ సాయి శ్రావ్య. నిర్దిష్టమైన ప్రణాళిక కష్టపడే తత్వం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలైన ఆలవోకగా అందుకోవచ్చని నిరూపించింది.

శ్రావ్య శ్రీ విష్ణు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ నందు కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్ లో బీటెక్ ను 2023 సంవత్సరానికి 9.44 సిజిపిఏ తో పూర్తి చేసింది. క్యాంపస్ ప్లేస్మెంట్ లో భాగంగా ఫ్లిప్కార్ట్ మల్టీ నేషనల్ కంపెనీలో జరిగిన ఇంటర్వ్యూలో తన సత్తా చాటి 32.57 లక్షల వేతనంతో కూడిన జాబు తన సొంతం చేసుకుంది. ఇంత అత్యధిక వేతనం తమ విద్యార్థినికి రావడం పట్ల విష్ణు ఇంజనీరింగ్ మహిళా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఆంధ్రప్రభ దినపత్రికలో పనిచేసి ప్రస్తుతం సూర్య తెలుగు దినపత్రిక ఏపీ రీజినల్ మేనేజర్ గా పని చేయుచున్న కె ఎస్ఎస్ రాజారావు, శ్రీరమణి సంధ్య ల పెద్ద కుమార్తె అయిన శ్రావ్య చిన్నతనం నుండి క్రమశిక్షణ పట్టుదలతో చదివింది.శ్రీ గౌతమి స్మార్ట్ స్కూల్ రాజమండ్రి లో పదవ తరగతి 10/10 జిపిఎ సాధించి తదుపరి తిరుమల జూనియర్ కాలేజ్ రాజమండ్రిలో ఇంటర్ లో 983 మార్కులతో పూర్తి చేసి జేఈఈ మెయిన్స్ లో 92.07 పర్సంటైల్ తో ఉత్తీర్ణుల రాలైన శ్రావ్య ఎంసెట్లో అత్యున్నత ర్యాంకు సాధించింది. బిటెక్ ఫైనల్ ఇయర్ క్యాంపస్ ఇంటర్వ్యూల లో భాగంగా ఫ్లిప్ కార్ట్ లో ఉద్యోగం సంపాదించడం తో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు

హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శ్రావ్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తనకు నర్సరీ నుండి బీటెక్ వరకు విద్యాబుద్ధులు నేర్పించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీటెక్ కోర్సులో భాగంగా వైజ్ ప్రోగ్రాం మరియు సి అండ్ డాటా స్ట్రక్చర్స్ ప్రోగ్రాం నేర్పటం వల్ల ఇంత మంచి ఉన్నత ఉద్యోగం లభించిందని అందుకు విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి అధ్యాపక బృందానికి ధన్య వాదాలు తెలియజేశారు.






# చంద్రబాబు పర్యటన జయప్రదం చేయండి ...

**అమలాపురం టౌన్, ఆగస్టు 16 ( ప్రభాతవార్త )**

అమలాపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అధ్యక్షతన స్టానిక పార్టీ ఆఫీస్ నందు మహిళలు సమావేశం జరిగింది. ఈనెల 18వ తేదీన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అమలాపురం విచ్చేయుచున్నారు. చంద్రబాబు నాయుడు 18వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు సత్యనారాయణ గార్డెన్స్ నందు మహిళలతో సమావేశంలో పాల్గొననున్నారు. ఇందుకోసం పార్లమెంట్ లోని మహిళలతో సమావేశం నిర్వహించి మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరినారు .ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి అధికారి జయ వెంకటలక్ష్మి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ మాకిరెడ్డి విఎన్ఎస్ పూర్ణిమ, అసెంబ్లీ అధ్యక్షురాలు గెల్లా మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబు పర్యటన విజయవంతం చెయ్యండి

## - రావులపాలెం లో భవిష్యత్ కు గ్యారంటీ భహిరంగ సభ

## - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**రావులపాలెం, ఆగస్టు 16, ( ప్రభాతవార్త) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఈనెల 17వ తేదీ గురువారం చేపట్టే పర్యటనను పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. బుధవారం రావులపాలెం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలమూరు మండలం జొన్నాడ నుంచి చంద్రబాబు వెంట మోటారు సైకిళ్ల ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. ర్యాలీగా బయలుదేరి 4 గంటలకు రావులపాలెం చేరుకుంటారని తెలిపారు. రావులపాలెం చేరిన తర్వాత మోటార్ సైకిళ్లను టీడీపీ కార్యాలయం వద్ద గానీ, అమలాపురం రోడ్డులో ఉన్న హైస్కూల్ వద్ద గానీ పార్కు చేసి కాలినడకన చంద్రబాబు వెంట రింగ్ రోడ్డులో జరిగే రోడ్ షోలో పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా యువత క్రమశిక్షణకు ప్రాధాన్యత నిచ్చి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థినులకు ఏకరూప దుస్తులు వితరణ..

**అంబాజీపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త..**

అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికల జూనియర్ కళాశాల) విద్యార్థినులకు ఏకరూప దుస్తులు వితరణ చేసిన దాతల సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్లస్ లో చదువుతున్న 23 మంది విద్యార్థినులకు మేడిది రంగాజానికి ప్రసాద్ (చిన్న), పళ్ళ శ్రీనివాస్, కుప్పాల సీతారామ్, పేపకాయల వి.వి. సత్యనారాయణలు ఒక్కొక్క విద్యార్థినికి రెండు జతల ఏకరూపు దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సాయిరాం మాట్లాడుతూ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధికి, అభ్యున్నతికి దాతల సహకరించడం ఎంతో అభినందనీయమన్నారు. దాతలు అందించిన సహకారాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, కొర్లపాటి కోటబాబు, వీరా సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థినులకు ఏకరూప దుస్తులు వితరణ..

**అంబాజీపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త..**

అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికల జూనియర్ కళాశాల) విద్యార్థినులకు ఏకరూప దుస్తులు వితరణ చేసిన దాతల సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్లస్ లో చదువుతున్న 23 మంది విద్యార్థినులకు మేడిది రంగాజానికి ప్రసాద్ (చిన్న), పళ్ళ శ్రీనివాస్, కుప్పాల సీతారామ్, పేపకాయల వి.వి. సత్యనారాయణలు ఒక్కొక్క విద్యార్థినికి రెండు జతల ఏకరూపు దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సాయిరాం మాట్లాడుతూ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధికి, అభ్యున్నతికి దాతల సహకరించడం ఎంతో అభినందనీయమన్నారు. దాతలు అందించిన సహకారాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, కొర్లపాటి కోటబాబు, వీరా సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు హబీబ్ కన్నుమూత



**హైదరాబాద్:** భారత ఫుట్‌బాల్ దిగ్గజంగా పేరున్న క్రీడాకారుడు అర్జున అవార్డుగ్రహీత మహ్మద్ హబీబ్ కన్నుమూసారు. నగరానికి చెందిన 74 ఏళ్ల హబీబ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కొన్నేళ్లనుంచి డిమెన్షియా, పార్కిన్సన్స్ సిండ్రోమ్‌తోపాటు వయసురీత్యా వచ్చే అనారోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలున్నారు. 1949 జులై 17న హైదరాబాద్‌లోజనిక్మంచిన హబీబ్ ఫార్వర్డ్ ఆటగాడిగా భారత్‌కు ఆడారు. 1970 బ్యాంకాక్ ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత జట్టులో ఆయన ఉన్నారు. మరొక హైదరాబాద్ ప్లేయర్ సయ్యద్‌నయీముద్దీన్ కెప్టెన్‌గాఉన్నారు. దేశంలో తొలి ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్‌గా హబీబ్ పేరు తెచ్చుకున్నారు. 1965 నుంచి 1976 మధ్యకాలంలో టీమిండియాలోకొనసాగారు. అత్యుత్తమ మిడ్‌ఫీల్డర్‌గా పేరు సాధించారు. 1980లో కేంద్రం ఆయనను అర్జున అవార్డుతో సత్కరించింది. హబీబ్‌కు కోల్‌కత్తాలో మంచి ఫ్యాన్స్ ఉన్నారు. 1978లో మోహన్‌బగాన్‌జట్టు తరపున క్లబ్‌ఫుట్‌బాల్‌కు తొలిసారి ఆడారు. 1969లో సంతోష్‌ట్రోఫీలో బెంగాల్ తరపున ఆయన బరిలోకి దిగారు. ఈస్ట్‌బెంగాల్, మోహన్‌బగాన్, మహ్మడాన్ స్పోర్టింగ్ క్లబ్‌ల తరపున ఆడారు. కెరీర్‌ముగిసే సమయంలో అంతర్జాతీయ దిగ్గజం పీలే తనను కౌగలించుకుని శుభాకాంక్షలు తెలిపిన అంశాన్ని ఆయన ఎప్పటికీ మరిచిపోలేదు. ప్లేయర్‌గానే కాకుండా కోచ్‌గా కూడా సేవలందించారు. రిటైర్ అయ్యాకా టాటాఫుట్‌బాల్ అకాడమీకి భారతఫుట్‌బాల్‌సంఘానికి చెందిన అకాడమీకి కోచ్‌గా ఉంటూ అనేకమందిని తీర్చిదిద్దారు.

## ఐర్లాండ్ సిరీస్‌కు బుమ్రా టీమ్ రెడీ



**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో ఈనెల 18నుంచి జరిగే మూడు టి20ల సిరీస్‌కు జస్‌ప్రీత్‌బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆసియాకప్, వన్డేప్రపంచకప్ వంటి టోర్నీల ముందు పొట్టిఫార్మాట్ ఎందుకు అనే సందేహం వస్తోంది. అయితే ఈసిరీస్‌ను భారత జట్టు తన ప్రయోగాలకు వేదికచేసుకుంది. కొందరి ఫిట్‌నెస్‌ను పరీక్షించుకోడానికిసైతం ఉపయోగిస్తోంది. ఆసియాగేమ్స్‌లో పాల్గొనే రుతురాజ్‌గైక్వాడ్ నేతృత్వంలోని జట్టుసభ్యులకు మరింత అనుభవం వచ్చేందుకు ఈ సిరీస్ సహాయపడుతోంది. ఏడాది తర్వాత గ్రౌండ్‌లోకి వస్తున్న బుమ్రాకు ఐర్లాండ్ టి20 సిరీస్‌కు కెప్టెన్సీ అప్పగించారు. ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు ఇదే సరైన వేదిక అని చెప్పాలి. మరో పేసర్ ప్రసిద్‌కృష్ణ కూడా ఐర్లాండ్‌తో సిరీస్‌కుఎంపికైన సంగతి తెలిసిందే. ఆతడూ తన సత్తానునిరూపించుకుంటే ఆసియాకప్ సహా వనేడ ప్రపంచకప్‌జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు ఛాన్స్ ఉంటుంది. విండీస్ సిరీస్‌లో మెప్పించలేకపోయిన సంజూశాంసన్‌కు ఈసిరీస్ మరో ఛాన్స్‌గా వచ్చింది. ఐర్లాండ్‌లో టీమిండియా మూడుసార్లుపర్యటించింది. 2018లో విరాట్‌కోహ్లీనాయకత్వంలో రెండు టి20ల్లో ఐర్లాండ్‌తోపోటీపడింది. రెండింటా భారత్ గెలిచింది. తర్వాత 2022లో హార్ధిక్ పాండ్యతో రెండు టి20లు ఆడింది. అక్కడకూడా భారత్‌దే విజయం. ఇపుడు బుమ్రా కెప్టెన్సీలో బరిలోకి దిగుతోంది. ముందు 2009 టి20 ప్రపంచకప్‌లో రెండుజట్లు తలపడ్డాయి.అక్కడా గెలుపు భారత్‌దే అయితే ఐర్లాతండ్‌ఓడినంతమాత్రన తక్కువగా అంచనావేయలేం. టి20ల్లో భారత్‌పైనే 221/5 భారీ స్కోరు సాధించింది.

## సూపర్‌ఫామ్‌లో ఉన్న పృథ్వీషాకు గాయం



**న్యూఢిల్లీ:** టీమిండియా యువ ఓపెనర్ నార్తంప్టన్‌షైర్ స్టార్ క్రికెటర్‌పృథ్వీషా రాయల్ అండన్ వన్డేకప్ 2023నుంచి అర్థాంతరంగా బయటికి రావాల్సి వచ్చింది. టోర్నీలో విధ్వంసకర డబుల్‌సెంచరీతోపాటు సుడిగాలిసెంచరీచేసి భీకరఫామ్‌లో ఉండిన షా డర్హమ్‌తోజరిగినమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. ముందుగా అనుకున్న దానికంటే గాయం తీవ్రత ఎక్కువ ఉండటంతో తప్పనిసరిపరిస్థితుల్లో షా జట్టునుంచి తప్పుకున్నాడు. నార్తాంప్టన్ యాజమాన్యం షాను అయిష్టంగాజట్టునుంచి విడుదలచేసింద.ఇ జట్టు అధికారిక ట్విట్టర్‌లో ఈ అంశం వెల్లడించింది. రాయల్ లండన్ వన్డేకప్ తదుపరిమ్యాచ్‌లకు పృథ్వీషా అందుబాటులో ఉండడు. డర్హమ్‌తోమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ షా గాయపడ్డాడు. టోర్నీలో లీడింగ్‌రన్‌స్కోరర్ నాలుగు మ్యాచ్‌ల్లో డబుల్‌సెంచరీ,మరో సెంచరీ సాయంతో 429 పరుగులుచేసాడు. ఆయినా జట్టులోలేకపోవడం ఎంతో లోటు. స్కాన్‌రిపోర్టుల్లో షాగాయం చాలా తీవ్రమైనదని తెలిసింద.ఇత్వరలో లండన్‌లో బిసిసిఐ ఆధ్వర్యంలోని స్పెషలిస్టు డాక్టర్‌ను కలుసుకుంటారు. తక్కువ వ్యవధిలో షా నార్తంప్టన్‌షైర్‌పై తీవ్ర ప్రభావంచూపించాడని జట్టుకోచ్‌జాన్ సాడ్లర్ ట్వీట్‌చేసాడు.

## టిసిఎస్ 'తేజస్'కు రూ.7,492 కోట్ల ఆర్డర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో టెలికం రంగం శరవేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో నూతన 5జి సాంకేతికతను కంపెనీలు అన్ని నగరాలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నా యి. వీటితో పోటీ పడేందుకు ప్రభుత్వ యాజమాన్యం లోని బిఎస్ఎన్ఎల్ కూడా తన సాంకేతిక పరివర్తనను ప్రారంభించింది. ఈ క్రమం లో నూతన 4జి, 5జి సాంకేతికతతో కొత్త జవసత్వాలు పొందేందుకు బాధ్యతలను టాటాలకు చెందిన టిసిఎస్‌కు అప్పగించింది. అయితే తాజాగా టిసిఎస్ ఇందుకు అవసర మైన టెలికాం పరికరాలకు సంబంధించిన రూ.7,492 కోట్ల విలువైన ఆర్డర్‌ను తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీకి అప్పగించింది. దీంతో కంపెనీ షేర్లు బుధవారం మార్కెట్లో రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. టిసిఎస్, తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీలు రెండూ టాటాగ్రూప్‌కు చెందినవే. తేజస్ నెట్‌వర్క్స్ అనేది టాటాగ్రూప్‌లోని వైర్‌లెస్ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులను డిజైన్ చేసి తయారు చేస్తున్న విభాగం. టిసిఎస్‌తో బిఎస్ఎన్ఎల్ పాన్- ఇండియా 4జి/ 5జి నెట్ వర్క్ కోసం దాని రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ (ఆర్ఎఎన్) పరికరా ల సరఫరా, మద్దతు మరియు నిర్వహణ సేవలకోసం మాస్టర్ కాంట్రాక్ట్‌ను అమలుచేసినట్లు తేజస్‌తెలిపింది. ఆర్డర్‌లో భాగం గా 2023-2024 కేలండర్‌సంవత్సరాల్లో తేజస్ 1,00,000 సైట్‌లకు పరికరాలను సరఫరా చేయనుందని తెలుస్తోంది. అత్యాధునిక 4జి/5జి ఆర్ఎఎన్ ఉత్పత్తులను దాదాపు 18 నెలల పాటు బిఎస్ఎన్ఎల్ కఠినమైన ఫీల్డ్ టెస్టింగ్‌లకు గురి చేసిందని తేజస్ నెట్‌వర్క్స్ యొక్క సిటిఎ వెల్లడించారు. తేజస్ నెట్ వర్క్స్ 75 దేశాల్లో టెలి కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, యుటిలిటీస్, డిఫెన్స్ అండ్ ప్రభుత్వ సంస్థల కోసం వైర్‌లెస్, వైర్‌లెస్ నెట్ వర్కింగ్ ఉత్ప త్తులను తయారుచేస్తుంది. టాటా గ్రూప్‌లో భాగమైన తేజస్ మెజారిటీ వాటాదారు టాటాసన్స్ అనుబంధ సంస్థ అయిన పనాటోన్ ఫిన్ వెస్ట్ కలిగి ఉంది.

## ఐపిఒల లిస్టింగ్ రూల్స్ మార్చిన సెబి

**ముంబై, ఆగస్టు 16:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఇటీవల ఐపిఒల లిస్టింగ్ టైమ్‌లైన్‌ను ఇప్పటికే ఉన్న టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3 రోజులకు తగ్గించి నట్లు ప్రకటించింది. కొత్తగా తీసుకొస్తున్న ఈ మార్పులు డిసెంబరు 2023 నుంచి అమల్లోకి వస్తున్నాయి. వీటిప్రకారం ఇకపై ఐపిఒ ఇష్యూ ముగింపు తేదీ నుంచి 3 రోజుల తర్వాత ఐపిఒలు తప్పనిసరిగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో జాబితా చేయబడాల్సి ఉంటుంది.

అంటే తక్కు వ సమయంలోనే షేర్లు ట్రేడింగ్ కోసం అందు బాటులోకి వస్తాయి. మార్కెట్ పార్టిసిపెంట్లతో విస్తృతమైన సంప్రదింపుల పర్యవసానంగా, పైన పేర్కొన్న సబ్జెక్ట్‌పై సంప్రదింపు పత్రానికి అనుగుణంగా అందిన ప్రజల స్పందనను పరి గణలోకి తీసుకున్నాకనే నిర్ణయం తీసుకున్నట్లు సెబి వెల్లడించింది. దీనికి అనుగుణంగానే పబ్లిక్ ఇష్యూ ముగిసిన తర్వాత పేర్కొన్న సెక్యూరిటీల లిస్టింగ్‌కు పట్టే సమయాన్ని మూడు రోజుల కు తగ్గించాలని నిర్ణయించినట్లు సెబి స్పష్టం చేసింది. దీనిని టిప్లస్3 రోజులు అని అంటా రు. ఇందులో 'టి' అనేది ఇష్యూ ముగింపు తేదీ. కొత్త నియమాలు సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవ బడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు నిబంధన తప్పక వర్తిస్తుందని సెబి తన ప్రక టనలో స్పష్టంగా వెల్లడించింది. దీనికి ముందు ట్రేడింగ్ సెటిల్‌మెంట్ సమయం తగ్గింపు, ఆప్షన్స్ ఎక్స్‌పెయిరీ రోజుల్లో మార్పులు, కొత్తగా ఏఐ వినియోగం వంటి నూతన మార్పులతో పెట్టుబడిదారుల సంరక్షణపై సెబి అధిక దృష్టిని కేంద్రీకరించింది.

## పాక్‌లో పెట్రోల్‌పై రూ.17.50, డీజిల్ రూ.20 పెంపు

**ఇస్లామాబాద్, ఆగస్టు 16:** ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిన పాక్ కష్టాలు తగ్గక పోవడంతో దేశ ప్రజలపై మరోసారి ద్రవ్యోల్బణం బాంబు పేల్చింది. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వ పదవీకాలం పూర్తయిన తర్వా త, సోమవారం ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్-ఉల్- హక్ కాకర్ నియమితులయ్యారు. అయితే ఆయన మొదటి నిర్ణయం దేశ ప్రజలపై భారాన్ని పెంచేసింది. దీంతో అకస్మాత్తుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి సరి కొత్త రికార్డుస్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ లో లీటరుపై రూ.17.50 రేటు పెరిగిన తర్వాత రూ.290.45కి చేరుకుంది. ఇదే క్రమంలో హైస్పీడ్ డీజిల్ ధర రూ.20 పెరిగి రూ.293.40కి చేరుకుంది. పెరిగిన కొత్త ఇంధన ధరలు 16 ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన రేట్లు దీనికి కారణంగా వెల్లడించింది. కేవలం 15 రోజుల్లోనే పాకిస్థాన్‌లో చమురు ధరలు లీటరుకు దాదాపు రూ.40 మేర పెరిగాయి. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం పాకిస్థాన్‌లో మాత్రం ఆర్థిక విధ్వం సాన్ని కొన సాగి స్తోంది. దాయాది దేశంలో ద్రవ్యోల్బణం జూన్ నెలలో 29.4 శాతం నుంచి స్వల్పంగా తగ్గి, జులై నెలలో 28.3 శాతంగా నమోదైంది. దీనికి ముందు మే నెలలో అత్యధికం గా రికార్డుస్థాయిలో 38శాతానికి ద్రవ్యోల్బణం ఎగబాకింది. ఇలాంటి పరిస్థితుల్లో రాత్రికిరాత్రే ఇంధనధరలను పెంచు తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై సగటు పాకిస్థానీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 1, 2023 నుంచి ఇప్పటివరకు పెట్రోల్ ధర రూ.75.65 పెరిగింది.

## ఐసిసి ర్యాంకుల్లో సూర్యభాయ్ టాప్‌గేర్!



ముంబయి: అంతర్జాతీయ క్రికెట్‌మండలి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు చెలరేగిపోయారు. ఎప్పటిలాగే సూర్యకుమార్‌యాదవ్907 పాయింట్లతో టి20ల్లో తన అగ్రస్థానం నిలబెట్టు కున్నాడు. యువబ్యాటర్ శుభ్‌మన్‌గిల్ ఏకంగా 43స్థానాలు మెరుగుపడి 25వ ర్యాంక్‌లో నిలిచాడు. టాప్10లో సూర్యకుమార్‌మినహా మరే భారత క్రికెటర్‌కు చోటు దక్కలేదు. రెండోర్యాంక్‌లో ఉన్న మహ్మద్‌రిజ్వాన్ 811కకు సూర్యకుమార్‌పాయింట్ల వ్యత్యాసంభారీగానే ఉంది. విండీస్ పర్యటనలో అంతర్జాతీయ కెరీర్‌నుప్రారంభించిన తిలక్‌వర్మ 509పాయింట్లతో 46వ స్థానంలోఉన్నాడు. యశస్విజైస్వాల్ 395 పాయింట్లతో 88వ ర్యాంక్‌సాధించారు. ఇక బౌలింగ్‌లో మాత్రం తొలిపదిమందిలో టీమిండియా బౌలర్లులేరు. ఆల్‌రౌండర్ జాబితాలో హార్ధిక్ పాండ్య 250 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. ఇక వన్డేఫార్మాట్‌లోశుభ్‌మన్‌గిల్ 743 పాయింట్లు, ఐదోస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 705 పాయింట్లతోతొమ్మిదోస్థానంలో ఉన్నాడు. వన్డే బౌలర్ల జాబితాలో మహ్మద్‌సిరాజ్ 670 పాయింట్లతో నాలుగోస్థానం, కుల్దీప్‌యాదవ్ 622 పాయింట్లతో పదోస్థానంలో కొనసాగారు. వెస్టిండీస్‌తో టి20 సిరీస్ ఓడినప్పటికీ భారత్‌కు ర్యాంక్‌మాత్రం మారలేదు. 264 రేటింగ్‌పాయింట్లు లభించాయి. ప్రస్తుతం భారత్ అగ్రస్థానంలోనే ఉంది. అయితే ఇంగ్లండ్ 259 పాయింట్లనుంచి గట్టిపోటీ ఉంది. కివీస్‌తో జరిగే టి20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే స్థానాలు మారతాయి. వన్డేల్లో మాత్రం భారత్ 113 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా 118, పాకిస్థాన్ 116 తొలిరెండుస్థానాల్లో కొనసాగాయి.

### జట్టులోకి బెన్‌స్టోక్స్ రీ ఎంట్రీ

**లండన్:** వన్డేక్రికెట్‌కు గత ఏడాది జులైలో గుడ్‌బై చెప్పిన జట్టు స్టార్ ప్లేయర్ బెన్‌స్టోక్స్ మళ్లీ జట్టులోకి వచ్చాడు. వరుసగా స్టోక్స్‌తో చర్చలుజరిపి న్యూజిలాండ్‌తోజరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు అంగీకరింపచేసింది. దీనితో ఈఏడాది అక్టోబరు 5నుంచి భారత్ వేదికగా జరిగే వన్డేవరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ తరపున ఈ లెఫ్ట్‌హ్యాండర్ కనిపిస్తాడు. స్టార్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్న బెన్‌స్టోక్స్ తన రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. టెస్టు కెప్టెన్ అయ్యాక ఆ ఫార్మాట్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టేందుకు వన్డేలకు తగ ఏడాది స్టోక్స్ రిటైర్మెంట్‌ప్రకటించాడు.

50 రోజుల్లో భారత్ వన్డే వరల్డ్‌కప్‌ప్రారంభం అవుతుంది. ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్ విజ్ఞప్తిమేరకు వన్డేక్రికెట్ ఆడేందుకు స్టోక్స్ అంగీకరించాడు. భారత్‌లోజరిగే వన్డేవరల్డ్‌కప్‌లో కూడా ఆడతానని అన్నాడు. బిగ్‌మాన్ ఈజ్ బ్యాక్ అంటూ స్టోక్స్ ఫోటోను జతచేసి ఈసిబి ట్వీట్‌చేసింది.




Ministry of Finance
Government of India

G20 भारत 2023 INDIA

GST క్రింద కారుణ్య సంబంధిత పథకాలు

- GSTR-4/GSTR-9/GSTR-10/రిటర్న్‌లు దాఖలు చేయని వారి కొరకు
- రిజిస్ట్రేషన్ యొక్క రద్దు ఉపసంహరించుకోవడానికి
- బెస్ట్ జడ్జ్‌మెంట్ అసెస్‌మెంట్ ఉత్తర్వు ఉపసంహరించుకొనే పరిగణన కొరకు

ఈ అవకాశాన్ని మిస్ చేసుకోకండి

31.08.2023 వరకు చివరి తేదీ పొడిగించడమైనది

ప్రయోజనాలను పొందండి మరియు సంపూర్ణ సక్రమ పన్ను చెల్లింపుదారుగా అవ్వండి

| GST కరుణాత్మక పథకం | మరిన్ని వివరాల కోసం, దయచేసి చూడండి |
|---|---|
| ఆర్థిక సంవత్సరాలు 2019-20 నుండి 2021-22 లేదా త్రైమాసికం జూలై 2017 నుండి మార్చి 2019 వరకు GSTR-4 రిటర్న్‌ల ఫారం ఫైల్ చేయడానికి లేట్ ఫీజు ఈ విధంగా తగ్గించబడింది. • నిల్ రిటర్న్స్‌కు నిల్ • నిల్ రిటర్న్స్ కాని ఇతరాలకు రూ.500/- (రూ.250-CGST + రూ.250/- SGST) 31.08.2023న లేదా ముందు రిటర్న్స్ ఫైల్ చేసినట్లయితే | నోటిఫికేషన్ నెం: 22/2023- కేంద్ర పన్ను తేది: 17.07.2023 నోటిఫికేషన్ నెం. 02/2023తో చదువబడింది - 31.03.2023 తేదీతో కూడిన సెంట్రల్ టాక్స్ మరియు ప్రిన్సిపల్ నోటిఫికేషన్ 73/2017-కేంద్ర పన్ను తేదీ నం. 29.12.2017 |
| ఆర్థిక సంవత్సరాలు 2017-18 నుండి 2021-22లకు 31.08.2023న లేదా ముందు ఫైల్ చేసినట్లయితే, దేనికైనా GSTR-9 ఫారంలో వార్షిక రిటర్న్ ఫైల్ చేయడానికి గరిష్ట లేట్ ఫీజు రూ.20,000కు పరిమితం చేయబడింది (రూ.10,000/- CGST + రూ.10,000/- SGST) | నోటిఫికేషన్ నెం: 25/2023- 17.07.2023 తేదీ నాటి సెంట్రల్ టాక్స్ నోటిఫికేషన్ నంబర్ 07/2023- 31.03.2023 నాటి కేంద్ర పన్నుతో చదవండి |
| ఫారం GSTR-10 లో ఫైనల్ రిటర్న్ ఫైల్‌కు లేట్‌ఫీజు 31.08.2023న లేదా ముందు ఫైల్ చేసినట్లయితే రూ.1,000కు (రూ.500/-CGST + రూ.500/-SGST) తగ్గించబడింది. | నోటిఫికేషన్ నెం: 26/2023- 17.07.2023 తేదీ నాటి సెంట్రల్ టాక్స్ నోటిఫికేషన్ నంబర్ 08/2023- 31.03.2023 నాటి కేంద్ర పన్నుతో చదవండి |
| రిటర్న్ ఫైల్ చేయకపోవడం వలన, నమోదిత వ్యక్తులు ఎవరి రిజిస్ట్రేషన్ అయితే 31.12.2022న లేదా ముందు రద్దు అయినదో వారి రిజిస్ట్రేషన్ రద్దు అయిన తేదీ వరకు అన్ని పెండింగ్ రిటర్న్‌లను ఫైల్ చేసిన తరువాత రిజిస్ట్రేషన్ రద్దు ఉపసంహరణకు దరఖాస్తు దాఖలు చేయవచ్చును. దరఖాస్తుతో విధిగా బకాయి పన్ను, వడ్డీ, పెనాల్టీ మరియు 31.08.2023న లేదా ముందు ఆపై లేట్ ఫీజు చెల్లింపుతో సహా జతపరచవలెను. | నోటిఫికేషన్ నెం: 23/2023- 17.07.2023 తేదీ నాటి సెంట్రల్ టాక్స్ నోటిఫికేషన్ నంబర్ 03/2023- 31.03.2023 నాటి కేంద్ర పన్నుతో చదవండి |
| చెల్లుబాటు కలిగిన GSTR-3B ఫారం రిటర్న్ ఫైల్ చేయని కారణంగా 28.02.2023న లేదా ముందు జారీ అయిన బెస్ట్ జడ్జ్‌మెంట్ అసెస్‌మెంట్ ఉత్తర్వులు, అటువంటి రిటర్న్‌లను చెల్లించవలసిన బకాయిపన్ను మరియు ఆపైన లేట్ ఫీజు చెల్లింపులతో సహా 31.08.2023న లేదా ముందు ఫైల్ చేసినట్లయితే ఉపసంహరింపబడినట్లుగా పరిగణింపబడతాయి. | నోటిఫికేషన్ నెం: 24/2023- 17.07.2023 తేదీ నాటి సెంట్రల్ టాక్స్ నోటిఫికేషన్ నంబర్ 06/2023- 31.03.2023 నాటి కేంద్ర పన్నుతో చదవండి |

మరిన్ని వివరాలకు దయచేసి స్కాన్ చేయండి

cbc 15502/13/0011/2324

Central Board of Indirect Taxes and Customs

@cbic_india @cbicindia www.cbic.gov.in @cbic @cbicindia @CBIC INDIA

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.